# సులభశైలిలో దివ్యఖుర్ఆన్

## ఐదవ కాండము

[ తెలుగు ]

## ترجمة معاني القرآن الكريم - الجزء 5

[اللغة التلغو ]

రబువ జాలియాత్

الجاليات بالربوة

అనువాదం : - ఇఖ్బాల్ అహ్మద్

ترجمة: - إقبال أحمد

పునర్విమర్శ : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రీ

مراجعة: مولانا عبد السلام أمري

రబువ జాలియాత్ - రియాద్

المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة بمدينة الرياض

2009 –1430

islamhouse.com

**5**

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమహూ (బుఖారీ)
దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం సెలవిచ్చారు. ''ఖుర్ఆన్‌ను అభ్యసించి ఇతరులకు నేర్పిన వాడే మీలో అందరికన్నా ఉత్తముడు''

*Reg. No. 2164*

# సులభశైలిలో
# ఖుర్ఆన్ వ్యాఖ్యానం
## ఐదవ భాగం

ఇందులో ఖుర్ఆన్‌తో పాటు దాని అనువాదం వ్యాఖ్యానం కూడా ఉన్నాయి దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. అందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయి, మౌలానా సనావుల్లా అమృతసరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్. తఫ్సీరె ఖుర్ఆన్, ముంబాయి, అద్దారుల్ సల్ఫియ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ సఊదీ అరబ్ లతో పాటు తఫ్సీరుల్ ఖుర్ఆన్ కరీమ్ మక్కా ముఅజ్జమ కూడా చేరివుంది.

సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం : ఇఖ్బాల్ అహ్మద్

ప్రకాశకులు :

**ఇదార ఫిక్రె ఆఖిరత్**

అధ్యక్షులు :
ముహమ్మద్ హారూన్ అన్సారీ
12-2-825 అన్సారీ కాంప్లెక్స్
మెహిదీపట్నం, హైదరాబాద్ - 28. (ఆం.ప్ర)

5

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమహూ (బుఖారీ)
దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం సెలవిచ్చారు. ''ఖుర్ఆన్‌ను
అభ్యసించి ఇతరులకు నేర్పిన వాడే మీలో అందరికన్నా ఉత్తముడు''

Reg. No. 2164

# సులభశైలిలో
# ఖుర్ఆన్ వ్యాఖ్యానం
## ఐదవ భాగం

ఇందులో ఖుర్ఆన్‌తో పాటు దాని అనువాదం వ్యాఖ్యానం కూడా ఉన్నాయి దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. అందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయి, మౌలానా సనావుల్లా అమృతసరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్. తఫ్సీరె ఖుర్ఆన్, ముంబాయి, అద్దారుల్ సల్ఫియ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ సఊది అరబ్‌తో పాటు తఫ్సీరుల్ ఖుర్ఆన్ కరీమ్ మక్కా ముఅజ్జమ కూడా చేరివుంది.

సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం : ఇఖ్బాల్ అహ్మద్

ప్రకాశకులు :

ఇదార ఫిక్రె ఆఖిరత్

అధ్యక్షులు :

ముహమ్మద్ హారూన్ అన్సారి

12-2-825 అన్సారీ కాంప్లెక్స్

మెహిదీపట్నం, హైదరాబాద్ - 28. (ఆం.ప్ర)

అనంత కరుణామయుడు అపారకృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో ప్రారంభిస్తున్నాను.

ఇంకా, భర్తలున్న స్త్రీలందరూ కూడా మీకు హరామ్ అవుతారు. అయితే మీ ఆధీనంలోకి వచ్చిన బానిసలు తప్ప. మీ కోసం దైవ చట్టం ఇదే. మీరు మీ సొమ్ము ద్వారా వీరు కాకుండా ఇతర స్త్రీలను పొందటం మీ కోసం జాయెజ్ (ధర్మసమ్మతం) చేయబడింది. షరతు ఏమంటే మీ ఉద్దేశ్యం నికాహ్ అయి ఉండాలి. కేవలం వాంఛాలోలత్వం కాకూడదు. వారి నుండి మీరు సుఖాన్ని పొందండి. (వారికి నిర్ణీత మహరు హక్కును చెల్లించండి) ఆ మహరు నిర్ణయించబడిన తర్వాత భార్యాభర్తల మధ్య ఏదైనా అంగీకారం కుదిరితే మీకే పాపమూ అంటదు. నిస్సందేహంగా అల్లాహ్ అంతా ఎరిగిన వాడు, అత్యంత వివేకి. (24) స్వేచ్ఛ గల స్త్రీని నికాహ్ చేసుకునే శక్తి లేనివాడు మీ ఆధీనంలో వున్న విశ్వాసురాలయిన బానిసను నికాహ్ చేసుకోవాలి. అల్లాహ్, మీ విశ్వాస స్థితిని బాగా ఎరిగినవాడు. వారంతా ఒకే వర్గానికి చెందినవారు. కాబట్టి వారి యజమానుల అనుమతి పొంది వారిని నికాహ్ చేసుకోవచ్చు. వారు నికాహ్ బంధంలో రాగలిగేందుకు, ఇంకా చట్ట ప్రకారం వారికి మహరు చెల్లించండి. అంతేకాని వాంఛాలోలత్వం లేక రహస్య స్నేహాలు చేస్తూ తిరుగరాదు. వివాహ బంధంలోకి వచ్చిన తర్వాత కూడా అక్రమ సంబంధానికి పాల్పడితే, అటువంటి వారికి, స్వేచ్ఛ గల స్త్రీలకు లభించే శిక్షలో సగం శిక్ష ఉంటుంది. మీలో పాపం పట్ల భయం కలవారికి ఇది సూచించబడుతోంది. మీరు గనక ఓర్పు వహిస్తే అది మీ కోసం ఉత్తమం. అల్లాహ్ అమిత కారుణ్యమూర్తి. (25) మీకు పూర్వం గడచిన (సజ్జనుల) విధానాలను మీకు స్పష్టం చెయ్యాలని, ఆ విధానాలపై నడిపించాలని మీ పై కారుణ్య పూరిత దృక్కుల్ని ప్రసరింపచెయ్యాలని అల్లాహ్ కోరుతున్నాడు. అల్లాహ్ అంతా ఎరిగిన వాడు వివేకం గలవాడు. (26) అల్లాహ్ మీ పై వాత్సల్యం

**وَّالْمُحْصَنٰتُ مِنَ النِّسَآءِ اِلَّا مَا مَلَكَتْ اَيْمَانُكُمْ ۚ**

كِتٰبَ اللّٰهِ عَلَيْكُمْ ۚ وَاُحِلَّ لَكُمْ مَّا وَرَآءَ ذٰلِكُمْ
اَنْ تَبْتَغُوْا بِاَمْوَالِكُمْ مُّحْصِنِيْنَ غَيْرَ مُسٰفِحِيْنَ ۚ
فَمَا اسْتَمْتَعْتُمْ بِهٖ مِنْهُنَّ فَاٰتُوْهُنَّ اُجُوْرَهُنَّ
فَرِيْضَةً ۚ وَلَا جُنَاحَ عَلَيْكُمْ فِيْمَا تَرٰضَيْتُمْ بِهٖ
مِنْۢ بَعْدِ الْفَرِيْضَةِ ۚ اِنَّ اللّٰهَ كَانَ عَلِيْمًا حَكِيْمًا ﴿٢٤﴾
وَمَنْ لَّمْ يَسْتَطِعْ مِنْكُمْ طَوْلًا اَنْ يَّنْكِحَ الْمُحْصَنٰتِ
الْمُؤْمِنٰتِ فَمِنْ مَّا مَلَكَتْ اَيْمَانُكُمْ مِّنْ فَتَيٰتِكُمُ
الْمُؤْمِنٰتِ ۚ وَاللّٰهُ اَعْلَمُ بِاِيْمَانِكُمْ ۚ بَعْضُكُمْ مِّنْۢ
بَعْضٍ ۚ فَانْكِحُوْهُنَّ بِاِذْنِ اَهْلِهِنَّ وَاٰتُوْهُنَّ
اُجُوْرَهُنَّ بِالْمَعْرُوْفِ مُحْصَنٰتٍ غَيْرَ مُسٰفِحٰتٍ
وَّلَا مُتَّخِذٰتِ اَخْدَانٍ ۚ فَاِذَآ اُحْصِنَّ فَاِنْ اَتَيْنَ
بِفَاحِشَةٍ فَعَلَيْهِنَّ نِصْفُ مَا عَلَى الْمُحْصَنٰتِ مِنَ
الْعَذَابِ ۚ ذٰلِكَ لِمَنْ خَشِيَ الْعَنَتَ مِنْكُمْ ۚ وَاَنْ
تَصْبِرُوْا خَيْرٌ لَّكُمْ ۚ وَاللّٰهُ غَفُوْرٌ رَّحِيْمٌ ﴿٢٥﴾ يُرِيْدُ
اللّٰهُ لِيُبَيِّنَ لَكُمْ وَيَهْدِيَكُمْ سُنَنَ الَّذِيْنَ مِنْ
قَبْلِكُمْ وَيَتُوْبَ عَلَيْكُمْ ۚ وَاللّٰهُ عَلِيْمٌ حَكِيْمٌ ﴿٢٦﴾ وَاللّٰهُ
يُرِيْدُ اَنْ يَّتُوْبَ عَلَيْكُمْ ۗ وَيُرِيْدُ الَّذِيْنَ يَتَّبِعُوْنَ
الشَّهَوٰتِ اَنْ تَمِيْلُوْا مَيْلًا عَظِيْمًا ﴿٢٧﴾ يُرِيْدُ اللّٰهُ
اَنْ يُّخَفِّفَ عَنْكُمْ ۚ وَخُلِقَ الْاِنْسَانُ ضَعِيْفًا ﴿٢٨﴾
يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تَاْكُلُوْۤا اَمْوَالَكُمْ بَيْنَكُمْ
بِالْبَاطِلِ اِلَّاۤ اَنْ تَكُوْنَ تِجَارَةً عَنْ تَرَاضٍ مِّنْكُمْ ۗ
وَلَا تَقْتُلُوْۤا اَنْفُسَكُمْ ۚ اِنَّ اللّٰهَ كَانَ بِكُمْ رَحِيْمًا ﴿٢٩﴾

وَمَنْ يَّفْعَلْ ذٰلِكَ عُدْوَانًا وَّظُلْمًا فَسَوْفَ نُصْلِيْهِ
نَارًا ۗ وَكَانَ ذٰلِكَ عَلَى اللّٰهِ يَسِيْرًا ۝٣٠ اِنْ تَجْتَنِبُوْا
كَبَآئِرَ مَا تُنْهَوْنَ عَنْهُ نُكَفِّرْ عَنْكُمْ سَيِّاٰتِكُمْ وَنُدْخِلْكُمْ
مُّدْخَلًا كَرِيْمًا ۝٣١

చూపగోరుతున్నాడు. అయితే తమ కోరికలకు దాసులయినవారు, మీరు సన్మార్గం నుండి దారి తప్పి దూరంగా పోవాలని కోరుకుంటున్నారు. (27) మానవుడు బలహీనుడుగా పుట్టించబడినందువల్ల అల్లాహ్ మీకు మినహాయింపు నివ్వగోరుతున్నాడు. (28) విశ్వాసులారా ! పరస్పరం ఒకరి సొమ్ము మరొకరు అధర్మ పద్ధతులలో తినకండి. అయితే పరస్పర అంగీకారంతో మీ మధ్య లావా దేవీలు జరగాలి. ఇంకా మిమ్మల్ని మీరు చంపుకోకండి. నిస్సందేహంగా అల్లాహ్ మీ పై ఎంతో దయామయుడు. (29) మరియు మీలో హింసా దౌర్జన్యాల ద్వారా ఇటువంటి పనులు చేసినవాడిని త్వరలోనే నరకంలో పడివేస్తాము. అల్లాహ్‌కు ఇలా చేయటం కష్టకార్యం ఏమీ కాదు. (30) మీరు పెద్ద పెద్ద పాపాల నుండి తప్పించుకుంటూ ఉన్నట్లయితే, మీ చిన్న పాపాల్ని మేము పట్టించుకోము. ఇంకా మిమ్మల్ని గౌరవప్రదమైన స్థానంలో ప్రవేశ పెడతాము (31).

---

**ఆయతుల సంబంధం :** గడిచిన ఆయతులలో అల్లాహ్ స్త్రీలపట్ల మంచిగా ప్రవర్తించాలని, తాకీదు చేశాడు. స్త్రీలను పీడించడం, ఇబ్బంది పెట్టడం లేదా వారి మహరు చెల్లించకపోవడం గురించి వారించబడింది. ఇప్పుడు ఈ ఆయతులలో, నికాహ్ చేసుకోవడం హరామ్ అయ్యే స్త్రీలను గురించి చెప్పబడుతోంది.

**ఆయత్ 24 వివరణ :** దివ్య ఖుర్‌ఆన్‌లో నాలుగు రకాల స్త్రీల గురించి చెప్పబడింది. (1) వివాహితులయిన స్త్రీలు (2) స్వేచ్ఛ గల స్త్రీలు, (3) సత్‌శీలం కల స్త్రీలు (4) ఇతర ముస్లిం స్త్రీలు, ఇక్కడ మొదటి అర్థం వర్తిస్తుంది. ఆయత్ అవతరణాకాలానికి సంబంధించిన వివరాల ప్రకారం కొన్ని యుద్ధాలలో తిరస్కారుల భార్యలు ముస్లిం ల ఆధీనంలో వచ్చారు. అటువంటి వారు వివాహితులయిన స్త్రీల కారణంగా వారితో సంపర్కం పెట్టుకోవడంలో. ఏహ్యత కనబర్చారు. సహాబాలు దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఇంకా చట్ట ప్రకారం వారికి మహరు చెల్లించండి. ను అడిగిన కారణంగా ఈ ఆయత్ అవతరించబడింది. దాని ప్రకారం యుద్ధంలో లభించిన స్త్రీలు వారు వివాహితులయినప్పటికీ వారితో సంపర్కం పెట్టుకోవడం ధర్మ సమ్మతమేనని తెలుస్తోంది. అయితే అప్పటికి వారు గర్భవతులు కారు అని తేలాలి. అంటే ఒక ఋతుకాలం గడిచిన తర్వాత ఇలా చేయవచ్చు. లేదా గర్భవతులు అయినట్లయితే ప్రసవించిన తరువాత వారితో శారీరక సంబంధం పెట్టుకోవచ్చు.

**బానిస స్త్రీ సమస్య :** దివ్య ఖుర్‌ఆన్ అవతరణా కాలంలో బానిసలు, బానిస స్త్రీల సమస్య సర్వసాధారణంగా ఉండేది. ఖుర్‌ఆన్ ఆ విషయంలో పరిష్కారం సూచించలేదు. కాని వారి విషయంలో యుక్తిగా వ్యవహరించి బానిసలూ, బానిస స్త్రీలకు వీలయినంత ఎక్కువ సౌకర్యాలు కల్పించాలని పేర్కొంది. తద్వారా బానిస వ్యవస్థకు ప్రోత్సాహం తగ్గాలని ఇలా చేసింది.

**దీనికి రెండు మార్గాలు ఉన్నాయి.** (1) కొన్ని కుటుంబాలలో శతాబ్దాలుగా పురుషులు, స్త్రీలు అమ్ముడుబోయేవారు. ఇలా కొనుక్కోబడిన వారు బానిసలు, బానిస స్త్రీలుగా భావించబడేవారు. యజమానికి వారితో అన్ని రకాల లబ్ధిపొందే హక్కు వుండేది. (2) రెండో మార్గం యుద్ధ ఖైదీల విషయం. తిరస్కారుల

స్త్రీలను ముస్లింలు పంచుకోవడం జరిగేది. అటువంటి స్త్రీలు తమను కొనుక్కున్న వారికి బానిసలుగా వుండేవారు. ఆ కాలంలో ఖైదీల కోసం అంతర్జాతీయ చట్టం అంటూ ఏదీ ఉండేది కాదు. అందుచేత ఆ కాలాన్ని బట్టి ఖైదీల కోసం ఇది ఉత్తమ పరిష్కారంగా వుండేది. వారిని గనక సమాజంలో విచ్చలవిడిగా తిరగనిస్తే సమాజంలో వారి వల్ల అల్లకల్లోల పరిస్థితులు ఏర్పడవచ్చు. వివరంగా తెలుసుకోవాలనుకుంటే (కితాబు రఖ్ ఫిల్ ఇస్లాం) చూడగలరు. మొత్తం మీద వివాహిత ముస్లిం స్త్రీలు హరామ్ అయినట్లుగా తిరస్కారుల స్త్రీలు కూడా హరామ్ యే. అయితే వారు ముస్లింల ఆధీనంలోకి వచ్చేస్తే పర్వాలేదు. అటువంటప్పుడు గర్భవతులు కారని తేలిన తర్వాత హలాల్ (ధర్మసమ్మతం) కాగలరు. (తఫ్సీర్, అహ్సనుల్ బయాన్, 5 వ భాగం, సూరతున్నిసా)

ఫఅతూ హున్న ఉజూర హున్న- అల్లాహ్ చే హరామ్ చేయబడిన స్త్రీలను తప్ప ఒక ముస్లిం, షరీయత్ పరంగా కల దాంపత్య షరతులను దృష్టిలో వుంచుకొని ఒకేసారి ఒకటి నుండి నాలుగు వరకు వివాహాలు చేసుకోవచ్చు. బానిస స్త్రీలను ఎందరినయినా కలిగి వుండవచ్చు. కాని షరతు ఏమంటే, ఆ భార్యకు నిర్ణీత మహరును చెల్లించాలి. అంగీకరింపచేయడం ద్వారా వివాహం జరగాలి. బహిరంగంగా లేక రహస్యంగా వ్యభిచరించడం ఉద్దేశ్యంకాకూడదు.

వివాహం సందర్భంగా మహరు చెల్లించడాన్ని అల్లాహ్ వాజిబ్ (తప్పనిసరి) చేశాడనటానికి ఆయతులోని ఈ భాగం ఆధారం. మహరు చెల్లించకుండా **వివాహం** షరీయత్ లో ధర్మసమ్మతం కాదు.

ఒక మనిషి ఒక స్త్రీని వివాహం చేసుకున్న తర్వాత శారీరక సంబంధం కూడా ఏర్పడితే అతడు మహరు ధనాన్ని పూర్తిగా చెల్లించాలి. ఒక వేళ శారీరక సంబంధం పెట్టుకోకపోయినట్లయితే సగం మహరు చెల్లించాలి. అలా కాక మహరు నిర్ణయించబడినప్పుడు, శారీరక సంబంధం కూడా ఏర్పడక పోయినప్పుడు విడాకులు ఇవ్వడం జరిగితే ఆమెకు కొంత ధనం ఇవ్వడుతుంది.

**వలా జునాహ అలైకుమ్** :మహరు ధనం భార్యకు పూర్తిగా చెల్లించి వేసినప్పుడు కొంత భాగాన్ని భర్తకు తిరిగి ఇచ్చినట్లయితే లేక ఆలస్యంగా ఇచ్చినా లేక అతనికి దానంగా ఇచ్చివేస్తే అందులో ఎటువంటి అభ్యంతరమూ లేదు. మహరు ధనం ఆమెకు స్వాధీనం అయిన తర్వాత ఆమె దానిని తన కిష్టమయిన వారికి ఇచ్చుకోవచ్చు. (తయస్సరుర్రహ్మాన్ లి బయానుల్ ఖుర్ఆన్, సూరతున్నిసా, 5 వ భాగం)

**<u>ఆయత్ నెం. 25, వివరణ :</u>**

ఒకనికి ఎవరయినా విశ్వాసురాలు, శీలవతి స్వేచ్ఛ గల స్త్రీని వివాహం చేసుకోగల స్తోమత లేనట్లయితే విశ్వాసురాలయిన బానిస స్త్రీని వివాహం చేసుకోవచ్చు. స్వేచ్ఛ గల స్త్రీ కోసం ఖర్చు చేయగల శక్తి లేనప్పుడు మాత్రమే బానిస స్త్రీలను వివాహం చేసుకోగలడు. ఇంకా ఎవరి బానిస అయితే వారి అనుమతి తర్వాత, ఒక వేళ తన బానిసయే అవుతే ఆమెకు స్వేచ్ఛ ప్రసాదించిన తర్వాత -

**మహరు ను సంతోష పూర్వకంగా చెల్లించాలి :**

తర్వాత సెలవిచ్చాడు. సంతోషంగా మహరు చెల్లించటం -- మనస్ఫూర్తిగా అంటే బానిస స్త్రీలు గనుక గౌరవనీయులు కారు అని కాస్త కూడా తగ్గించకండి. ఇందులో ముహ్జహ్ అన్న పదం వాడబడింది. వారు

ఉంపుడు గత్తెలు ప్రతి పురుషునితో వ్యభిచారానికి సిద్ధపడే వేశ్యలు అయివుండకూడదు. తిరిగి సెలవియ్యబడింది. వారికి రహస్యంగా చాటుమాటు మిత్రులూ కాకూడదు. అంటే రహస్యంగా అక్రమ సంబంధాలు కొనసాగించేవారు కాకూడదు.

**<u>వ్యభిచారిణి అయిన బానిస స్త్రీ కి శిక్ష :</u>**

తిరిగి సెలవియ్యబడింది. ''వివాహం తర్వాత కూడా వ్యభిచరిస్తే అటువంటి బానిసరాలికి, స్వేచ్ఛ గలిగిన స్త్రీకి విధించబడే శిక్షలో సగం శిక్ష విధించబడుతుంది. (అల్‌ఫజ్‌లుల్ కబీర్, మొదటి భాగం, 231 వ పేజి, 5 వ భాగం, సూరతున్నిసా)

**<u>26-27 ఆయతుల వివరణ :</u>**

మీ పై విధించబడిన ఈ ఆదేశాల ఉద్దేశ్యం ఇది.

(1) మోక్షం, గౌరవాల మార్గం పై మీకు పూర్వ సజ్జనులు నడచిన బాట మీకు స్పష్టం కావాలి.

(2)సామాజిక పరమైన ఆదేశాలలో అణచివేతలు తీవ్ర కట్టుబాట్లు లేకుండా, సౌకర్యాలు, సౌలభ్యం వుండాలి.

(3) మీరు భాగస్వాములయిన సామాజిక దోషాల పట్ల ఇక ముందు పశ్చాత్తాపులయిపోవాలి.

(4) విపరీత ధోరణులకు దూరంగా ఉండండి. మనోకాంక్షలలో అదుపు తప్పకండి. (తర్జుమానుల్ ఖుర్‌ఆన్, మౌలానా అబుల్ కలాం ఆజాద్, పేజి 454 , 5 భాగం, సూరతున్నిసా)

**<u>28-29-30 వివరణ :</u>**

ఈ గుణం స్త్రీల విషయంలో వుంటుందని తెలిపారు. అంటే స్త్రీ విషయంలో మగవాని బలహీనతను తెలిపారు. అందుచేత స్త్రీలు కూడా బుద్ధి లోపం ఉన్నప్పటికీ పురుషుల ఈ బలహీనత కారణంగా వారిని అక్రమ సంబంధాలకు ప్రోత్సహించి తమ వలలో వేసుకుంటారు.

ఈ బలహీనత వల్ల పురుషుడు పాపానికి ఒడిగట్టే అవకాశం ఎక్కువగా ఉంది. అందుచేత అల్లాహ్ అతనికి సాధ్యమయినంత వెసులుబాటు కల్పించాడు. వాటిల్లోదే బానిస స్త్రీలతో వివాహానికి అనుమతి కూడా, అధర్మ స్థితిలో మోసం, దగా, మాయోపాయం, కల్తీలతో పాటు జూదం, వడ్డీ వగైరాల వంటి కార్యకలాపాలన్నింటినీ షరీయత్ వారించింది. అదే విధంగా నిషేధించబడిన, హరామ్ చేయబడిన వస్తువుల వ్యాపారం కూడా అధర్మం గానే పరిగణనలోకి వస్తాయి.

## వలా తఖ్‌తులూ అన్‌ఫుసకుమ్

దీని భావం, పెద్దపాపం (కబీరాగునాహ్) అయిన ఆత్మహత్య కూడా కావచ్చు. పాపానికి ఒడిగట్టడం కూడా వినాశకరమే. ఒక ముస్లింను హత్య చేయడం కూడా. ముస్లింలు ఒకే శరీరం వంటి వారు. కాబట్టి అతడ్ని చంపటం అంటే తనను తాను చంపుకోవడమే (అహ్సనుల్ బయాన్)

అంటే మీరు పెద్దపాపాలకు (కబాయిర్) పాల్పడకుండా ఉంటే మీ సత్కర్మల కారణంగా మీ చిన్న పాపాలను మేము క్షమించివేస్తాం. కొన్ని ఉల్లేఖనాలలో కబాయిర్‌లను కూడా పేర్కొనడం జరిగింది. ఉదాహణకు అల్లాహ్‌కు సాటి కల్పించడం (షిర్క్) అన్యాయంగా ఒకరిని చంపడం, మత్తుపదార్థాల వినియోగం, మధుపానం, శీలవంతులయిన మహిళలపై అభాండాలు వెయ్యడం వగైరా. కాని వాటి హద్దు సూచించబడలేదు. అందుచేత హజ్రత్ ఇబ్నె అబ్బాస్ సెలవిచ్చారు. (రాజీ).

ఈ ఉల్లేఖనంలో కోరికతో చేసిన చిన్న పాపం ఏదీ లేదు. తౌబా తర్వాత పెద్దపాపం ఏదీ లేదు. (ఖర్తీ కబీర్) (అష్రఫుల్ హవాషీ)

---

**32-43 ఆయతుల అనువాదం**

అల్లాహ్ మీలో ఒకరిపై మరొకరికి ఆధిక్యతనిచ్చాడు. దాన్ని కాంక్షించకండి. పురుషులకు వారి సంపాదనను (పుణ్యం) బట్టి వారి భాగం వుంది, మరియు స్త్రీలకు వారి సంపాదనను బట్టి భాగం వుంది. అయితే అల్లాహ్‌ను ఆయన దయ కోసం ప్రార్థిస్తూ వుండండి. నిస్సందేహంగా అల్లాహ్ ప్రతి దానినీ ఎరిగి ఉన్నాడు. (32) తల్లి దండ్రులుగానీ, సమీప బంధువులుగానీ విడిచి వెళ్ళిన తర్కా (వారసత్వపు ఆస్తి) కి మేము వారసులను నిర్ణయించావు. మీరు వివాహం చేసుకున్నవారికి వారి భాగాన్ని ఇవ్వండి. నిస్సందేహంగా అల్లాహ్ ప్రతి దాన్ని చూసేవాడూ పర్యవేక్షకుడు కూడా. (33) పురుషులు స్త్రీల ఉపాధికి బాధ్యులు కార్యనిర్వాహణాధికారులు. కనుక అల్లాహ్ ఒకరిపై మరొకరికి శ్రేష్ఠత నిచ్చి ఉన్నాడు. అంతేకాక వారు తమ సొమ్మును కూడా ఖర్చు చేస్తారు. కనుక విధేయత చూపేవారు, (భర్తల) పరోక్షంలో అల్లాహ్ రక్షణలో (సొమ్ము, శీలం) భద్రపరచుకునే వారే సద్గుణవంతులైన స్త్రీలు, ఇంకా ఎవరయినా తలబిరుసుగా తిరగబడతారన్న సందేహం వుంటే వారికి నచ్చజెప్పండి. (వినకపోతే) పడకగదుల్లో వారితో వేరుగా వుండండి. (అయినా వినకపోతే) వారిని కొట్టండి. తిరిగివారు భయభక్తులతో [illegible]స్తే, అనవసరంగా వారి పై

وَلَا تَتَمَنَّوْا مَا فَضَّلَ اللّٰهُ بِهٖ
بَعْضَكُمْ عَلٰى بَعْضٍ ؕ لِلرِّجَالِ نَصِيْبٌ مِّمَّا
اكْتَسَبُوْا ؕ وَلِلنِّسَآءِ نَصِيْبٌ مِّمَّا اكْتَسَبْنَ ؕ وَسْـَٔلُوا
اللّٰهَ مِنْ فَضْلِهٖ ؕ اِنَّ اللّٰهَ كَانَ بِكُلِّ شَىْءٍ عَلِيْمًا ﴿۳۲﴾
وَلِكُلٍّ جَعَلْنَا مَوَالِىَ مِمَّا تَرَكَ الْوَالِدٰنِ وَالْاَقْرَبُوْنَ ؕ
وَالَّذِيْنَ عَقَدَتْ اَيْمَانُكُمْ فَاٰتُوْهُمْ نَصِيْبَهُمْ ؕ
اِنَّ اللّٰهَ كَانَ عَلٰى كُلِّ شَىْءٍ شَهِيْدًا ﴿۳۳﴾ اَلرِّجَالُ
قَوّٰمُوْنَ عَلَى النِّسَآءِ بِمَا فَضَّلَ اللّٰهُ بَعْضَهُمْ عَلٰى
بَعْضٍ وَّبِمَاۤ اَنْفَقُوْا مِنْ اَمْوَالِهِمْ ؕ فَالصّٰلِحٰتُ
قٰنِتٰتٌ حٰفِظٰتٌ لِّلْغَيْبِ بِمَا حَفِظَ اللّٰهُ ؕ وَالّٰتِىْ
تَخَافُوْنَ نُشُوْزَهُنَّ فَعِظُوْهُنَّ وَاهْجُرُوْهُنَّ فِى
الْمَضَاجِعِ وَاضْرِبُوْهُنَّ ۚ فَاِنْ اَطَعْنَكُمْ فَلَا تَبْغُوْا
عَلَيْهِنَّ سَبِيْلًا ؕ اِنَّ اللّٰهَ كَانَ عَلِيًّا كَبِيْرًا ﴿۳۴﴾
وَاِنْ خِفْتُمْ شِقَاقَ بَيْنِهِمَا فَابْعَثُوْا حَكَمًا مِّنْ
اَهْلِهٖ وَحَكَمًا مِّنْ اَهْلِهَا ۚ اِنْ يُّرِيْدَاۤ اِصْلَاحًا
يُّوَفِّقِ اللّٰهُ بَيْنَهُمَا ؕ اِنَّ اللّٰهَ كَانَ عَلِيْمًا خَبِيْرًا ﴿۳۵﴾
وَاعْبُدُوا اللّٰهَ وَلَا تُشْرِكُوْا بِهٖ شَيْـًٔا وَّبِالْوَالِدَيْنِ
اِحْسَانًا وَّبِذِى الْقُرْبٰى وَالْيَتٰمٰى وَالْمَسٰكِيْنِ
وَالْجَارِ ذِى الْقُرْبٰى وَالْجَارِ الْجُنُبِ وَالصَّاحِبِ
بِالْجَنْۢبِ وَابْنِ السَّبِيْلِ ۙ وَمَا مَلَكَتْ اَيْمَانُكُمْ ؕ

దౌర్జన్యం చలాయించడానికి సాకులు వెదక్కండి. నిస్సందేహంగా అల్లాహ్ హోదా, వైభవం కలవాడు. (34) ఇంకా, భార్యాభర్తల మధ్య సంబంధాలు విచ్ఛిన్నం అవుతాయేమోనన్న సందేహం కలిగితే, పురుషుని కుటుంబం నుండి ఒక మధ్యవర్తిని, స్త్రీ కుటుంబం నుండి ఒక మధ్యవర్తిని ఏర్పాటు చేసుకోండి. వారు రాజీపడగోరితే అల్లాహ్ వారి మధ్య అనుకూలత పుట్టిస్తాడు. నిస్సందేహంగా అల్లాహ్ సమస్తము ఎరిగినవాడు. కనిపెట్టి వుండేవాడు. (35) మరియు అల్లాహ్‌ను ఆరాధించండి. ఆయనతో పాటు ఎవరినీ షరీకు చేసుకోకండి. (సాటి కల్పించకండి) తల్లిదండ్రుల ఎడల సద్ వ్యవహరణ చేయండి. ఇంకా సమీప బంధువులు, అనాధలు, నిరాధారులు, బంధువులు, పొరుగువారు ఇంకా పరిచయం లేని పొరుగువారు, తోటి వారు, ప్రయాణీకులు - వీరందరితో సద్ వ్యవహరణ చేయండి. ఇంకా మీ అధీనంలో వున్న బానిసలూ, బానిస స్త్రీల పట్ల కూడా, నిస్సందేహంగా అల్లాహ్ పొగరు మోతులను అహంభావం కలవారినీ, ఇష్టపడడు. (36) పిసినారితనం వహించేవారూ, ఇతరులకు కూడా పిసినారితనాన్ని ప్రోత్సహించేవారు ఇంకా అల్లాహ్ తన కారుణ్యంలో ఇచ్చిన దానిని వెల్లడించని వారు అయిన తిరస్కారుల కోసం మేము అవమానభరిత శిక్షను సిద్ధంగా వుంచాము. (37) ఇంకా తమ సొమ్మును ఇతరులకు చాటుకోవడానికి మాత్రం ఖర్చులు చేసే వారి కోసం కూడా. వారు అల్లాహ్‌ను గానీ, అంతిమ దినాన్ని గానీ విశ్వసించరు. (ఈ గుణాలు కలవారు) ఎవరికయితే షైతాను మిత్రుడు అయిపోతాడో, వాడు పరమ చెడ్డ మిత్రుడు. (38) అల్లాహ్‌ను అంతిమ దినాన్ని విశ్వసించి, అల్లాహ్ వారికి ప్రసాదించిన సొమ్ము నుండి ఖర్చు చేస్తే, వారికి కలిగే నష్టమేమిటి ? అల్లాహ్ వారిని బాగా ఎరిగివున్నాడు. (39) అల్లాహ్ ఎవరిపైనా జులుం చెయ్యడు. ఎవరయినా ఏదయినా

إِنَّ اللَّهَ لَا يُحِبُّ مَنْ كَانَ مُخْتَالًا فَخُورًا ﴿٣٦﴾
الَّذِينَ يَبْخَلُونَ وَيَأْمُرُونَ النَّاسَ بِالْبُخْلِ
وَيَكْتُمُونَ مَا آتَاهُمُ اللَّهُ مِنْ فَضْلِهِ ۗ وَأَعْتَدْنَا
لِلْكَافِرِينَ عَذَابًا مُهِينًا ﴿٣٧﴾ وَالَّذِينَ يُنْفِقُونَ
أَمْوَالَهُمْ رِئَاءَ النَّاسِ وَلَا يُؤْمِنُونَ بِاللَّهِ وَلَا
بِالْيَوْمِ الْآخِرِ ۗ وَمَنْ يَكُنِ الشَّيْطَانُ لَهُ قَرِينًا
فَسَاءَ قَرِينًا ﴿٣٨﴾ وَمَاذَا عَلَيْهِمْ لَوْ آمَنُوا بِاللَّهِ وَ
الْيَوْمِ الْآخِرِ وَأَنْفَقُوا مِمَّا رَزَقَهُمُ اللَّهُ ۚ وَكَانَ
اللَّهُ بِهِمْ عَلِيمًا ﴿٣٩﴾ إِنَّ اللَّهَ لَا يَظْلِمُ مِثْقَالَ ذَرَّةٍ ۖ
وَإِنْ تَكُ حَسَنَةً يُضَاعِفْهَا وَيُؤْتِ مِنْ لَدُنْهُ
أَجْرًا عَظِيمًا ﴿٤٠﴾ فَكَيْفَ إِذَا جِئْنَا مِنْ كُلِّ أُمَّةٍ بِشَهِيدٍ
وَجِئْنَا بِكَ عَلَىٰ هَٰؤُلَاءِ شَهِيدًا ﴿٤١﴾ يَوْمَئِذٍ يَوَدُّ
الَّذِينَ كَفَرُوا وَعَصَوُا الرَّسُولَ لَوْ تُسَوَّىٰ بِهِمُ الْأَرْضُ ۗ
وَلَا يَكْتُمُونَ اللَّهَ حَدِيثًا ﴿٤٢﴾ يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا
لَا تَقْرَبُوا الصَّلَاةَ وَأَنْتُمْ سُكَارَىٰ حَتَّىٰ تَعْلَمُوا
مَا تَقُولُونَ وَلَا جُنُبًا إِلَّا عَابِرِي سَبِيلٍ حَتَّىٰ
تَغْتَسِلُوا ۚ وَإِنْ كُنْتُمْ مَرْضَىٰ أَوْ عَلَىٰ سَفَرٍ أَوْ جَاءَ
أَحَدٌ مِنْكُمْ مِنَ الْغَائِطِ أَوْ لَامَسْتُمُ النِّسَاءَ فَلَمْ
تَجِدُوا مَاءً فَتَيَمَّمُوا صَعِيدًا طَيِّبًا فَامْسَحُوا
بِوُجُوهِكُمْ وَأَيْدِيكُمْ ۗ إِنَّ اللَّهَ كَانَ عَفُوًّا غَفُورًا ﴿٤٣﴾

సత్కార్యం చేసినట్లయితే అల్లాహ్ దానిని రెట్టింపు చేసి వేస్తాడు. తన వద్ద నుండి గొప్ప ప్రతిఫలాన్ని అనుగ్రహిస్తాడు. (40) మేము ప్రతి ఉమ్మత్ (అనుచర సమాజం) నుండి ఒక సాక్షిని తెచ్చి ఆ తర్వాత (ఓ ప్రవక్తా !) మిమ్మల్ని సాక్షిగా చేసినప్పుడు వారి పరిస్థితి ఏమి కానుంది ? (41) ఆ రోజు తిరస్కారానికి పాల్పడిన వారు, ప్రవక్తకు అవిధేయత చూపిన వారు, భూమి బ్రద్దలయితే బాగుండు, తాము అందులో కప్పబడిపోతే బాగుండునని కోరుకుంటారు. అది అల్లాహ్ నుండి ఏ విషయాన్నీ దాచజాలదు. (42) విశ్వాసులారా ! మత్తులో వున్న స్థితిలో మీరు నమాజ్‌లో ఏమి పలుకుతున్నారో మీకు తెలియనంత వరకూ నమాజ్ దరిదాపులకు కూడా పోకండి. సంభోగం తర్వాత కూడా స్నానం చెయ్యనిదే నమాజ్ దరిదాపులకు పోకండి. మీరు గనక ప్రయాణంలో వుంటే తప్ప. ఇంకా మీరు రోగంతో వున్నా లేక ప్రయాణస్థితిలో వున్నా లేక మీలో ఎవరయినా మలమూత్ర విసర్జన చేసి వస్తే లేక మీ భార్యలను తాకితే, నీరు దొరకని పక్షంలో శుద్ధమయిన మట్టి తో మీ ముఖాన్ని, చేతులనూ మసహ్ చేయండి. (రుద్దుకోండి) (మరియు నమాజ్ చేసుకోండి) నిస్సందేహంగా అల్లాహ్ మృదువుగా వ్యవహరించేవాడూ, క్షమించేవాడూను. (43).

---

## ఆయత్‌ల సంబంధం !

మునుపటి ఆయతులలో ముహ్రిమాత్ (హరామ్ చేయబడిన స్త్రీల) గురించి వివరించబడింది అంటే అటువంటి వారిని వివాహం చేసుకోవడం హరామ్. ఇప్పుడు ఈ ఆయతులలో ఇంటి పెద్ద, ఇంటికి నాయకుడు భర్త అనీ, భార్య శ్రేయస్సు కుటుంబ శ్రేయస్సు స్త్రీ పురుషునికి లోబడి వుండటంలోనే వుందనీ, అదే విధంగా ఇంటికి ఒక పెద్ద వుంటాడనీ వివరించబడుతోంది.

దేశాధినేతను వ్యతిరేకించినవాడు నష్టపోతాడు. దేశనాయకుడు శక్తిశాలి అయివుంటాడు. అతడ్ని వ్యతిరేకించేవాడు. బలహీనుడయి వుంటాడు. అదే విధంగా ఇంటికి పెద్ద భర్త . అతను బలవంతుడు కూడా. కనుక భార్య అతడ్ని వ్యతిరేకించకూడదు.

అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త (సల్లం) స్త్రీ, పురుషులకు హక్కులనిచ్చారు. భర్తహక్కులు భార్యపై ఉన్నట్లే భార్య హక్కులూ భర్తపై వున్నాయి. ఉత్తమ భర్త విషయంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం సెలవిచ్చారు.

''మంచి గుణగణాలున్న వాడే అందరికన్నా పరిపూర్ణ విశ్వాసి. భార్యలతో మంచిగా మెలిగేవాడే మీలో ఉత్తముడు.'' ఇదే విధంగా ఉత్తమురాలయిన భార్య విషయంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సెలవిచ్చారు.

హజ్రత్ అబూహురైరా (రజి) తెలియ చేశారు. ''ఉత్తమురాలయిన భార్య ఎవరు ? అని దైవ ప్రవక్త (సల్లం) ను అడిగినప్పుడు ఆయన (సల్లం) జవాబిచ్చారు, (అ) భర్త ఆమెను చూసినప్పుడు ఆమె అతడ్ని సంతోషపర్చాలి. (ఆ) అతడు ఆజ్ఞాపించినపుడు అతని మాట వినాలి. (ఇ) అతడి సొమ్ము తన శీలం విషయంలో భర్తకు కోపం వచ్చేలా ప్రవర్తించకూడదు.

**స్త్రీల పట్ల మన వ్యవహరణ ఎలా వుండాలి ?**

**ఆయత్ 34 వివరణ :**

ఈ ఆయత్ అవతరణ విషయంలో ఇలా చెప్పబడింది. ఒక అన్సారీ సహబీ ఒక స్త్రీని వెంటబెట్టుకుని దైవ ప్రవక్త (సల్లం) దగ్గరకు వచ్చారు. ఆ స్త్రీ దైవ ప్రవక్త (సల్లం) తో ఇలా చెప్పింది, ''దైవ ప్రవక్తా ! నా భర్త ఫలానా వాని కుమారుడు ఫలానా అన్సారీ, అతడు నన్ను కొట్టాడు. నా ముఖాన్ని గాయపర్చాడు. '' అందుకు దైవ ప్రవక్త సల్లం సెలవిచ్చారు.'' అతనికి ఆ హక్కు లేదు.'' అప్పుడు అల్లాహ్ ఈ ఆయత్‌ను అవతరింపచేశాడు. దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు, ''నేను ఒకలా అనుకున్నాను. అల్లాహ్ మరొకలా కోరాడు.'' దీనిని ఇబ్నెజరీర్ ఉల్లేఖించారు.

ఈ ఆయత్ భావం ఇలా వుంది. అల్లాహ్, భర్తను, భార్యకు అధికారిగా, పర్యవేక్షకుడు మరియు నాయకునిగా చేశాడు. ఎందుకంటే పురుషుడు స్త్రీ కన్నా బుద్ధి, జ్ఞానం లో అధికుడు. అతని దృష్టి దూరాలోచనగలదయి వుంటుంది. జాతి, దేశాల నాయకత్వం, జిహాద్, అజాన్, ఖుత్బా, సాక్ష్యం, నికాహ్ సందర్భంగా పెళ్ళి పెద్ద కావడం, పీడాకుల వ్యవహారం ఆగిపోయి, భార్యను తిరిగిపొందడం, బహుభార్యాత్వం, తండ్రి తరపున వారసత్వంలో రెండింతల భాగం పొందటం, ఇంకా ఇటువంటి ఎన్నో గుణాలు పురుషునికి ప్రత్యేకం. అంతేకాక అతడు నికాహ్ సందర్భంగా మహరు చెల్లిస్తాడు. వివాహం తర్వాత దాంపత్య జీవితంలోని ఖర్చులన్నింటినీ భరాయిస్తాడు. ఆమెకు రక్షణగా వుంటాడు. స్త్రీ, అతని ఆశ్రయంలో ప్రశాంతంగా, హాయిగా జీవితం గడుపగలదు. పురుషునిలో ఈ సుగుణాలు, యోగ్యతలు కోరేది, దాంపత్య జీవితంలో నాయకత్వం పురుషుని చేతిలో ఉండాలన్నదే. తన భార్యకు శిక్షణా సంస్కరణల కోసం ప్రయత్నం చేస్తూ వుండాలి. అవసరం అయినప్పుడు సంస్కరణ కోసం చిరు దెబ్బలు కూడా కొట్టవచ్చు. కాని భార్య మంచిది, సద్గుణవతి అయినప్పుడు, భర్త ఆమెను ఆదరించాలని ఆమె మంచిగా వ్యవహరించాలని ఇస్లాం కోరుతోంది.

ఇటువైపుగా సూచిస్తూ అల్లాహ్ సద్గుణవతులయిన భార్యలను ఇక్కడ ప్రశంసించాడు. సద్గుణవతులైన భార్యలు అల్లాహ్‌కు మరియు వారి భర్తలకు విధేయులయి వుంటారనీ, భర్త పరోక్షంలో అల్లాహ్ సహాయంతో భర్త గౌరవాన్నీ, అతని సంపదనూ సంరక్షిస్తారు. (కనుక ఇటువంటి భార్యలతో మంచిగా వ్యవహరించాలి.)

దీని తర్వాత ఇలా సూచించాడు. భార్య గనక అవిధేయత చూపితే , భర్తతో సక్రమంగా వ్యవహరించకపోతే భర్త ఆమెకు తనహక్కుల్ని గుర్తు చేయాలి. అల్లాహ్ ఆగ్రహం, ఆయన శిక్ష, గురించి హెచ్చరించాలి. ఇంకా ఆమెకు తెలియ చేయాలి. నేను ఎవరయినా మనిషిక్కి సజ్దా చేయమని ఆజ్ఞాపించేవాడినయితే భర్తకు సజ్దా చేయమని భార్యకు చెప్పి వుండేవాడిని అని దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం సెలవిచ్చారని ఆమెకు తెలపాల. దెబ్బల గురించి, విడాకుల గురించి కూడా సూచించాలి. ఆమె మంచిగా మారితే ఈ హితబోధ సరిపోతుంది. లేకుంటే ఒకే ప్రక్కపై పడుకున్నప్పటికీ ఆమెతో మాట్లాడటం, సంభోగం మానివేయాలి. ఓపిక పట్టాలి. చివరకు ఆమె అవిధేయతకు దూరం కావాలి. అయితే ఈ వ్యవహరణ ఒక నెల కంటే ఎక్కువ కాలం కాకూడదు, దైవ ప్రవక్త సల్లం, హజ్రత్ హఫ్స (రజి) తో వ్యవహరించినట్లుగా వ్యవహరించాలి. ఆమె దైవప్రవక్త (సల్లం) కు చెందిన ఒక రహస్యాన్ని హజ్రత్ ఆయిషా (రజి) కు చెప్పేశారు. ఈ వ్యవహరణ ''ఈలా'' వలె నాలుగునెలల కాలంలో జరగకూడదు. ఈ ఉపాయం గనక ఫలించకపోతే ఆమెను కొట్టాలి. కాని ఈ కొట్టడం అనేది ఆమె శరీరంలో ఏదైనా భాగం విరిగిపోవడం, ఏదయినా అవయవం వికృతం అయ్యేలా కాకూడదు.

హజ్జతుల్ విదా సందర్భంగా దైవ ప్రవక్త సల్లం స్త్రీల గురించి ఇలా చెప్పారని సహీహ్ ముస్లిం గ్రంథంలో వుంది.'' వారి విషయంలో అల్లాహ్‌కు భయపడండి. వారు మీ దగ్గర ఖైదీల మాదిరిగా వున్నారు. గనుక మీ గౌరవంతో ఎవరినీ ఆడుకోనివ్వక పోవడం వారిపై మీకు గల హక్కు. అలా గనక వారు చేస్తే వారిని కొట్టండి. కాని గాయం అయ్యేలా కొట్టకూడదు'' ఈ పద్ధతుల్ని ఒక దాని తర్వాత ఒకటిగా ప్రయోగించిన తర్వాత స్త్రీ, పురుషుని దారిలోకి వస్తే, భర్త ఆమెను బాధించడానికి సాకులు వెదక్కూడదు. తనకు బలం వుంది గదా అనవసరంగా ఆమెను కొట్టకూడదు. లేక ఆమెతో సంబంధం తెంచుకోకూడదు. అల్లాహ్ తన కంటే పెద్దవాడనీ, ఆయన మరింత బలవంతుడనే విషయం అతని మస్తిష్కంలో గూడు కట్టుకొని వుండాలి.

**తౌహీద్ (దైవ ఏకత్వం), వైపు మరలడం షిర్క్ (బహుదైవారాధన ) పట్ల ఏవగింపు.**

**35-36 ఆయతులు !**

ఈ ఆయతులో ఆరాధనకు సంబంధించిన ఆజ్ఞ వుంది. షిర్క్ పట్ల విమర్శ వుంది. పుట్టించేవాడు అల్లాహ్‌యే గనక అల్లాహ్‌నే ఆరాధించండి. ఉపాధి ప్రదాత ఆయనే. గౌరవ మర్యాదలు ప్రసాదించేవాడు ఆయనే. అన్ని పరిస్థితులలోనూ మానవులపై దయాదాక్షిణ్యాలు చూపేది ఆయనే. ఆయన ఏకత్వాన్ని అంగీకరించడం ఆయన్నే ఆరాధించడం, ఆయన ప్రాణుల్లో నుండి ఎవరినీ ఆయన ఆరాధనలో భాగస్వామిగా చేయకపోవడం ప్రజల బాధ్యత.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం మఆజ్ బిన్ జబల్ (రజి) తో పలికారు.'' అల్లాహ్‌కు దాసుల గల హక్కు ఏమిటో తెలుసా ? '' అల్లాహ్. ఆయన ప్రవక్త (సల్లం) బాగా ఎరుగుదురు'' అని ఆయన జవాబిచ్చారు. ఆయన సల్లం చెప్పారు. దాసులు ఆయన్నే ఆరాధించడం, ఆయనకు సాటిగా ఎవరినీ కల్పించడపోవడం అల్లాహ్‌కు వారిపై గల హక్కు తర్వాత సెలవిచ్చారు.'' దాసులకు అల్లాహ్‌పై గలహక్కు ఏమిటో తెలుసా ?'' దాసులు ఆయన్నే ఆరాధించి షిర్క్ పట్ల విముఖులు అయినట్లయితే, అల్లాహ్ వారిని శిక్షించకపోవడం దాసులపై అల్లాహ్‌కు గల హక్కు.

**తల్లి దండ్రుల పట్ల సత్ప్రవర్తన :**

తర్వాత, తల్లిదండ్రుల పట్ల, సత్ప్రవర్తన గురించి అల్లాహ్ సెలవిచ్చాడు. తల్లిదండ్రుల కారణం గానే సంతానం ఉనికిలో వచ్చేలా చేశాడు. ఖుర్‌ఆన్‌లో పలుచోట్ల అల్లాహ్ ఆరాధనతో పాటు తల్లిదండ్రుల పట్ల సత్ప్రవర్తన గురించి కూడా వివరించబడింది. ఉదాహరణకు (1) నాకు కృతజ్ఞత చూపండి. మరియు తల్లిదండ్రులకు కూడా. (14-3) ఆయన్ను తప్ప ఇతరుల్ని ఆరాధించకూడదని, తల్లిదండ్రులతో మంచిగా ప్రవర్తించాలని అల్లాహ్ నిర్ణయించాడు. '' (23-17).

**ఆప్తులతో సత్ప్రవర్తన :**

తల్లిదండ్రుల పట్ల సద్వ్యవహరణతో పాటు ఆప్తుల పట్ల కూడా సద్వ్యవహరణ చేయాలని ఆజ్ఞాపించాడు. హదీసులో వివరించబడింది. నిరుపేదకు దానం చేస్తే వచ్చే పుణ్యం కంటే బంధువులకు దానం చేస్తే వచ్చే పుణ్యం రెట్టింపు ఉంటుంది. దానమూ అవుతుంది. బంధువుల పట్ల సద్ వ్యవహరణా అవుతుంది.

**అనాధల పట్ల సద్ వ్యవహరణ :**

తర్వాత అనాధల పట్ల సద్ వ్యవహరణ గురించి చెప్పబడింది. వారి బాగోగులు చూసేవారు. వారి కోసం ఖర్చు చేసేవారు ఎవరూ వుండరు కనుక వారితో సద్ వ్యవహరణ చేయమని, వారి తలపై ప్రేమతో నిమురమని సెలవిచ్చాడు.

**దిక్కులేనివారి పట్ల సద్ వ్యవహరణ :**

మిస్కీన్ అంటే తమ సుఖదుఃఖాలను పట్టించుకునే వారు ఎవరూ లేని వారు, తమ అవసరాలకు ఇతరులపై ఆధారపడ్డ వారు. ఇటువంటి అవసరపరులకు వారి అవసరాలను తీర్చుకోడానికి వారికి సహాయం చెయ్యమని ఆజ్ఞాపిస్తున్నాడు. ఫకీర్లు, మిస్కీన్‌ల గురించిన పూర్తి వివరణ ఇన్షాఅల్లాహ్ తౌబాసూరాలో రానున్నది.

**బంధువులు, పొరుగువారు :**

బంధువులయిన పొరుగువారు, పొరుగున వున్నవారు, బంధువులు కూడా అయినవారు అపరిచితులయిన పొరుగువారు, బంధుత్వం లేని పొరుగువారు. ఇంకా ప్రయాణంలో తోటి ప్రయాణీకులు కూడా ఈ కోవకే చెందుతారు. పొరుగువారితో సద్ వ్యవహరణ విషయంలో దైవ ప్రవక్త (సల్లం) ఆదేశం వుండనే వుంది.

సకలలోకాల కారుణ్య మూర్తి సల్లల్లాహు అలైహి వ సల్లం సెలవిచ్చారు. '' నాకు జిబ్రియాల్ (అలై) పొరుగువారి గురించి తప్పక వసియ్యత్ చేస్తూ వుండేవారు. అంటే తప్పక ఆచరించవలసిన విషయం. అది విన్న నాకు పొరుగువారిని వారసులుగా కూడా ఎక్కడ చేసివేస్తారో అనిపించింది. (తిర్మిజీ).

తన మిత్రుని కోసం ఉత్తమ మిత్రుడు అయినవాడే అల్లాహ్ దృష్టిలో ఉత్తమ మిత్రుడు, తన పొరుగువానికి ఉత్తముడయిన పొరుగువాడే ఉత్తమ పొరుగువాడు (తిర్మిజి).

హజ్రత్ ఆయిషా సిద్దిఖా (రజి) కారుణ్యమూర్తి (సల్లం) నుఅడిగారు, నాకు ఇద్దరు పొరుగువారున్నారు. వారిలో కానుక ఎవరికి పంపమంటారు. ? ''

''ఎవరి గుమ్మం అయితే నీ యింటికి దగ్గరగా వుందో వారికి పంపు '' అని సెలవిచ్చారు. (బుఖారీ)

**అల్లాహ్ అహంభావిని ద్వేషిస్తాడు :**

అహంభావిని, ప్రగల్భాలు పలికేవాడిని అల్లాహ్ ఇష్టపడడు. అంటే తనను గొప్పవానిగా ఇతరుల్ని హీనుల్నిగా భావించేవాడు. అల్లాహ్ దృష్టితో నీచుడు అల్పుడు, హీనుడు అయినవాడు, ప్రజల దృష్టిలో చెడ్డవాడు. (ఫజ్‌లుల్ కబీర్ 5 వ భాగం, సూరయెనిసా)

**37 వ ఆయత్ :**

పిసినారితనం (అంటే దైవమార్గంలో ఖర్చుచేయకపోవటం) ఒక వేళ ఖర్చు చేసినా గొప్పకోసం ప్రదర్శనాబుద్ధితో చేయడం, రెండూ కూడా అల్లాహ్‌కు అత్యంత అయిష్టకరం. ఇక్కడ దివ్యఖుర్‌ఆన్‌లో ఈ రెండు విషయాల్ని కాఫిర్ల పోకడగా, అల్లాహ్‌ను అంతిమ దినాన్ని విశ్వసించని వారి మార్గంగాను, వారు షైతాను మిత్రులుగానూ పేర్కొనడం జరిగింది. వారిని విమర్శించడానికి ఇది చాలు.

**41 వ ఆయత్ :**

ప్రతి ఉమ్మత్ (అనుచర సమాజం) లోని ప్రవక్త దైవ సమక్షంలో సాక్ష్యమిస్తాడు. ఓ ప్రభూ ! నేను నీ సందేశాన్ని నా జాతి ప్రజలకు అందజేశాను. ఇక వారు ఒప్పుకోక పోతే ఇందులో నా తప్పేముంది ? తర్వాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం ''ఓ ప్రభూ ! వీరంతా (ప్రవక్తలు) సత్యవంతులే '' అని సాక్ష్యమిస్తారు.

ఆయన (సల్లం) ఆయన పై అవతరించబడిన ఖుర్ఆన్ కారణంగా ఈ సాక్ష్యం ఇస్తారు. అందులో పూర్వపు ప్రవక్తలు వారి జాతి ప్రజల వృత్తాంతం కూడా అవసరం అయినంత మేరకు వివరించబడింది. ఇదొక కఠిన ప్రదేశం. దాన్ని గురించి ఊహిస్తేనే కంపింపచేసే విషయం. హదీసులో పేర్కొనబడింది.

ఒకసారి దైవ ప్రవక్త (సల్లం), హజ్రత్ అబ్దుల్లాబిన్ మసూద్ (రజి) ను ఖుర్ఆన్ వినిపించమని కోరారు. ఆయన వినిపిస్తూ ఈ ఆయత్ దగ్గరకు వచ్చేసరికి ఆయన (సల్లం) సెలవిచ్చారు. '' ఆపు ఇక చాలు'' – హజ్రత్ ఇబ్నె మసూద్ సెలవిచ్చారు.'' ఆయన (సల్లం) రెండు కళ్ళ నుండీ కన్నీరు జాలువారడం నేను చూశాను.'' (సహీహ్ బుఖారీ, ఫజాయిలె ఖుర్ఆన్)

**42–యోమ ఇజిన్య్యవద్దుల్లజీన కఫరూ**

ఈ ఆయత్‌లో పరలోకంలో కాఫిర్ల దుస్థితి ప్రస్తావించబడింది. ''అమ్మో ! మేము భూమికి అతుకుగా అయిపోతే బాగుండేది. భూమి బ్రద్దలయితే బాగుండేది. మేము అందులో కూరుకొని మట్టి అయిపోయే వాళ్లం. ఇప్పుడు మాకు ఎదురయిన విచారణ, శిక్ష, లెక్కల నుండి విముక్తి పొందే వాళ్ళం కదా అని వారు కోరుకుంటారు.

హషర్ మైదానంలో జంతువులు ఒక దాని పై మరొకటి చేసుకున్న జులుంకు ప్రతీకారం తీర్చుకున్న తర్వాత మట్టిలో కలిసిపోవడాన్ని చూసిన తిరస్కారులు తాము కూడా మట్టి అయిపోతే బాగుండేదే అని కోరుకుంటారు. సూరయెనబాలో సెలవియ్యబడింది. ఆ రోజు తిరస్కారులు అంటారు. అయ్యో ! మేము మట్టి అయిపోయినా బాగుండేదే''.

చివరలో చెప్పబడింది. ఈ తిరస్కారులు తమ విశ్వాసాలు, కర్మల గురించి ఏమీ దాచలేక పోతారు. వారి కాళ్ళూ చేతులూ అంగీకరిస్తాయి. ప్రవక్తలు సాక్ష్యమిస్తారు. కర్మల పత్రాలలోనూ సమస్తం లిఖించబడి వుంటుంది.

హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) ను అడగబడింది. దివ్య ఖుర్ఆన్‌లో ఒక చోట తిరస్కారులు ఏమీ దాచలేరు అని వుంది. మరో చోట ఇలా వుంది. వారు ఒట్టు వేసి మరీ చెబుతారు,'' మేము దైవానికి సాటి కల్పించలేదు.'' ప్రత్యక్షంగా రెండు ఆయతులలోనూ వైవిధ్యం ఉంది.'' అన్నప్పుడు ఆయన సెలవిచ్చారు. ''ఇలా అవుతుంది. మొదట్లో తిరస్కారులు, ముస్లింలు తప్ప ఇతరులు ఎవ్వరూ స్వర్గంలో పోవటమే లేదన్న విషయం గమనించారు. కాబట్టి వారు తమ షిర్క్ మరియు దుష్కర్మల్ని తిరస్కరించినట్లయితే ఆ విధంగా తమకు విముక్తి కలగవచ్చని భావిస్తారు. కాని ఇలా తిరస్కరించిన తర్వాత స్వయంగా వారి శరీరభాగాలే వారికి వ్యతిరేకంగా సాక్ష్యమిస్తాయి. వారు దాచి పెట్టాలనుకున్న విషయంలో పూర్తిగా విఫలురు అయిపోతారు. అప్పుడు అందరూ అంగీకరిస్తారు. కనుకనే ఏమీ దాచలేరు అని చెప్పబడింది.

**43 వ ఆయత్ :**

ఆయత్ అవతరణా కాలం : తిర్మిజీలో హజ్రత్ అలీ (రజి) గారి ఈ సంఘటన ప్రస్తావించబడింది. సారాయి నిషేధించబడటానికి పూర్వం ఒకసారి హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ (రజి), కొందరు సహబా (రజి) లకు విందు చేశారు. అందులో మద్యపానానికి కూడా ఏర్పాట్లు జరిగాయి. వీరందరూ తినీ, త్రాగాక మగ్రిబ్ నమాజ్ వేళ అయింది. హజ్రత్ అలీ (రజి) గారిని ఇమామ్‌గా చేయడం జరిగింది. నమాజ్‌లో ఆయన నిషా కారణంగా ఖుల్‌యా అయ్యుహల్ కాఫిరూన్ పఠించడంలో తీవ్రమయిన తప్పు జరిగింది. అందుకు ఈ ఆయత్ అవతరించబడింది. అందులో నిషాలో ఉన్న స్థితిలో నమాజ్ దరిదాపులకు కూడా పోకూడదని మందలించడం జరిగింది.

**మద్యనిషేధం – దశలవారీగా ఆదేశాలు**

విశ్వప్రభువు ఇస్లామీ షరీయత్‌కు ఇచ్చిన ఒక ప్రత్యేక విచక్షణ ఏమంటే షరీయత్ ఆదేశాలను సులభతరం చేశాడు. ఆ పరంపరలోని ఒక భాగమే మద్య నిషేధానికి సంబంధించిన ఆదేశాలు. మద్యపానం అరబ్బుల పాత అలవాటు. అల్లాహ్ కొందర్ని స్వభావ సిద్ధంగానే ఈ దురలవాటుకు ఎన్నడూ లోను కాని విధంగా తయారు చేసిన కారణంగా అటువంటి వారు తప్ప జాతి యావత్తూ ఈ అలవాటుకు లోనయింది. దైవ ప్రవక్త (సల్లం) కు ప్రవక్త పదవి రాకపూర్వం కూడా ఎన్నడూ మద్యం ముట్టలేదు. ఏదయినా వస్తువు మనిషికి అలవాటు అయిపోతే దాన్ని వదిలించుకోవడం బహుకష్టం అన్న విషయం అందరూ ఎరిగినదే. ప్రత్యేకించి సారాయి, మత్తు పదార్థాల అలవాటు మనిషిని ఎలా వశపర్చుకుంటుందంటే దాన్ని వదిలించుకోవడం మనిషికి మరణ సాదృశ్యం.

అల్లాహ్ దృష్టిలో మద్యపానం, మత్తుపదార్థాలు సేవించడం హరామ్ ( నిషిద్ధం). ఇస్లాం స్వీకరించిన తర్వాత ముస్లింలను దాని బారి నుండి కాపాడటం ఆయన ఉద్దేశ్యం, కాని యకాయకిన దాన్ని హరామ్ చేసి వేస్తే, ముస్లింలకు దాన్ని పాటించడం కష్టమయిపోతుంది. అందుచేత ఆరంభంలో పాక్షికంగా నిషేధం విధించబడింది. దాని దుష్ప్రభావాన్ని విమర్శిస్తూ మానసికంగా దానిని విడిచిపెట్టేందుకు సంసిద్ధులుగా చేయడం జరిగింది. కనుక ఆరంభంగా ఈ ఆయతులో మత్తులో వుండగా నమాజు దరిదాపులకు పోవద్దని మాత్రం ఆదేశించబడింది.

దాని ప్రభావంగా, నమాజ్ వేళకు నమాజ్ కోసం సంకల్పించుకోవడం ఫరజ్ (విధి ) గనుక నమాజ్ వేళల్లో మద్యపానం మానివేయాలి అన్న విషయం వారికి అలవాటయ్యింది. దాని వల్ల ముస్లిములు ఇది మనిషిని నమాజ్ నుండి దూరం చేసే పాడు వస్తువుగా గుర్తించారు. చాలా మంది అప్పటికప్పుడు దీన్ని మానుకునే ఏర్పాటు చేసుకున్నారు. మరికొందరు దానిలోని చెడును అనర్థాన్ని గురించి ఆలోచించసాగారు. చివరకు మాయిదా సూరా ఆయత్‌లో మద్యం అపవిత్రమూ, హరామ్ అని స్పష్టంగా ఆదేశించబడింది. ఏట్టి పరిస్థితుల్లోనూ మద్యపానం హరామ్ అయిపోయింది.

**సమస్య :-** మత్తులో వున్నప్పుడు నమాజ్ హరామ్ అయినట్లే కొందరు వ్యాఖ్యాతల దృష్టిలో, మనిషి నిద్ర బాగా వస్తున్న స్థితిలో తన నాలుకపై అదుపు సాధించలేకపోతాడు. కనుక ఆ స్థితిలోనూ నమాజ్ చేయడం సరికాదు.

ఒక వేళ మీలో ఎవరికయినా నమాజ్‌లో కునికిపాట్లు వస్తే, అతడు కొంచెం సేపు నిదురపోవాలి. నిద్ర ప్రభావం తొలగిపోవాలి. లేకపోతే నిద్రమత్తులో తాను దుఆ ఇస్తగ్‌ఫార్ చేస్తున్నాడో లేక తనను తాను తిట్టుకుంటున్నాడో గ్రహించలేకపోతాడు. (మఆరిఫుల్ ఖుర్‌ఆన్ 4 వ సంపుటి, పేజి 424 , సూరయె నిసా)

**43 వ ఆయత్**

అపవిత్ర స్థితుల్లో అంటే, భార్యతో సంభోగించినపుడు, స్ఖలనం అయినపుడు, ముట్టు (ఋతుస్రావం) అయినప్పుడు, మైల వెడలినప్పుడు వగయిరా - నీరు ఉపయోగించడం హానికరం అయిన రోగి, ప్రయాణంలో వున్నప్పుడు, లేక మరే కారణం వల్లనైనా నీరు దొరకని పక్షంలో తయమ్ముమ్ చేసుకోవచ్చు. పై తెలిపిన పరిస్థితులలో తయమ్ముమ్ వుజూ, గుసుల్ (స్నానం) రెండింటికీ ప్రత్యామ్నాయం అవుతుంది)

హజ్రత్ అమ్మార్ (రజి) బిన్ యాసిర్ తెలియ చేస్తున్నారు. ''ఒక సారి దైవప్రవక్త (సల్లం) నన్ను ఒక ఉద్యమ కార్యంపై పంపారు. ఈ లోపు నేను అపవిత్ర స్థితికి గురయ్యాను. నాకు నీరు దొరకలేదు. నేను మట్టిలో జంతువు పొర్లాడినట్లు పొరలాను. దైవ ప్రవక్త (సల్లం) ఎదుట దీని గురించి ప్రస్తావించగా, నీవలా చేయడం సరిపోతుంది అని సెలవిచ్చారు.

తర్వాత దైవ ప్రవక్త సల్లం తన రెండు అరచేతుల్ని ఒక సారి మట్టిపై తట్టారు. చేతుల్ని నోటి దగ్గరగా తెచ్చి వాటి పై వూదారు. (అదనపు మట్టిని ఎగురగొట్టారు) తర్వాత ఆయన (సల్లం) ఎడమ అర చేయితో కుడి చేతి వెనుకభాగాన్ని, కుడి అరచేతితో ఎడమ చేయి వెనుక భాగాన్ని మసహ్ చేశాడు. (రుద్దారు) తిరిగి రెండు చేతులతో తమ వదనాన్ని మసహ్ చేశారు. (బుఖారీ) (తయస్సరుల్ ఖుర్‌ఆన్, హాఫిజ్ అతీఖుర్రహ్మాన్‌కీలానీ)

---

**44-57 ఆయతుల అనువాదం :**

గ్రంథజ్ఞానంలోని కొంత భాగం వారికి ఇవ్వబడితే దానితో వారు అజ్ఞానాన్ని కొనుక్కుంటారు. (దాంతోపాటు) మీరు కూడా దారి తప్పాలని కోరుకునే వారిని మీరు గమనించారా ? (44) అల్లాహ్ మీ విరోధుల్ని బాగా ఎరుగు. ఇంకా మీ సహాయకుడు, సహకారిగా అల్లాహ్‌యే చాలు (45) యూదులలోని కొందరు గ్రంథంలోని కొన్ని వాక్యాల్ని వాటి సమయం, సందర్భాలను మార్చివేస్తారు. తమ నాలుకలను మెలి త్రిప్పి, ధర్మాన్ని ఎత్తి పొడుస్తూ అంటారు. సమినా మరియు అసయ్‌నా మరియు అస్మ - అగైర ముస్మ- మరియు రాయినా అని. దానికి బదులు వారు సమీ-నా వ అత-నా మరియు ముస్మ-నా అస్అ మరియు ఉన్‌జుర్‌నా అని అంటే అది వారికి ఉత్తమం, చాలా సరయినది. కాని అల్లాహ్

اَلَمْ تَرَ اِلَى الَّذِيْنَ اُوْتُوْا نَصِيْبًا مِّنَ الْكِتٰبِ
يَشْتَرُوْنَ الضَّلٰلَةَ وَيُرِيْدُوْنَ اَنْ تَضِلُّوا السَّبِيْلَ ۝
وَاللّٰهُ اَعْلَمُ بِاَعْدَآئِكُمْ ۚ وَكَفٰى بِاللّٰهِ وَلِيًّا ۙ وَّكَفٰى
بِاللّٰهِ نَصِيْرًا ۝ مِنَ الَّذِيْنَ هَادُوْا يُحَرِّفُوْنَ
الْكَلِمَ عَنْ مَّوَاضِعِهٖ وَيَقُوْلُوْنَ سَمِعْنَا وَعَصَيْنَا
وَاسْمَعْ غَيْرَ مُسْمَعٍ وَّرَاعِنَا لَيًّا بِاَلْسِنَتِهِمْ وَطَعْنًا
فِى الدِّيْنِ ۚ وَلَوْ اَنَّهُمْ قَالُوْا سَمِعْنَا وَاَطَعْنَا
وَاسْمَعْ وَانْظُرْنَا لَكَانَ خَيْرًا لَّهُمْ وَاَقْوَمَ ۙ وَ
لٰكِنْ لَّعَنَهُمُ اللّٰهُ بِكُفْرِهِمْ فَلَا يُؤْمِنُوْنَ اِلَّا قَلِيْلًا ۝
يٰٓاَيُّهَا الَّذِيْنَ اُوْتُوا الْكِتٰبَ اٰمِنُوْا بِمَا نَزَّلْنَا
مُصَدِّقًا لِّمَا مَعَكُمْ مِّنْ قَبْلِ اَنْ نَّطْمِسَ
وُجُوْهًا فَنَرُدَّهَا عَلٰٓى اَدْبَارِهَآ اَوْ نَلْعَنَهُمْ كَمَا

అంయితే వారి తిరస్కారం కారణంగా వారిని శపించాడు. వారిలో కొందరు తప్ప విశ్వసించేవారు లేరు. (46) గ్రంథం కల ప్రజలారా ! మేము అవతరింపజేసిన దానిని (ఖుర్‌ఆన్) విశ్వసించండి. ఈ గ్రంథం, మీ దగ్గర వున్న గ్రంథాన్ని ధృవీకరిస్తుంది. మేము మీ ముఖాలను వికృతం చేసి మీ వీపుల వైపు త్రిప్పకముందే, లేక శనివారం వాళ్ళపై వేయబడిన అభిశాపం వేయకముందే విశ్వసించండి. అల్లాహ్ ఆదేశం తప్పక విధించబడుతుంది. (47) నిస్సందేహంగా అల్లాహ్ షిర్క్ (బహు దైవారాధన) ను ఎన్నటికీ క్షమించడు. దానిని తప్ప దేన్నయినా ఆయన క్షమించి వేస్తాడు. అల్లాహ్‌తో పాటు మరొకరిని సాటి కల్పించినవాడు. అపవాదు వేశాడు, పెద్దపాపం చేశాడు. (48) తమ ఆత్మ పవిత్రతను గురించి ప్రగల్భాలు పలికే వారి స్థితిని మీరు గమనించలేదా ? వాస్తవానికి తాను కోరినవారిని పవిత్రం చేసేవాడు అల్లాహ్‌యే. వార్పై ఏ మాత్రం జులుం చేయబడదు. (49) స్వయంగా కల్పించుకున్న అసత్యాన్ని వీళ్ళు అల్లాహ్ పై ఎలా ఆపాదిస్తారో చూడండి. వారు పాపులు అనడానికి ఈ పాపమే చాలు, (50) గ్రంథాన్ని గురించిన జ్ఞానం కొంతభాగం ఇవ్వబడిన వారు జిబ్త్ మరియు తాగూత్‌ను విశ్వసిస్తూ కాఫిర్ల గురించి ఈ విశ్వాసుల కన్నా వీరే బాగా హితబోధను గ్రహించారని చెప్పే వారిని మీరు గమనించారా ? (51) అల్లాహ్ శపించింది వీరినే. అల్లాహ్ శపించిన వారికి సహాయకులు ఎవరూ లేకపోవడం మీరు గ్రహిస్తారు. (52) లేక వారికి అధికారంలో ఏమయినా భాగం ఉన్నదా ? ఒక వేళ ఇదే నిజమయితే వారు ప్రజలకు చిల్లి గవ్వ కూడా ఇవ్వరు. (53) లేక వీరు అల్లాహ్ తన కారుణ్యంతో ఏమయినా ఇచ్చి వున్న కారణంగానే ఇతరులపై అసూయ పడతారు. కనుక మేమయితే ఇబ్రాహీం (అ) సంతతి వారికి గ్రంథాన్ని, వివేకాన్ని ఇచ్చాము. ఇంకా, చాలా పెద్ద రాజ్యాన్ని కూడా ఇచ్చి వున్నాము. (54) మరికొందరు విముఖులయ్యారు.

لَعَنَّا أَصْحَٰبَ ٱلسَّبْتِ ۚ وَكَانَ أَمْرُ ٱللَّهِ مَفْعُولًا ﴿٤٧﴾
إِنَّ ٱللَّهَ لَا يَغْفِرُ أَن يُشْرَكَ بِهِۦ وَيَغْفِرُ مَا دُونَ
ذَٰلِكَ لِمَن يَشَآءُ ۚ وَمَن يُشْرِكْ بِٱللَّهِ فَقَدِ ٱفْتَرَىٰٓ
إِثْمًا عَظِيمًا ﴿٤٨﴾ أَلَمْ تَرَ إِلَى ٱلَّذِينَ يُزَكُّونَ أَنفُسَهُم ۚ
بَلِ ٱللَّهُ يُزَكِّى مَن يَشَآءُ وَلَا يُظْلَمُونَ فَتِيلًا ﴿٤٩﴾
ٱنظُرْ كَيْفَ يَفْتَرُونَ عَلَى ٱللَّهِ ٱلْكَذِبَ ۖ وَكَفَىٰ
بِهِۦٓ إِثْمًا مُّبِينًا ﴿٥٠﴾ أَلَمْ تَرَ إِلَى ٱلَّذِينَ أُوتُوا۟
نَصِيبًا مِّنَ ٱلْكِتَٰبِ يُؤْمِنُونَ بِٱلْجِبْتِ وَٱلطَّٰغُوتِ
وَيَقُولُونَ لِلَّذِينَ كَفَرُوا۟ هَٰٓؤُلَآءِ أَهْدَىٰ مِنَ
ٱلَّذِينَ ءَامَنُوا۟ سَبِيلًا ﴿٥١﴾ أُو۟لَٰٓئِكَ ٱلَّذِينَ لَعَنَهُمُ
ٱللَّهُ ۖ وَمَن يَلْعَنِ ٱللَّهُ فَلَن تَجِدَ لَهُۥ نَصِيرًا ﴿٥٢﴾
أَمْ لَهُمْ نَصِيبٌ مِّنَ ٱلْمُلْكِ فَإِذًا لَّا يُؤْتُونَ
ٱلنَّاسَ نَقِيرًا ﴿٥٣﴾ أَمْ يَحْسُدُونَ ٱلنَّاسَ عَلَىٰ
مَآ ءَاتَىٰهُمُ ٱللَّهُ مِن فَضْلِهِۦ ۖ فَقَدْ ءَاتَيْنَآ ءَالَ
إِبْرَٰهِيمَ ٱلْكِتَٰبَ وَٱلْحِكْمَةَ وَءَاتَيْنَٰهُم مُّلْكًا عَظِيمًا ﴿٥٤﴾
فَمِنْهُم مَّنْ ءَامَنَ بِهِۦ وَمِنْهُم مَّن صَدَّ عَنْهُ ۚ
وَكَفَىٰ بِجَهَنَّمَ سَعِيرًا ﴿٥٥﴾ إِنَّ ٱلَّذِينَ كَفَرُوا۟ بِـَٔايَٰتِنَا
سَوْفَ نُصْلِيهِمْ نَارًا كُلَّمَا نَضِجَتْ جُلُودُهُم
بَدَّلْنَٰهُمْ جُلُودًا غَيْرَهَا لِيَذُوقُوا۟ ٱلْعَذَابَ ۗ إِنَّ
ٱللَّهَ كَانَ عَزِيزًا حَكِيمًا ﴿٥٦﴾ وَٱلَّذِينَ ءَامَنُوا۟ وَعَمِلُوا۟
ٱلصَّٰلِحَٰتِ سَنُدْخِلُهُمْ جَنَّٰتٍ تَجْرِى مِن تَحْتِهَا
ٱلْأَنْهَٰرُ خَٰلِدِينَ فِيهَآ أَبَدًا ۖ لَّهُمْ فِيهَآ أَزْوَٰجٌ
مُّطَهَّرَةٌ ۖ وَنُدْخِلُهُمْ ظِلًّا ظَلِيلًا ﴿٥٧﴾

ఇలా దూరంగా వున్నవారికి భగ భగ మండే నరకమే చాలు. (55) మా వాక్యాలను తిరస్కరించిన వారిని కచ్చితంగా మేము నరకానికి చేరుస్తాము. వారి శరీరాల నుండి చర్మం కరిగిపోయినప్పుడల్లా వీరు శిక్షను రుచి చూస్తూ వుండాలని మేము మరో చర్మాన్ని మారుస్తుంటాము. అల్లాహ్ ప్రచండుడు మరియు వివేకం గలవాడు. (56) ఇంకా విశ్వసించి, సత్కార్యాలు చేసినవారిని మేము అతి త్వరలో కాలువలు ప్రవహిస్తూ వుంటే తోటలలో ప్రవేశింపచేస్తాము. వారు శాశ్వతంగా వాటిల్లో వుంటారు. అక్కడ వారి కోసం పవిత్రవంతులయిన భార్యలు వుంటారు. వారిని దట్టమయిన నీడలలో ప్రవేశింపచేస్తాము. (57)

**ఆయత్‌ల అనుబంధం**

ఇంతకు పూర్వపు ఆయత్‌లలో కాఫిర్లకు పరలోకంలో బాధాకరమయిన శిక్ష లభిస్తుందనీ, వారు మట్టిలో కలసి మట్టి అయిపోవాలని, భూమిలో పాతి వేయబడాలని, ఏదో ఒక విధంగా శిక్షను తప్పించుకోగోరుతారనీ వివరించడం జరిగింది.

ఇప్పుడు ఈ ఆయత్‌లలో యూదుల గురించి ప్రస్తావించబడుతోంది. పరలోకంలో వారికీ బాధాకరమయిన శిక్ష వుంటుంది. ఎందుకంటే హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం అల్లాహ్ యొక్క నిజ ప్రవక్త అనీ, ఇస్లాం ధర్మం, సత్య ధర్మం అనీ వీరు ఎరుగుదురు.

తౌరాత్ గ్రంథంలో దైవప్రవక్త (సల్లం) గురించి భవిష్యవాణులు, వివరణలూ వున్నాయి. కాని వీరు దైవ ప్రవక్త (సల్లం) గురించిన చిహ్నాలను దాచి వేశారు. తామూ దారి తప్పారు. ఇతరులనూ దారి తప్పించారు.

**44 వ ఆయత్ వివరణ :**

నమాజ్ గురించిన ప్రస్తావన తర్వాత సంభాషణా సరళి గ్రంథం కల ప్రజల వైపు మళ్ళించబడింది. అల్లాహ్ మీ శ్రేయో గౌరవాల కోసం షరీయత్ ఆదేశాలను అవతరింపచేసినట్లే మీకు పూర్వం యూదులూ నస్రానీల కోసం కూడా అవతరింపచేశాడు. కాని వారు హితబోధ పొందే మార్గం నుండి వెనుదిరగటం మీరు చూస్తూ వున్నారు. కనుక వారి పరిస్థితిని చూసి గుణపాఠం గ్రహించి చిత్తశుద్ధితో సదాశయంతో దైవాదేశాలను అనుసరించాలి అన్న వాస్తవం దైవ ధర్మ అవలంబీకులకు తేటతెల్లం చేయబడుతూ వుంది. (తర్జుమానుల్ ఖుర్ఆన్, (అబుల్‌కలాం ఆజాద్), (5వ భాగం, సూరయెనిసా సంపుటి 2)

45, 46 వ ఆయత్‌లలో అల్లాహ్ ముస్లింల శత్రువుల్ని బాగా ఎరుగునని, ఆయన ముస్లింలకు మిత్రుడూ సహాయకుడు అని అల్లాహ్ సెలవిచ్చాడు. కనుకనే వారి శత్రువుల గురించి ముందుగా తెలియజేస్తున్నాడు. యూదులు దైవ గ్రంధాన్ని (తౌరాత్) ప్రజలను మార్గభ్రష్టులుగా చెయ్యడానికి మార్చివేసేవారు. దైవ ప్రవక్త (సల్లం) పట్ల తిరస్కారంతో విరోధంతో మేము నీ మాట విన్నాం, నీకు అవిధేయత చూపాం అనేవారు. ఇంకా నీవు మా మాట వినకపోయేలా ''దైవం చేయుగాక ! ఇంకా వాళ్ళు రాయినా అంటారు దాని '' శాబ్దిక అర్థం. ''మమ్మల్ని దృష్టిలో పెట్టుకోండి'' అని. అయితే వారు తమ నాలుకలు మెలిపెట్టి ఉచ్ఛరిస్తారు. అటువంటప్పుడు దాని అర్థం మారి ''పశువుల కాపరి లేక మూర్ఖుడు'' అయి పోతుంది. అల్లాహ్ ఈ యూదుల అధర్మ స్వభావాన్ని ఉటంకిస్తూ హితవు పలికాడు. వారు గనక ''మేము నీ మాట విన్నాం. విధేయత చూపాం'' అని చెప్పి వుంటే ఇంకా ''నీవు మా మాట విను, మమ్మల్ని దృష్టిలో పెట్టుకో'' అని చెప్పివుంటే వారి కోసం అది మేలు అయ్యేది.

కాని అల్లాహ్ వారి తిరస్కారం కారణంగా వారిని శపించాడు. కనుక వారు కేవలం పేరుకు మాత్రం విశ్వసించేవారు. (తయస్సురుర్రహ్మాన్ లి బయానుల్ ఖుర్ఆన్ మొదటి సంపుటి) (5 వ భాగం, సూరయె నిసా)

**ఆయత్ 47**

ముఖం శరీరంలోని ఉత్తమ భాగం అల్లాహ్ ఇచ్చిన వరం యొక్క ప్రత్యేక దృష్టాంతం. ఈ వరం మనిషిని తన ప్రభువు, ఉపకారి విలువనెరిగి కృతజ్ఞుడు కావాలని కోరుతుంది. కాని తిరస్కార వైఖరిని అవలంబించే వారు అల్లాహ్ ప్రసాదించిన ఈ గొప్పవరాన్ని అగౌరవపరుస్తున్నారు. కళ్ళుండీ వారు సత్యాన్ని చూడటానికి అంధులై పోతున్నారు. నోటిలో నాలుక ఉండీ సత్యం పలకడానికి మూగవారయిపోతున్నారు. తమ దృష్టిని, చూసే శక్తినీ, వినే శక్తినీ తప్పుగా వ్యతిరేకంగా ఉపయోగిస్తున్నారు.

కాబట్టి వారు తమ ముఖాలను వికృతం చేయబడటానికి వెనక్కి తిప్పి వేయబడటానికి అర్హులు కావడం సబబే. కనుక అంతిమ దినాన వారు ఈ బాధాకర శిక్షకు గురి కావలసి వుంటుంది. మనిషి గనక జాగరూకతతో మెలగినట్లయితే వారిని కుదిపి వేయడానికి ఈ కఠిన శాపం చాలు. ప్రసిద్ధ యూదుడు హజ్రత్ కఅబ్ అహ్బార్ (రజి) ఈ ఆయత్‌ను విని ఇస్లాం స్వీకరించారు.

**48వ ఆయత్**

షిర్క్ అంటే అల్లాహ్ ఉనికిలో, ఆయన గుణగణాల్లో ఎవరినీ షరీకు చేయరాదు. (సాటి కల్పించరాదు) సూర్యుడయినా, నక్షత్రాలయినా, నాగులయినా అగ్ని అయినా, విగ్రహాలయినా, లేక మానవులయినా దైవదూతలయినా లేక జిన్నులయినా వలీ అయినా లేక ప్రవక్త అయినా భౌతిక వస్తువులయినా లేక ఆధ్యాత్మిక వస్తువులయినా స్త్రీ దేవతలయినా, పురుష దేవతలయినా సరే. (ఎవరినీ షరీకు చేయరాదు)

అల్లాహ్ ఉనికిలో ఆయనకు సాటి కల్పించటం అనే దానికి ఒక ఉదాహరణ క్రైస్తవంలో కనబడుతుంది. వారు ఒక లోకం ముగ్గురు దైవాలని భావిస్తారు. తండ్రి, కుమారుడు, పవిత్రాత్మ, ఇంకా భారతదేశంలోని ఒక పెద్ద మత వర్గానికి చెందిన విశ్వాసం రెండవ ఉదాహరణ. దాని ప్రకారం సృష్టికర్త మరియు ప్రాణులలో వ్యత్యాసం లేదు. సర్వం ఉనికి ఒక్కటే అని భావిస్తుంది. అంటే దాని దృష్టిలో అల్లాహ్‌యే సర్వస్వం. మానవులు ఆయనలోని భాగమే. సృష్టికర్త మరియు ప్రాణులలో భేదం ఏమీ చూపడు. ఈ సిద్ధాంతాన్ని ఉనికిలో ఏకత్వం అంటారు. అల్లాహ్ గుణగణాల్లో షిర్క్ కి ఉదాహరణ ఇది. దైవిక ఏర్పాట్లలో ఆయన సార్వభౌమాధిపత్యంలో (Sovernity) ఇతరులు కూడా భాగస్వాములు ఉన్నారు. ఉదాహరణకు వర్షానికి దేవత ఒకరైతే గాలి దేవుడు మరొకరు. రోగాలకు ఒక దేవి అయితే సంపదకు మరొకరు. ఇదే విధంగా ఔలియా మరియు పెద్దల విషయంలోనూ అంతే. ఆయన గౌస్ అనీ, ముష్కిల్ కుషా (కష్టాలను కడతేర్చేవాడు) అనీ, మానవుల కోర్కెలు తీరుస్తారనే విశ్వాసం, వాస్తవానికి ఈ గుణం అల్లాహ్‌కు చెందినది. ఆయనే ప్రభువు, కోర్కెలు తీర్చేవాడు అని ఇతరుల్ని సాటిగా నిలబెట్టడం. అల్లాహ్ యొక్క మహోన్నత గుణం, ఆరాధనకు ఆయనే అర్హుడు. దాసులు ఆయనకే దాస్యం చేయడం ఆయన హక్కు. ఇందులో మానవుడు దైవేతరులను కూడా ఆరాధనకు అర్హులుగా భావించటం లేక ఎవరయినా దేవి, దేవతలను, విగ్రహాలను, సూర్యుడు వగైరాలను పూజించడం, లేదా ఔలియా, ప్రవక్తల ఆరాధన ఆరంభించడం ఇవన్నీ షిర్క్ యొక్క రూపాలు. అంతేకాక అల్లాహ్ తప్ప ఇతరుల్ని సంపూర్తిగా ఆరాధనకు అర్హులుగా భావించడం లేక ఎవరికోసం అయినా షరీయత్ ఆదేశాలలో సవరణలు చేసే హక్కును

అంగీకరించడం, అల్లాహ్ ఆదేశాలూ సూత్రాలను ప్రక్కన బెట్టి అన్ని రకాల చట్టాలను చేయడం గురించి మెజారిటీ ప్రజలకు అధికారం వుందన్న వాదనను సమర్థించడం బహిరంగమూ స్పష్టమూ అయిన షిర్క్.

షిర్క్ (దైవానికి సాటి కల్పించడం) అనేది అల్లాహ్ మానవుడ్ని పుట్టించిన స్వభావానికి విరుద్ధమయిన విషయం. ఇది నేరుగా ఆయనకు వ్యతిరేకంగా తిరుగుబాటు, ద్రోహం అవుతుంది. అందుచేత షిర్క్‌ను అతి పెద్ద నేరంగా, క్షమార్హం కాని పాపంగా ఖరారు చేయబడింది.

ఇక్కడ మరో విషయం కూడా గ్రహించాలి. షిర్క్ కు సంబంధించిన ఆదేశంలో తిరస్కారం (కుఫ్ర్) మరియు నాస్తికత్వం కూడా చేరి వున్నాయి. అంటే అల్లాహ్ పట్ల తిరుగుబాటు, ద్రోహం అన్నదే దీని అర్థం.

అల్లాహ్‌ను వ్యతిరేకించి మనిషి తనను తాను ఇంకా ఇతర మానవుల్ని అల్లాహ్ స్థానంలో కూర్చోబెడుతున్నాడన్న మాట. ఈ విధంగా అతడు తప్పనిసరిగా షిర్క్‌కు పాల్పడుతున్నాడన్నది సుస్పష్టం.

ఉన్న తేడా అల్లా షిర్క్ మత సంబంధ రూపంలో వస్తుంది, నాస్తికత్వం ధర్మరాహిత్య రూపంలో వస్తుంది. ఈ అయత్ నేపథ్యంలో యూదులు అల్లాహ్‌ను అంగీకరిస్తూనే షిర్క్ కు పాల్పడుతున్నారు. కనుక షిర్క్ క్షమార్హం కాని నేరంగా ఇక్కడ స్పష్టం చేయబడుతూంది.

అంటే షిర్క్ కంటే తక్కువ స్థాయి పాపాలు క్షమించబడే అవకాశం వుంది. కాని మనిషి గనక షిర్క్‌కు కట్టుబడి వుండి, తౌబా (పశ్చాత్తాప ప్రకటన) చేయకపోయి అదే స్థితిలో వుండగా అతనికి మరణం సంభవిస్తే, అతడి పాపం విషయంలో అతడు ఎంత మాత్రం క్షమించబడడు అన్నది దైవ నిర్ణయం. ఖుర్ఆన్ ఆయత్ ద్వారా తెలుస్తోంది. అల్లాహ్‌తో సాటి కల్పించిన వానిపై స్వర్గం హరామ్ (నిషేధం) చేసేశాడు. (మాయిద 5-72) నిస్సందేహంగా షిర్క్. బహుపెద్ద పాపం ( 13-31).

అంటే షిర్క్ మరియు విగ్రహారాధనను మామూలు పాపాలుగా భావించకండి. వాస్తవంగా ఇవి గొప్ప పాపాలు. అంతిమ దినం నాడు ముష్రికులు (బహుదైవారాధకుల, విగ్రహారాధకులు, సమాధులను పూజించే) వారికి వ్యతిరేకంగా తిరుగుబాటు నేరంపై విచారణ జరుగుతుంది. కారుణ్యమూర్తి (సల్లం), సెలవిచ్చారు. ''అన్ని పాపాల కన్నా పెద్ద పాపం ఏదో చెప్పమంటారా ? అల్లాహ్‌కు సాటి కల్పించడం. మరొక ఆదేశంలో తల్లిదండ్రుల పట్ల అవిధేయత.''

## 49 వ ఆయత్

యూదులు తాము పెద్ద వర్గం వారమన్న అహంభావం ప్రదర్శించడం వారి మార్గభ్రష్టత కారణమయ్యింది. వారు విశ్వాసం, ఆచరణలకు దూరం అయ్యారు. అయినా తాము గ్రంథం కలవారమని, బనీ ఇస్రాయీల్ అనేవారు వారమన్న గర్వంతో వారు ''మేము దైవానికి ప్రియమైన జాతి వాళ్ళం. పరలోకంలో మోక్షం మా కోసం రాసి పెట్టబడి వుంది ''. ఎప్పుడయినా ఏదయినా ఒక జాతి ధర్మానికి సంబంధించిన నిజ విశ్వాసానికీ , ఆచరణకూ దూరం అయినప్పుడు ఇలాగే అధర్మంలో అహంకారానికి లోనవుతుంది.

ఒక సమాజంలో ధర్మానుసరణకు బదులు గ్రూపిజం ముఠాలుకట్టడం మొగ్గ తొడిగినప్పుడు ధర్మం. అధర్మాల విచక్షణ అంతరిస్తుంది. ఏ విధంగానయినా తన మాట నెగ్గించుకోవాలనుకుంటుంది. వ్యతిరేకుల వర్గాన్ని

భంగపర్చాలని చూస్తుంది. ఇలా చేయడంలో స్వయంగా ఆ వర్గం సిద్ధాంతాలకు విశ్వాసాలకు వ్యతిరేకంగా నడవవలసి వస్తే, ఎటువంటి సంకోచం లేకుండా అధర్మంగా ప్రవర్తిస్తుంది.

మదీనాయూదుల పరిస్థితి ఇంతే. వారు హమేషా విగ్రహారాధనకు వ్యతిరేకులుగా వుండేవారు. విగ్రహారాధకుల్ని హేళన చేస్తూ అవమానపరుస్తుండేవారు. కాని ఇప్పుడు ముస్లింల పట్ల గల వ్యతిరేకత కారణంగా విగ్రహారాధకుల్ని మెచ్చుకుంటూ,'' ఈ ముస్లింలకు బహుదైవారాధకుల విధానమే ఎక్కువ పుణ్యప్రదం'' అని చెప్పేవారు. (తర్జుమానుల్ ఖుర్ఆన్, అబుల్‌కలామ్ ఆజాద్).

---

## 58–70 ఆయతులు

(ముస్లింలారా !) నిస్సందేహంగా అల్లాహ్ మిమ్మల్ని ఆదేశిస్తున్నాడు. మీరు అమానతుల (అప్పగింతల) కు హక్కుదారులకు అప్పగింతల్ని చెల్లించండి. ప్రజలలో తీర్పు చెప్పవలసి వచ్చినపుడు న్యాయంగా తీర్పు ఇవ్వండి. నిస్సందేహంగా అల్లాహ్ చక్కని హితబోధనిస్తున్నాడు. ఆయన అన్నీ వినేవాడు మరియు చూసేవాడు. (58) విశ్వాసులారా ! అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకూ విధేయత చూపండి. ఇంకా మీలోని పరిపాలకులకు విధేయత చూపండి. ఏదయినా విషయం గురించి మీ మధ్య తగవు ఏదయినా వచ్చినపుడు, మీరు గనక అల్లాహ్‌నూ, అంతిమ దినాన్ని విశ్వసిస్తున్నట్లయితే ఆ తగవును అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తకు నివేదించండి. ఇదే ఉత్తమం. పరిణామం రీత్యా కూడా ఇదే మంచిది. (59) ఓ ప్రవక్తా ! మీ పై అవతరించబడిన దానినీ విశ్వసిస్తున్నాం, మీకు పూర్వం అవతరింపచేయబడిన దానినీ విశ్వసిస్తున్నాం అని కేవలం ప్రకటించే వాళ్ళు, తమ వివాదాన్ని తాగూత్ (అధర్మం) వైపుకు తీసుకువెళ్ళాలని, భావిస్తున్నవారిని చూడలేదా ? వాస్తవానికి తాగూత్ తీర్పును ''అంగీకరించవద్దని వారిని ఆదేశించడం జరిగింది. వారిని భ్రష్టు పట్టించి ధర్మానికి బహుదూరంగా తీసుకుపోవాలని షైతాను వాంఛిస్తున్నాడు. (60) వారిని అల్లాహ్ అవతరింపచేసిన దాని వైపుకు రమ్మని, ప్రవక్త వైపుకు రమ్మని వారికి చెప్పబడినప్పుడు వారు, మీ వైపుకు

إِنَّ اللّٰهَ
يَأْمُرُكُمْ أَنْ تُؤَدُّوا الْأَمٰنٰتِ إِلٰٓى أَهْلِهَا ۙ وَإِذَا
حَكَمْتُمْ بَيْنَ النَّاسِ أَنْ تَحْكُمُوا بِالْعَدْلِ ۚ إِنَّ
اللّٰهَ نِعِمَّا يَعِظُكُمْ بِهٖ ۗ إِنَّ اللّٰهَ كَانَ سَمِيعًا
بَصِيرًا ﴿٥٨﴾ يٰٓأَيُّهَا الَّذِينَ اٰمَنُوٓا أَطِيعُوا اللّٰهَ وَ
أَطِيعُوا الرَّسُولَ وَأُولِي الْأَمْرِ مِنْكُمْ ۚ فَإِنْ
تَنٰزَعْتُمْ فِي شَيْءٍ فَرُدُّوهُ إِلَى اللّٰهِ وَالرَّسُولِ
إِنْ كُنْتُمْ تُؤْمِنُونَ بِاللّٰهِ وَالْيَوْمِ الْاٰخِرِ ۚ ذٰلِكَ
خَيْرٌ وَأَحْسَنُ تَأْوِيلًا ﴿٥٩﴾ أَلَمْ تَرَ إِلَى الَّذِينَ
يَزْعُمُونَ أَنَّهُمْ اٰمَنُوا بِمَآ أُنْزِلَ إِلَيْكَ وَمَآ أُنْزِلَ
مِنْ قَبْلِكَ يُرِيدُونَ أَنْ يَتَحَاكَمُوٓا إِلَى الطَّاغُوتِ
وَقَدْ أُمِرُوٓا أَنْ يَكْفُرُوا بِهٖ ۚ وَيُرِيدُ الشَّيْطٰنُ
أَنْ يُضِلَّهُمْ ضَلٰلًا بَعِيدًا ﴿٦٠﴾ وَإِذَا قِيلَ لَهُمْ
تَعَالَوْا إِلٰى مَآ أَنْزَلَ اللّٰهُ وَإِلَى الرَّسُولِ رَأَيْتَ
الْمُنٰفِقِينَ يَصُدُّونَ عَنْكَ صُدُودًا ﴿٦١﴾ فَكَيْفَ إِذَآ
أَصَابَتْهُمْ مُصِيبَةٌ بِمَا قَدَّمَتْ أَيْدِيهِمْ ثُمَّ
جَآءُوكَ يَحْلِفُونَ ۖ بِاللّٰهِ إِنْ أَرَدْنَآ إِلَّآ إِحْسَانًا
وَتَوْفِيقًا ﴿٦٢﴾ أُولٰٓئِكَ الَّذِينَ يَعْلَمُ اللّٰهُ مَا فِي قُلُوبِهِمْ
فَأَعْرِضْ عَنْهُمْ وَعِظْهُمْ وَقُلْ لَهُمْ فِيٓ أَنْفُسِهِمْ قَوْلًا
بَلِيغًا ﴿٦٣﴾ وَمَآ أَرْسَلْنَا مِنْ رَسُولٍ إِلَّا لِيُطَاعَ
بِإِذْنِ اللّٰهِ ۚ وَلَوْ أَنَّهُمْ إِذْ ظَلَمُوٓا أَنْفُسَهُمْ جَآءُوكَ

فَاسْتَغْفَرُوا اللّٰهَ وَاسْتَغْفَرَ لَهُمُ الرَّسُوْلُ لَوَجَدُوا
اللّٰهَ تَوَّابًا رَّحِيْمًا ۝ فَلَا وَرَبِّكَ لَا يُؤْمِنُوْنَ
حَتّٰى يُحَكِّمُوْكَ فِيْمَا شَجَرَ بَيْنَهُمْ ثُمَّ لَا يَجِدُوْا فِيْٓ
اَنْفُسِهِمْ حَرَجًا مِّمَّا قَضَيْتَ وَيُسَلِّمُوْا تَسْلِيْمًا ۝ وَلَوْ
اَنَّا كَتَبْنَا عَلَيْهِمْ اَنِ اقْتُلُوْٓا اَنْفُسَكُمْ اَوِ اخْرُجُوْا
مِنْ دِيَارِكُمْ مَّا فَعَلُوْهُ اِلَّا قَلِيْلٌ مِّنْهُمْ ؕ وَلَوْ
اَنَّهُمْ فَعَلُوْا مَا يُوْعَظُوْنَ بِهٖ لَكَانَ خَيْرًا لَّهُمْ وَاَشَدَّ
تَثْبِيْتًا ۝ وَّاِذًا لَّاٰتَيْنٰهُمْ مِّنْ لَّدُنَّآ اَجْرًا عَظِيْمًا ۝
وَّلَهَدَيْنٰهُمْ صِرَاطًا مُّسْتَقِيْمًا ۝ وَمَنْ يُّطِعِ اللّٰهَ
وَالرَّسُوْلَ فَاُولٰٓئِكَ مَعَ الَّذِيْنَ اَنْعَمَ اللّٰهُ عَلَيْهِمْ
مِّنَ النَّبِيّٖنَ وَالصِّدِّيْقِيْنَ وَالشُّهَدَآءِ وَالصّٰلِحِيْنَ ۚ
وَحَسُنَ اُولٰٓئِكَ رَفِيْقًا ۝ ذٰلِكَ الْفَضْلُ مِنَ اللّٰهِ ؕ
وَكَفٰى بِاللّٰهِ عَلِيْمًا ۝

రావడానికి ఇష్టపడని కపటుల (మునాఫిక్‌ల) వైపు చూస్తారు. (61) వారి కర్మల ప్రతిఫలంగా వారిపై ఆపదలు విరుచుకుపడినప్పుడు వారికి ఏ గతి పడుతుంది ? వారు నీ దగ్గరకు ప్రమాణాలు చేస్తూ వస్తారు. దైవసాక్షి / మా ఉద్దేశ్యం అయితే మేలు మరియు పరస్పర అనుకూలత (సయోధ్య) తప్ప మరేమీ కాదు అంటారు. (62) ఇటువంటి వారి హృదయాలలో ఏమి ఉన్నదో అల్లాహ్‌కు బాగా తెలుసు. కనుక మీకు వారి పట్ల విముఖత చూపండి. వారికి ఉపదేశించండి. వారి మనస్సులలో వున్నది తుడుచుకు పొయ్యేలా సమయోచితంగా మాట్లాడండి. (63) మేము ఏ ప్రవక్తను పంపినా మీరు అల్లాహ్ ఆదేశం ప్రకారం ఆయనకు విధేయత చూపాలనే పంపాము. ఒక వేళ వారు తమ పై జులుం చేసుకుని, మీ దగ్గరకు వచ్చి అల్లాహ్‌ను మన్నింపు కోరితే, ప్రవక్త కూడా వారి కోసం మన్నింపు కోరితే, నిస్సందేహంగా వారు అల్లాహ్‌ను తౌబా స్వీకరించేవానిగా, కరుణించే వానిగా కనుగొంటారు. (64) మీ ప్రభువు సాక్షి ! తమ వివాదాలలో మిమ్మల్ని నిర్ణేతగా అంగీకరించనంత వరకూ ఇంకా మీరు ఇచ్చిన తీర్పు గురించి తమ హృదయాలలో ఏ మాత్రం సంకోచం లేక ఆ తీర్పును పూర్తిగా శిరసావహించనంత వరకూ వీరు విశ్వాసులు కాజాలరు. (65) వారు తమను తాము వధించుకోవడం లేక తమ యిళ్ళ నుండి వెడలిపోవడం వారిపై వాజిబ్ (తప్పనిసరి) చేసినట్లయితే కొందరు తప్ప వారిలో ఎవరూ ఇలా చేయరు. వారు తమకు ఉపదేశించిన దాని ప్రకారమే చేస్తే. అది వారి కోసం ఉత్తమం మరియు మరింత నిలకడకు కారణభూతం అవుతుంది. (66) అటువంటి పక్షంలో మేము వారికి మా వద్ద నుండి గొప్ప ప్రతిఫలాన్ని ఇస్తాము. (67) ఇంకా వారికి సన్మార్గం పైన నడిచే హితవు నిచ్చి వుంచుతాము. (68) అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తకు విధేయత చూపిన వారు, అల్లాహ్ అనుగ్రహానికి గురి అయిన వారితో వుంటారు. అంటే సిద్దీఖులు (సత్యవంతులు) షహీదులు (అమరగతి పొందిన వారు) మరియు సత్పురుషుల వెంట వుంటారు. ఇంకా సహచరులు అయిన కారణంగా వీరు ఎంత మంచివారు ! (69) ఇటువంటి కారుణ్యం అల్లాహ్ తరపు నుండి మాత్రమే లభిస్తుంది. అల్లాహ్ అన్నీ తెలిసినవాడు. ఇది చాలు (70)

<u>ఆయతుల సంబంధం :</u> గడచిన ఆయతులలో యూదులకు పరలోకంలో బాధాకరమయిన శిక్ష వుందనీ, వీరు అల్లాహ్ మరియు ప్రవక్తకు అవిధేయులు అనీ విశ్వాసుల పట్ల ఈర్ష్యా సూయలు కలిగి వుండేవారనీ వివరించబడింది. ఈ ఆయతులలో ముస్లింలకు వారు యూదుల పోకడను ఎంత మాత్రం అనుసరించకూడదనీ, అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకు విధేయత చూపి నడుచుకోవడంలోనే ముస్లింల సఫలత ఉందనీ దైవ ప్రవక్త ఆదేశాలను పాటించాలనీ, అప్పగింతలో లోటు చేయకూడదనీ, న్యాయం పాటించాలనీ ఉపదేశించబడుతోంది.

**58-70 ఆయత్‌ల వివరణ !**

అమానతు (అప్పగింత) లను గట్టిగా పరిరక్షించాలని, వాటిని చెల్లించడంలో ఏ మాత్రం లోపం కలుగనీయరాదనీ అల్లాహ్ ముస్లింలకు తాకీదు చేస్తున్నాడు. అబూదావూద్, తిర్మిజీ దారమీ వగైరాలలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఇలా సెలవిచ్చినట్లుగా ఉల్లేఖించబడింది. అప్పగింత గలవాళ్ళ అప్పగింతలు చెల్లించండి. అప్పగింతలలో లోటు చేసిన వారి పట్ల లోటు చేయకండి.''

హాఫిజ్ ఇబ్నెకసీర్ 'వ్రాస్తున్నారు'' అమానత్'' అంటే అన్ని రకాల అప్పగింతలూ ఇందులో చేరి వున్నాయి. అవి అల్లాహ్ హక్కులయినా, అంటే నమాజ్, జకాత్ మరియు రోజావగైరాలు అయినా లేక దాసుల పరస్పర హక్కులయినా సరే ఇహలోకంలో వాటిని చెల్లించనివాడు, ముస్లిం,అహ్మద్‌లలోని ఒక ఉల్లేఖనం, ప్రామాణిక హదీసు ప్రకారం, అతడు వాటిని అంతిమ దినం నాడు చెల్లిస్తాడు. కొమ్ములు లేని మేకకు పరిహారంగా కొమ్ములు ఉన్న మేకను చెల్లించాల్సి వస్తుంది.

చాలా మంది వ్యాఖ్యానకర్తలు ఈ ఆయత్ ఉస్మాన్‌బిన్ అబీ త్హల్ల గురించి మక్కా విజయం (ఫతెహ్ మక్కా) సందర్భంగా అవతరింపజేయబడిందని వ్రాశారు. అతని దగ్గర కాబా గృహం తాళపు చెవులు వుండేవి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం మక్కాను చేరుకున్నపుడు ఉస్మాన్‌ను పిలిచి తాళాలు తెప్పించి కాబా తలుపులు తెరచి లోనికి ప్రవేశించారు. ఈ ఆయత్‌నే చదివి ఉస్మాన్‌ను పిలిచి తాళాలు అప్పగించారు.హాఫిజ్ స్యూతీ అంటున్నారు,'' ఈ ఆయత్ ఆయన (సల్లం) కాబాకు వెలుపల వున్నప్పుడు అవతరించబడిందని ప్రత్యక్షంగా తెలుస్తోంది. ఆ తర్వాత, న్యాయశీలతను కొనియాడి, ఇది చాలా మంచి గుణం అంటున్నాడు అల్లాహ్. పాలకులయినా, పాలితులయినా న్యాయవంతంగా వ్యవహరించాలనీ ముస్లిం సమాజం న్యాయవంతమయిన పోకడను అవలంబించడం, సమాజంలో న్యాయబద్ధ వ్యవస్థ వెల్లివిరియడం పైనే శాంతియుతమయిన గౌరవప్రదమయిన జీవితం ఆధారపడి వుందని అల్లాహ్ ముస్లింలను ప్రోద్బలపరుస్తున్నాడు. (తయస్సరుర్రహ్మాన్ లిబయానుల్ ఖుర్ఆన్, 5 వ భాగం, సూరతున్నిసా).

**59 మంచి విషయాలలో నాయకుని పట్ల విధేయత**

తమలో నుండి అధికారం కలవారు అంటే, పాలకులు అధినేతలు అని కొందరు, ఉలేమాలు, ఫికహ్ వేత్తలు అని కొందరు అభిప్రాయపడుతున్నారు. భావాన్ని బట్టి ఈ రెండు అభిప్రాయాలూ అని భావించవచ్చు. అంటే అసలు విధేయత అల్లాహ్‌కు మాత్రమే చూపాలి. ఎందుకంటే (అలా లహుల్ ఖల్‌ఖు వల్ అమ్ర్) (సృష్టించేదీ ఆయనే శాసించేదీ ఆయనే అల్‌ఆరాఫ్ - 54).

అనిల్ హుక్‌ము ఇల్లా లిల్లాహ్ (యూసుఫ్ : 40) ఆజ్ఞ అయితే అల్లాహ్ దే.'' అయితే ప్రవక్త కేవలం దైవాభీష్టం, ఆయన యిష్టాయిష్టాలకు ప్రతినిధి.

**61-62 :** కపటులు తాము విశ్వసించామని నోటితో అయితే పలుకుతారు. కాని ఆచరణలో మాత్రం తమ తగాదాలను స్పర్థల పరిష్కారం కోసం ఇస్లాం వ్యతిరేకుల ఎదుటకు తీసుకుపోతారు. అల్లాహ్ మరియు ప్రవక్త తీర్పుల కన్నా ఇస్లాం ప్రత్యర్థుల తీర్పులకు ప్రాధాన్యం ఇచ్చేవారు. ఇక ఎప్పుడైనా వారి ఈ ద్వంద్వ వైఖరి పట్టుబడితే

దైవ ప్రవక్త సమక్షంలో హాజరయి అసత్య ప్రమాణాలు చేస్తూ అనేవారు. ''మేము మీ ఆదేశం ప్రకారమే నడుచుకొనేవాళ్లం. కేవలం ఈ సమస్య ఎలా గోలా తీరిపోవాలని, ఇస్లాం వ్యతిరేకుల హృదయాలను ఆకట్టుకోవాలని వారి దగ్గరకువెళ్ళాం.

ఇక్కడ వీరి ఈ కపట వైఖరి ప్రస్తావించబడింది. అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త ఆదేశం, మరియు తీర్పును విశ్వసించని వాడు ఎన్నటికీ విశ్వాసి కాజాలడని స్పష్టంగా చెప్పి వేయడం జరిగింది. విశ్వాసం కోసం ఆదేశాన్ని ఒప్పుకోవడం మాత్రమే చాలదు. ప్రవక్తకు వ్యతిరేకంగా మనస్సులో ఏ మాత్రం సంకుచితత్వం, ఇబ్బంది భావించని పరిస్థితి ఏర్పడాలి. (తర్జుమానుల్ ఖుర్ఆన్, మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, 5 భాగం, సూరయెనిసా)

(63) వీరి హృదయాలలో వున్న తిరస్కారం, కాపట్యం గురించి అల్లాహ్ బాగా ఎరిగి వున్నాడని ఈ ఆయత్‌లో ఇందుకు జవాబు వచ్చింది. వీరివి తప్పుడు ఊహాగానాలు, ప్రమాణాలు అసత్యాలు, కాబట్టి వీరు చూపే కారణాన్ని అంగీకరించకూడదు. ఈ కపటి యొక్క తిరస్కారం బట్టబయలయింది. కనుక హజ్రత్ ఉమర్‌కు వ్యతిరేకంగా ఆక్షేపించే వారి ఆక్షేపణను రద్దు చేయాలి.

ఆ తరువాత చెప్పబడింది. ఈ కపటులకు కూడా వారి మనస్సులపై ప్రభావం పడేలా శ్రేయోభిలాషతో కూడిన ఉపదేశం చెయ్యండి. అంటే పరలోక భయం వారిలో కలిగించి చిత్తశుద్ధితో ఇస్లాం వైపుకు ఆహ్వానించండి. లేదా ప్రాపంచిక శిక్ష గురించి చెప్పండి. ఒక వేళ మీరు కాపట్యాన్ని వీడకపోతే మీ కాపట్యం బయటపడినప్పుడు మీ పర్యవసానం కూడా కపటి బషీర్ పర్యవసానం లాగే అవుతుంది. (మారిఫుల్ ఖుర్ఆన్ రెండవ సంపుటం, 5 భాగం సూరయెనిసా)

(64) ప్రవక్తను మనస్ఫూర్తితో నిర్ణేతగా, తీర్పరిగా అంగీకరించడం ఆయనకు విధేయత చూపటం కోసమే పంపడం జరుగుతుంది.

(65) హజ్రత్ ఉర్వబిన్ జుబైర్(రజి) ఉల్లేఖిస్తున్నారు. ''జుబైర్ (నా తండ్రి) కీ ఒక అన్సారీకి మధ్య ఒక సెలయేరులో వున్న పిల్ల కాలువ విషయంలో వివాదం ఏర్పడింది. ఆయన (సల్లం) జుబైర్‌తో పలికారు.''

''నీవు నీ చెట్లకు నీరు వదలి, ఆ తర్వాత నీ ప్రక్కవారి తోటలకు నీరు వదలు, అందుకు అన్సారీ'' ఎందుకు కాదు, జుబైర్ మీ మేనత్త కొడుకు కదా!'' అన్నాడు, దానితో ఆయన (సల్లం) వదనం వివర్ణమయ్యింది. ఆయన (సల్లం) జుబైర్‌తో అన్నారు.'' జుబైర్ నీ పొలానికి నీరు పట్టు నీరు గట్ల అంచుల వరకూ రానంత వరకూ ఇతని కోసం నీరు వదలకు. (బుఖారీ) అంటే ఆ అన్సారీ ఆయన (సల్లం) కు కోపం తెప్పించినందు వల్ల ఆయన (సల్లం) న్యాయంతో కూడిన తీర్పునిచ్చారు. అంతకు ముందు ఇచ్చిన ఆదేశంలో అయితే ఇద్దరికీ రాయితీ దృష్టిలో వుంచుకోవడం జరిగింది.

సహీహ్ ముస్లిం గ్రంథంలో రబియ బిన్ కఅబ్ అస్లమీ (రజి) ఉల్లేఖించారు. ఆయన దైవ ప్రవక్త (సల్లం) తో, స్వర్గంలో మీ సహచర్యం లభించాలి. అని విన్నవించుకున్నారు. ఆయన (సల్లం / సెలవిచ్చారు, ''అత్యధిక సజ్దాల (అత్యధిక నఫిల్ నమాజుల) ద్వారా నాకు సహాయం చెయ్యి''

తిర్మిజీ గ్రంథంలోని ఒక హదీసులో వుంది. అమానతు దారు, సత్యం పలికేవాడు అయిన వ్యాపారి, అంతిమ దినాన ప్రవక్తలు, సిద్దీఖులు, షహీదుల వెంట వుంటాడు. (ఇబ్నె కసీర్- రాజీ) అంటే చిత్తశుద్ధి, విధేయత సహచర్యం వంటి హోదా లభించడం అల్లాహ్ అపార కృపాకటాక్షాలవల్లనే. అల్లాహ్‌కు ప్రజల స్థితిగతులు బాగా తెలుసు. (రాజీ) (దివ్య ఖుర్‌అన్, అష్రఫుల్ హవాషీ)

---

**71-87 అనువాదం :**

విశ్వాసులారా ! మీ రక్షణ సామాగ్రి హమేషా మీ వద్ద వుంచుకోండి. వేర్వేరు బృందాలుగా లేక అందరూ కలసి మూకుమ్మడిగా ఎదుర్కోండి. (71) మీలో వెనక వుండిపోయేవాడూ వున్నాడు. మీకు ఏదయినా ఆపద కలిగితే, నేను వారిలో లేనందువల్ల నా పై అల్లాహ్ ఎంతో ఉపకారం చేశాడు అంటాడు. (72) అల్లాహ్ గనుక మీ పై అనుగ్రహిస్తే. ''మీకూ వాడికి ఎటువంటి స్నేహబంధమే లేనట్లుగా మాట్లాడతాడు, ''అయ్యో ! నేను కూడా వారిలో చేరి వుంటే ఎంత గొప్ప విజయం పొంది వుండే వాడినో ! అంటాడు. (73) పరలోక జీవితానికి బదులుగా ప్రాపంచిక జీవితాన్ని అమ్ముకున్న వారు, అల్లాహ్ మార్గంలో పోరాడాలి. ఇంకా అల్లాహ్ మార్గంలో పోరాడే వ్యక్తి స్వయంగా తాను షహీద్ (అమరగతి పొందితే) లేక ఆధిక్యత పొందితే అతి త్వరలో (రెండు పరిస్థితిలలోనూ) మేము అతనికి ఎంతో గొప్ప ప్రతి ఫలాన్ని ఇస్తాము. (74) ముస్లింలారా ! మీకేమయిపోయింది ? బలహీనులయిన పురుషులు, స్త్రీలు, పిల్లలూ, ''ఓ మా ప్రభూ ! మమ్మల్ని జులుం చేసే ప్రజల ఈ బస్తీ నుండి తొలగించు. ఇంకా నీ తరపు నుండి మా కోసం ఒక రక్షకుడిని ఏర్పాటు చేయ్యి. నీ తరపు నుండే ఎవరయినా సహాయకుడిని పుట్టించు '' అని మొర పెట్టుకుంటుంటే, అల్లాహ్ మార్గంలో పోరాడరేమి ? (75) విశ్వసించిన వారు అల్లాహ్ మార్గంలో యుద్ధం

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا خُذُوا
حِذْرَكُمْ فَٱنفِرُوا ثُبَاتٍ أَوِ ٱنفِرُوا جَمِيعًا ۝ وَإِنَّ
مِنكُمْ لَمَن لَّيُبَطِّئَنَّ فَإِنْ أَصَٰبَتْكُم مُّصِيبَةٌ قَالَ
قَدْ أَنْعَمَ ٱللَّهُ عَلَىَّ إِذْ لَمْ أَكُن مَّعَهُمْ شَهِيدًا ۝
وَلَئِنْ أَصَٰبَكُمْ فَضْلٌ مِّنَ ٱللَّهِ لَيَقُولَنَّ كَأَن لَّمْ
تَكُنۢ بَيْنَكُمْ وَبَيْنَهُۥ مَوَدَّةٌ يَٰلَيْتَنِى كُنتُ مَعَهُمْ
فَأَفُوزَ فَوْزًا عَظِيمًا ۝ فَلْيُقَٰتِلْ فِى سَبِيلِ ٱللَّهِ
ٱلَّذِينَ يَشْرُونَ ٱلْحَيَوٰةَ ٱلدُّنْيَا بِٱلْءَاخِرَةِ ۚ وَمَن
يُقَٰتِلْ فِى سَبِيلِ ٱللَّهِ فَيُقْتَلْ أَوْ يَغْلِبْ فَسَوْفَ
نُؤْتِيهِ أَجْرًا عَظِيمًا ۝ وَمَا لَكُمْ لَا تُقَٰتِلُونَ فِى
سَبِيلِ ٱللَّهِ وَٱلْمُسْتَضْعَفِينَ مِنَ ٱلرِّجَالِ وَٱلنِّسَآءِ
وَٱلْوِلْدَٰنِ ٱلَّذِينَ يَقُولُونَ رَبَّنَآ أَخْرِجْنَا مِنْ
هَٰذِهِ ٱلْقَرْيَةِ ٱلظَّالِمِ أَهْلُهَا ۚ وَٱجْعَل لَّنَا مِن
لَّدُنكَ وَلِيًّا ۚ وَٱجْعَل لَّنَا مِن لَّدُنكَ نَصِيرًا ۝
ٱلَّذِينَ ءَامَنُوا يُقَٰتِلُونَ فِى سَبِيلِ ٱللَّهِ ۖ وَٱلَّذِينَ كَفَرُوا
يُقَٰتِلُونَ فِى سَبِيلِ ٱلطَّٰغُوتِ فَقَٰتِلُوٓا أَوْلِيَآءَ
ٱلشَّيْطَٰنِ ۖ إِنَّ كَيْدَ ٱلشَّيْطَٰنِ كَانَ ضَعِيفًا ۝ أَلَمْ تَرَ
إِلَى ٱلَّذِينَ قِيلَ لَهُمْ كُفُّوٓا أَيْدِيَكُمْ وَأَقِيمُوا
ٱلصَّلَوٰةَ وَءَاتُوا ٱلزَّكَوٰةَ ۚ فَلَمَّا كُتِبَ عَلَيْهِمُ

الْقِتَالُ إِذَا فَرِيقٌ مِّنْهُمْ يَخْشَوْنَ النَّاسَ كَخَشْيَةِ
اللَّهِ أَوْ أَشَدَّ خَشْيَةً ۚ وَقَالُوا رَبَّنَا لِمَ كَتَبْتَ
عَلَيْنَا الْقِتَالَ ۚ لَوْلَا أَخَّرْتَنَا إِلَىٰ أَجَلٍ قَرِيبٍ ۗ قُلْ
مَتَاعُ الدُّنْيَا قَلِيلٌ وَالْآخِرَةُ خَيْرٌ لِّمَنِ اتَّقَىٰ
وَلَا تُظْلَمُونَ فَتِيلًا ۝77 أَيْنَ مَا تَكُونُوا يُدْرِككُّمُ
الْمَوْتُ وَلَوْ كُنتُمْ فِي بُرُوجٍ مُّشَيَّدَةٍ ۗ وَإِن تُصِبْهُمْ
حَسَنَةٌ يَقُولُوا هَٰذِهِ مِنْ عِندِ اللَّهِ ۖ وَإِن تُصِبْهُمْ
سَيِّئَةٌ يَقُولُوا هَٰذِهِ مِنْ عِندِكَ ۚ قُلْ كُلٌّ مِّنْ عِندِ
اللَّهِ ۖ فَمَالِ هَٰؤُلَاءِ الْقَوْمِ لَا يَكَادُونَ يَفْقَهُونَ
حَدِيثًا ۝78 مَّا أَصَابَكَ مِنْ حَسَنَةٍ فَمِنَ اللَّهِ ۖ وَمَا
أَصَابَكَ مِن سَيِّئَةٍ فَمِن نَّفْسِكَ ۚ وَأَرْسَلْنَاكَ
لِلنَّاسِ رَسُولًا ۚ وَكَفَىٰ بِاللَّهِ شَهِيدًا ۝79 مَّن يُطِعِ
الرَّسُولَ فَقَدْ أَطَاعَ اللَّهَ ۖ وَمَن تَوَلَّىٰ فَمَا أَرْسَلْنَاكَ
عَلَيْهِمْ حَفِيظًا ۝80 وَيَقُولُونَ طَاعَةٌ فَإِذَا بَرَزُوا مِنْ
عِندِكَ بَيَّتَ طَائِفَةٌ مِّنْهُمْ غَيْرَ الَّذِي تَقُولُ ۖ
وَاللَّهُ يَكْتُبُ مَا يُبَيِّتُونَ ۖ فَأَعْرِضْ عَنْهُمْ وَتَوَكَّلْ
عَلَى اللَّهِ ۚ وَكَفَىٰ بِاللَّهِ وَكِيلًا ۝81 أَفَلَا يَتَدَبَّرُونَ
الْقُرْآنَ ۚ وَلَوْ كَانَ مِنْ عِندِ غَيْرِ اللَّهِ لَوَجَدُوا فِيهِ
اخْتِلَافًا كَثِيرًا ۝82 وَإِذَا جَاءَهُمْ أَمْرٌ مِّنَ الْأَمْنِ
أَوِ الْخَوْفِ أَذَاعُوا بِهِ ۖ وَلَوْ رَدُّوهُ إِلَى الرَّسُولِ وَ
إِلَىٰ أُولِي الْأَمْرِ مِنْهُمْ لَعَلِمَهُ الَّذِينَ يَسْتَنبِطُونَهُ
مِنْهُمْ ۗ وَلَوْلَا فَضْلُ اللَّهِ عَلَيْكُمْ وَرَحْمَتُهُ لَاتَّبَعْتُمُ
الشَّيْطَانَ إِلَّا قَلِيلًا ۝83 فَقَاتِلْ فِي سَبِيلِ اللَّهِ لَا
تُكَلَّفُ إِلَّا نَفْسَكَ ۚ وَحَرِّضِ الْمُؤْمِنِينَ ۖ عَسَى اللَّهُ

చేస్తారు. తిరస్కారులు తాగూత్ (ధర్మ వ్యతిరేక) మార్గంలో పోరాడతారు. కాబట్టి షైతాను మిత్రులయిన వారితో బాగా యుద్ధం చెయ్యండి. నిస్సందేహంగా షైతాను యుక్తి బలహీనమయినది. (76) (ప్రస్తుతానికి యుద్ధం నుండి) చెయ్యి ఆపి వుంచండి. (ఇప్పుడు కేవలం) నమాజ్‌ను స్థాపించండి, జకాత్ చెల్లిస్తూ వుండండి అని వారికి చెప్పడం జరిగింది. తర్వాత వారి పై యుద్ధం విధిగా చెయ్యబడినప్పుడు వారిలో కొందరు, అల్లాహ్ కు భయపడవలసిన రీతిలో ప్రజలకు భయపడసాగారు. అంతకన్నా మించి, ఓ మా ప్రభూ ! నీవు మా పై యుద్ధాన్ని ఎందుకు విధిగా ఎందుకు చేశావు ? మరికొంత కాలం పాటు మాకు వ్యవధి ఎందుకు ఇవ్వలేదు ? '' అన్న వారి పరిస్థితి గమనించావా ? వారికి చెప్పండి. '' ప్రాపంచిక సుఖం తాత్కాలికమయినది.'' ఒక దైవభక్తిపరునికి పరలోకమే ఉత్తమమయినది. ఇంకా వారి పై రవ్వంత అయినా జులుం చేయబడదు. (77) నీవు ఎక్కడున్నా సరే, నీకు మరణం తప్పదు. పటిష్టమయిన కోటలలో నీవు సురక్షితంగా వున్నప్పటికీ వచ్చి తీరుతుంది. ఇంకా వారికి ఏదయినా లాభం చేకూరితే, ''ఇది అల్లాహ్ తరపు నుండి వచ్చింది.'' అంటారు. ఒక వేళ ఏదయినా నష్టం వాటిల్లితే, ''ఇది నీ మూలంగానే వచ్చింది''. మీరు (వారితో) అనండి, ''. సమస్తమూ అల్లాహ్ తరపునుండే జరుగుతుంది. '' మరి వారికేమయి పోయింది. విషయాన్ని అర్థం చేసుకునే ప్రయత్నం చేయరేమిటి ? (78) ఒక వేళ నీకేదయినా లాభం చేకూరితే అది అల్లాహ్ తరపు నుంచి వచ్చింది. ఏదయినా కష్టం కలిగితే అది నీ కర్మల ఫలితంగానే కలిగింది. మేము నిన్ను ప్రజలందరి కోసం ప్రవక్తగా చేసి పంపాము. దీనికి అల్లాహ్ సాక్ష్యం చాలు. (79) ప్రవక్తకు విధేయత చూపినవాడు (వాస్తవానికి) అల్లాహ్‌కు విధేయత చూపినట్లే. ఒక వేళ ఎవరైనా

اَنْ يَّكُفَّ بَاْسَ الَّذِيْنَ كَفَرُوْا ۭ وَاللّٰهُ اَشَدُّ بَاْسًا وَّ
اَشَدُّ تَنْكِيْلًا ۝ مَنْ يَّشْفَعْ شَفَاعَةً حَسَنَةً يَّكُنْ لَّهٗ
نَصِيْبٌ مِّنْهَا ۚ وَمَنْ يَّشْفَعْ شَفَاعَةً سَيِّئَةً يَّكُنْ
لَّهٗ كِفْلٌ مِّنْهَا ۭ وَكَانَ اللّٰهُ عَلٰي كُلِّ شَيْءٍ مُّقِيْتًا ۝
وَاِذَا حُيِّيْتُمْ بِتَحِيَّةٍ فَحَيُّوْا بِاَحْسَنَ مِنْهَآ اَوْ رُدُّوْهَا ۭ
اِنَّ اللّٰهَ كَانَ عَلٰي كُلِّ شَيْءٍ حَسِيْبًا ۝ اَللّٰهُ لَآ اِلٰهَ
اِلَّا ھُوَ ۭ لَيَجْمَعَنَّكُمْ اِلٰى يَوْمِ الْقِيٰمَةِ لَا رَيْبَ فِيْهِ ۭ
وَمَنْ اَصْدَقُ مِنَ اللّٰهِ حَدِيْثًا ۝

ముఖం తిప్పుకుంటే, మేము నిన్ను వారి కోసం కాపరిగా చేసి పంపలేదు. (80) విధేయత చూపుతాము అని వారు నీతో అంటారు. కాని నీ వద్ద నుండి వెళ్ళిన తర్వాత వారిలోని కొందరు రాత్రి వేళ సమావేశమయి నీ మాటలకు వ్యతిరేకంగా సంప్రదిస్తారు. అల్లాహ్ వారి మధ్య జరిగే సంప్రదింపులను వ్రాస్తూ పోతున్నాడు. కనుక వారిని పట్టించుకోవద్దు. అల్లాహ్ పై భరోసా వుంచండి. అల్లాహ్ పై భరోసా వుంచటమే చాలు. (81) వీరు ఖుర్ఆన్ ను శ్రద్ధగా పరిశీలించరా ? ఈ ఖుర్ఆన్ గనక అల్లాహ్ తప్ప మరెవరి ద్వారా అయినా వచ్చి వుంటే అందులో అనేక విభేదాలు చూసేవాడివి. (82) శాంతి లేక ప్రమాదానికి సంబంధించిన వార్త ఏదయినా వారికి చేరినప్పుడు వారు దాన్ని వెంటనే ప్రసారం చేసి వేస్తారు. వారు గనక దాన్ని ప్రవక్త లేక బాధ్యతావరుడయిన అధికారికి అందచేసి వుంటే దాని నుండి సరయిన ఫలితాన్ని గ్రహించగల వారికి తెలిసి వుండేది. అల్లాహ్ అనుగ్రహం, ఆయన కారుణ్యం నీ వెంట వుండి వుండకపోతే నీవు కొందరు తప్ప మిగతా వారితో షైతాను వెనుక చేరిపొయ్యేవాడివి. (83) మీరు దైవ మార్గంలో పోరాడండి. మీ పై కేవలం మీ బాధ్యత మాత్రమే వుంది. ముస్లింలను ధర్మ పోరాటానికి ఉసిగొల్పండి. ఈ విధంగా అల్లాహ్, తిరస్కారుల యుద్ధాన్ని బహుశా నివారించవచ్చు. స్వయంగా అల్లాహ్ వారితో తలపడటానికీ వారిని శిక్షించడానికీ బహు కఠినుడు. (84) మేలు కోసం సిఫారసు చేసేవాడు, దాని నుండి అతడు భాగం పొందుతాడు. అల్లాహ్ ప్రతి దానినీ గమనిస్తాడు. (85) నీకు ఎవరైనా సలామ్ చేస్తే నీవు దానికి ఉత్తమంగా సమాధానం చెప్పు. లేదా కనీసం అదే వాక్యాన్ని పలుకు. నిస్సందేహంగా అల్లాహ్ ప్రతి దాన్ని లెక్క రాసి వుంచుతాడు. (86) అల్లాహ్ తప్ప ఆరాధ్యుడు ఎవరూ లేరు. అంతిమ దినం నాడు ఆయన అందర్నీ ప్రోగు చేస్తాడు. ఆ దినం రావడంలో ఎటువంటి సందేహమూ లేదు. అల్లాహ్ మాట కన్నా సత్యమైన మాట మరెవరిది కాగలదు. (87)

**ఆయతుల సంబంధం :** మునుపటి వాక్యాలలో, ముస్లింలకు వారు అల్లాహ్‌కు, దైవ ప్రవక్తకూ విధేయత చూపాలని ఆదేశించబడింది. ఇప్పుడు ఈ ఆయతులలో ముస్లింలు కలిసికట్టుగా ప్రపంచాన్నుండి జులుంను, అన్యాయాన్నీ, అవిశ్వాసాన్ని ఎదుర్కోవాలనీ ఆదేశించబడుతోంది.

దివ్య ఖుర్ఆన్‌లో అల్లాహ్ సెలవిస్తున్నాడు. మీకేమయిపోయింది. అల్లాహ్ మార్గంలో పోరాటం చెయ్యరేమిటి ? చాలా మంది బలహీనులు, నిస్సహాయులైన పురుషులు, స్త్రీలు, పిల్లలూ ఓ మా ప్రభూ ! జులుం చేసే పౌరులు వున్న ఈ బస్తీ నుండి మమ్మల్ని తరలించాలని మొరపెట్టుకుంటున్నారు కదా !

ఈనాడు ప్రపంచంలో దౌర్జన్యం అమితంగా పెరిగిపోయింది. జులుంను, అన్యాయాన్నీ అంతం చెయ్యటానికి ముస్లింలు లేకపోతే మరెవరున్నారు ?

కపటులు అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తనూ విశ్వసిస్తున్నామని బీరాలు పలుకుతారు. కాని అజ్ఞానులను ఎదుర్కోమని ఆదేశించబడినప్పుడు వీరు వెనకాడతారు.

కపటులు నమాజ్ చెయ్యడానికి సిద్ధపడుతున్నారు. కాని అధర్మంతో, జులుంతో, అన్యాయంతో తలపడటానికి మాత్రం సిద్ధంగా లేరు. కాబట్టి జులుం అన్యాయాన్ని వ్యతిరేకిస్తూ నినదించడం అన్నింటి కన్నా గొప్ప విధేయత. దాని ప్రతి ఫలం పుణ్యం కూడా ఎక్కువే.

**71-78 ఆయతుల వివరణ !**

ఉహద్ యుద్ధంలో అబూ సుఫ్యాన్ తన విజయం గురించి ప్రకటించాడు. చుట్టు ప్రక్కల తెగలలోని ముస్లింలకు వ్యతిరేకంగా తలవడే ఉత్సాహం పెరిగిపోయింది. మదీనాకు వెలుపల ముస్లింల ధన ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. కనుక వారిని అప్రమత్తంగా వుండి ఆచితూచి అడుగువేయాలని రక్షణ సామాగ్రిని వెంట వుంచుకోవాలని ఒకరిద్దరు గాక మూకుమ్మడిగా బయలు దేరాలని సూచించబడింది. (తయస్సరుల్ ఖుర్ఆన్)

ఇక్కడ యుద్ధం విషయంతో సంబంధం కల కపటుల అవిధేయత గురించిన ప్రస్తావన మొదలవుతుంది. ప్రతీ జమాఅత్‌లోనూ కొందరు విశ్వాసం, నమ్మకం లేనివారు, పట్టుదల, ధైర్యం లోపించిన వారు వుంటారు. దీక్షతో, ధైర్యంతో ఏదయినా చర్య తీసుకోబడటం చూసి వారు తమ బలహీనత కారణంగా తామూ ఆ పని చేయరు. ఇతరులూ ఆ పని చేయడాన్ని సహించరు. ఇక ఆ జమాఅత్ ఏదయినా చర్యకు పూనుకున్నప్పుడు దూరంగా వుంటూ ఇతరుల వలె తమాషా చూస్తూ వుంటారు. ఏదయినా సంఘటన జరిగినప్పుడు సంతోషపడుతూ అంటారు.'' ఇంకా నయం. మేము వారితో చేరకుండా వున్నాం.'' ఒక వేళ విజయం లభిస్తే అసూయాగ్ని లో మాడి మసి అయ్యేవారు అరెరే ! మేము కూడా తోడ్పడివుంటే ఈనాడు విజయంలో మాకూ భాగం వుండేది కదా ! '' అంటారు. అంటే వారి వ్యక్తిత్వం జమాఅత్ ఉనికికి బొత్తిగా సంబంధం లేనట్లుగా వుంటారు. జమాఅత్ నష్టం వారి నష్టం కాదు. జమాఅత్ విజయం వారి విజయం కాదన్నట్లుగా వుంటారు. ఇస్లాం అరంభకాలంలోనూ ఇలాంటి వారు వుండేవారు దివ్య ఖుర్ఆన్ వారి కర్మల్ని వివరిస్తోంది. వారిని విశ్వాసులుగా కాక మునాఫిక్‌లు (కపటంలుగా నిర్ణయిస్తోంది. (తర్జుమానుల్ ఖుర్ఆన్, మౌలానా అబుల్‌కలామ్ ఆజాద్)

శత్రువు పట్ల అప్రమత్తంగా వుండాలని ధర్మ పోరాటానికి సన్నద్ధులు కావాలని ఆదేశించిన తరువాత ముస్లింలను ధర్మ యుద్ధానికి ప్రోత్సహించడం జరిగింది. ప్రపంచాన్ని అమ్మి పరలోకాన్ని ఖరీదు చేయగోరేవారు, అల్లాహ్ మార్గంలో జిహాద్ చేయాలని, అల్లాహ్ మార్గంలో జిహాద్ చేస్తున్నవారు షహీదులు (అమరగతులు) అయినా లేక విజేతలయి ఇళ్ళకు మరలినా, రెండు స్థితులలోనూ అల్లాహ్ వారికి గొప్ప ప్రతిఫలాన్ని ఇస్తాడు.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం ఇలా సెలవిచ్చారని హజ్రత్ అబూహురైరా (రజి) ఉల్లేఖించారు.'' అల్లాహ్ మార్గంలో జిహాద్ కోసం బయలు దేరేవారికి అల్లాహ్ బాధ్యత వహిస్తాడు. ఇంకా ఇలా అంటాడు. అతడు గనక నా మార్గంలో జిహాద్ సంకల్పంతో బయలు దేరితే, నన్ను విశ్వసించినట్లయితే, నా ప్రవక్తలను ధృవీకరిస్తే నేను అతనికి బాధ్యుడ్ని. అతడ్ని స్వర్గానికి చేర్చడంగానీ, ప్రతిఫలం, యుద్ధప్రాప్తి (గనీమత్) తో అతడ్ని ఇంటికి వాపసు పంపడం గానీ నా పూచీ ( తయస్సరుర్రహ్మాన్, లిబయానుల్ ఖుర్ఆన్).

జులుం చేసే ప్రజలున్న బస్తీ అంటే (అవతరణాకాలాన్ని బట్టి) మక్కానగరం, హిజ్రత్ చేసి కొందరు అనుచరులతో మదీనాకు ప్రవక్త సల్లం వెళ్ళగా మక్కాలో మిగిలినవారు ప్రత్యేకించి వృద్ధులు, అయిన పురుషులు, స్త్రీలు, పిల్లలు తిరస్కారుల హింసా దౌర్జన్యాలను తట్టుకోజాలక, సహాయం కోసం అల్లాహ్ కు మొరపెట్టుకున్నారు. అల్లాహ్ ముస్లింలను అప్రమత్తం చేశాడు.

మీరు ఈ (బలహీనులను తిరస్కారుల నుండి విముక్తులు చేయడానికి ఎందుకు జిహాద్ (ధర్మపోరాటం) చెయ్యరు? ఈ ఆయత్‌ను ఆధారం చేసుకుని ఉలేమాలు అన్నారు. '' ఏ ప్రాంతంలోనయితే ముస్లింలు ఈ విధంగా హింసాదౌర్జన్యాలకు ఎర అయి తిరస్కారుల చక్రబంధంలో చిక్కుకుని వుంటే ఆ తిరస్కారుల దౌర్జన్యాల నుండి కాపాడేందుకు జిహాద్ చేయవలసిన బాధ్యత మిగతా ముస్లింలపై వుంది. ఇది జిహాద్‌లో రెండవ రకం. దైవ వాణిని ఉన్నతం చేయడం అంటే దైవ ధర్మ ప్రచార, ప్రమరణ, దైవ వాణి ఆధిక్యత సాధించడానికి పోరాడటం. ఇంతకు మునుపు ఆయతులోను, ఆ తర్వాత ఆయత్‌లోను దీని ప్రస్తావన వచ్చింది. (అహ్సనుల్ బయాన్).

<u>ప్రాపంచికత పట్ల నిరపేక్షతకు ప్రోత్సాహం.</u>

తర్వాత చెప్పబడింది, ''దైవభీతి పరుని కోసం పరలోకం ఉత్తమమయినది. అంటే దైవభీతిపరునికి పరలోకం అతని ప్రాపంచికత కంటే ఉత్తమమయినది. మీకు మీ కర్మల ప్రతిఫలం పూర్తిగా ఇవ్వబడుతుంది. మీ పై ఏ మాత్రం జులుం చెయ్యబడదు.'' ఇందులో ముస్లింలకు ప్రాపంచికత పట్ల నిరపేక్షత. పరలోకం పట్ల ఆపేక్ష పై ఆసక్తి కలిగించబడింది. వారికి ధర్మపోరాటం పట్ల ఉత్సాహం కలిగించబడింది. (ఫజులుల్ కబీర్ తఫ్సీర్ ఇబ్నె కసీర్).

78- అంటే ఎట్టి పరిస్థితిలోనూ మీకు మరణం నుండి విముక్తి లేదు. మరి అల్లాహ్ మార్గంలో జిహాద్ చేయటానికి ఎందుక తటపటాయిస్తున్నారు ? దీని ఉద్దేశ్యం జిహాద్‌కు పురిగొల్పడమే. (కబీర్) కపటులు జిహాద్ అంటే వెనుకాడతారు. చావుకు భయపడతారని పైన తెలుపబడింది. ఇక్కడ దాని కన్నా చెడు స్వభావం మరొకదాని గురించి చెప్పబడుతోంది. అంటే అవలక్షణాన్ని దైవ ప్రవక్తకు అంటగట్టడం. (కబీర్) ఇక్కడ అల్‌హసన అంటే సహాయం, ఆధికృత, సుసంపన్నత వగైరా అన్నమాట, దానికి బదులుగా'' అల్‌సయ్యిఅహ్'' అంటే, పీడ, కష్టం, హత్య, పరాజయం వగైరా అన్నమాట. ఇది వారి కర్మకు జవాబు. మేలు, కీడు రెండూ ఆయన తరపునే, ఆయన ఆజ్ఞతోనే కలుగుతాయి. ప్రతిదాన్ని పుట్టించేవాడు ఆయనే.పీడ, కష్టాలు మరొకరి అవలక్షణం కారణంగా అని చెప్పడం శుద్ధ తప్పు. ఇది కపటుల ప్రస్తావన. యుద్ధ వ్యూహం ఫలించి విజయం, యుద్ధ ప్రాప్తి (మాలెగనీమత్) లభిస్తే వారు ఇది అల్లాహ్ తరపున అంటే యాదృచ్ఛికంగా జరిగింది అంటారు. ప్రవక్త (సల్లం) గారి వ్యూహంతో ఏకీభవించేవారు కాదు. బెడిసికొడితే ఆరోపణలు చేస్తారు. అవి ఫాగారు అంటారు. ప్రవక్త (సల్లం) వ్యూహం గురించి అంటారు. అంతా అల్లాహ్ తరపున జరుగుతుంది. అంటే ప్రవక్త వ్యూహం దైవికంగా తోచిన మాట. అది ఎన్నటికీ సరయినదే. ఒక వేళ మీ తప్పు వల్ల వ్యూహం బెడిసికొడితే అల్లాహ్ దాన్ని సంస్కరిస్తాడు. తరువాత ఆయత్‌లో వివరంగా తెలియచేస్తున్నాడు. (అష్రఫుల్ హవాషీ, దివ్య ఖుర్‌అన్).

79-ఏదయినా చెడు ఎదురయితే అది మీ దుష్కర్మ ఫలితమే. దాన్ని ఇతరుల నెత్తిన రుద్దకండి. ఇస్లాం సందేశహరుడు అంటే దైవ ప్రవక్త. సందేశహరుని పని దైవ సందేశాన్ని అందించడమే, ఒప్పుకోవడం, ఒప్పుకోకపోవడం మీ వంతు, మీరు ఆ ఆదేశాలకు విధేయులు కాకుంటే, అందుకు దుష్పరిణామాలు ఎదురవుతే దాని బాధ్యత ఇస్లాం సందేశహరుని పై కాక, మీ పైనే వుంది.

80 – ఈ ఆయత్, ఇంకా ఇటువంటి ఆయత్‌ల ద్వారా ప్రవక్త విధేయత అంటే వాస్తవానికి అల్లాహ్ విధేయతయేనని ప్రవక్త ఏ ఆదేశం ఇచ్చినా అది అల్లాహ్ తరపునే ఇస్తాడని స్పష్టమవుతోంది. ఇంకా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం కు ప్రవక్తగా విధేయత ఆయన సల్లం జీవిత కాలంలోనూ, మరణానంతరం కూడా చేయాలి. మనకు ఆయన సల్లం ఆదేశాలు, తెలుసుకోవడానికి నిరూపించబడిన సున్నత్‌లు మరియు ప్రామాణిక హదీసులు ఆధారం. వాటిని అనుసరించడం ఆయన విధేయతకు సమానం. వాటిని తిరస్కరించడం ఆయన (సల్లం) కు అవిధేయత చూపడమే కాగలదు. అంటే ప్రజలను బలవంతంగా ధర్మమార్గంపై నడిపింప చేయడం ప్రవక్త బాధ్యత కాదు. ప్రజలకు దైవ సందేశాన్ని అందజేయడం మాత్రమే ప్రవక్త బాధ్యత. (దావతుల్ ఖుర్ఆన్, 1 వ సంపుటి 5 వ భాగం)

81– దివ్య ఖుర్ఆన్ నుండి మార్గదర్శకత్వం పొందటానికి దానిని శ్రద్ధగా పరిశీలించడం, అన్వేషించడం చేయాలని తాకీదు చేయబడుతోంది. ఈ గ్రంథంలోని సత్యతను పరిశీలించడానికి ఒక ప్రమాణాన్ని కూడా చూపడం జరిగింది. ఈ ఖుర్ఆన్ గనక మానవ కల్పిత వాణి అయినట్లయితే ఇందులో (తిరస్కారులు భావిస్తున్నట్లుగా) దాని వ్యాసాలలోనూ, వివరించబడిన సంఘటనలలోనూ అభ్యంతరాలు, విభేదాలు వుండేవి ఎందుకంటే ఇది మామూలు చిన్న గ్రంథం కాదు. ఒక సవివరమయిన పెద్ద గ్రంథం, దీని ప్రతి భాగమూ గౌరవనీయతలో భావ పూరిత సంభాషణలో వాసికెక్కింది. వాస్తవానికి మానవ కల్పితమైన పెద్ద సంకలనాలలో భాష ప్రామాణికత, అనర్గళత, భావ సౌందర్యం స్థిరంగా వుండవు. మరో విషయం, ఇందులో అగోచర జ్ఞాని అయిన అల్లాహ్ తప్ప ఇతరులు వివరించలేని పూర్వపు జాతుల గాథలు వివరించబడ్డాయి.

మూడో విషయం, ఈ గాథలు, సంఘటనలలో పరస్పర వైరుధ్యం, భేదాభిప్రాయం లేనే లేవు. వాటిలోని అతి స్వల్ప భాగం కూడా ఖుర్ఆన్‌లోని మూలంతో విభేదించదు. మనిషి గనక గత సంఘటనల్ని వివరించినట్లయితే అందులో క్రమత (కంటిన్యుటి) లోపిస్తుంది. వాటి వివరాలలో వైవిధ్యం, విభేదం కాన వస్తాయి. దివ్య ఖుర్ఆన్ మానవ సంబంధ ఈ బలహీనతలన్నింటి నుండి పరిశుద్ధంగా వుంది అంటే దాని అర్థం ఇది దైవ దూత ద్వారా తన కడపటి ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహివ సల్లం పై అవతరింపచేయబడిన దైవ వాణి అని స్పష్టమవుతోంది. (తఫ్సీర్, అహ్సనుల్ బయాన్).

82– కపటుల గురించే చెప్పబడుతోన్న విషయం ఇది. వారు గనక దివ్య ఖుర్ఆన్‌ను స్పష్టంగా విని, దాని అర్థం, దానిలోని అంశాల పై శ్రద్ధగా దృష్టి సారిస్తే వారికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ధర్మ బద్ధులని, ఆయన తెచ్చిన ధర్మం కూడా ధర్మబద్ధమైన దన్ని ఎరుక వారికి లభించి వుండేది. వారి హృదయాలను భ్రష్టు పట్టించి, వారి భావనల్ని దుర్గంధ భరితం చేసిన కాపట్యం నుండి విముక్తి లభించేది.

ఆ తర్వాత అల్లాహ్ స్పష్టం చేశాడు. ఈ ఖుర్ఆన్ ధర్మం పై ఆధారపడింది. ఇది దైవవాణి. ఇది గనక దైవేతర వాణి అయినట్లయితే ఇందులో విభేదం, అశాంతి, వైరుధ్యం ప్రత్యేకించి అగోచర విషయాలలో వుండేది. కాని ఇందులో అటువంటిదేదీ లేదు. వందల కొద్దీ అగోచర విషయాలపై వివరణలున్నాయి. కాలక్రమంలో వాటి ధృవీకరణ, సమర్థన లభిస్తూ పోతున్నాయి. కనుక కపటులు తమ కాపట్యాన్ని వీడి ఈ ఖుర్ఆన్‌ను విశ్వసించాలి. (తయస్సరుర్రహ్మాన్, లిబయానుల్ ఖుర్ఆన్)

84- పై ఆయతులలో జిహాద్ (ధర్మయుద్ధం) కోసం ప్రేరణ కల్పించిన తర్వాత కపటుల కార్యకలాపాల ప్రస్తావన వుంది. ఈ ఆయత్‌లో కపటులు మిమ్మల్ని అనుసరించడం లేక అనుసరించకపోవటాన్ని ఖాతరు చేయకండని, ''ఆయన బాధ్యత ఆయన స్వయంగా జిహాద్‌కు బయలు దేరి ఇతరులకూ ప్రేరణ కల్పించాలని ప్రవక్తకూ సూచించబడుతోంది.

అల్లాహ్ తరపు నుండి ''అసా'' అన్న పదం నమ్మకం అన్న భావంలో వినియోగించబడింది. ఇక ఈ ఆయత్‌లో అతి త్వరలోనే తిరస్కారుల ప్రాబల్యం అణగిపోయి, ముస్లింలకు ఆధిక్యత లభించగలదని వ్యాఖ్యానం చెయ్యబడుతోంది. (అష్రఫుల్ హవాషీ) - 85)

దీని భావం, జిహాద్‌కు ప్రేరణ కల్పించిన వాని ఆదేశం కూడా అందరికీ వర్తిస్తుంది. హజ్రత్ అబూమూసా (రజి) ఉల్లేఖించారు. ఆయన (సల్లం) వద్దకు ఎవరైనా యాచించేవాడు వచ్చి ఏదయినా అడిగితే. ఆయన (సల్లం) సహబాలతో పలికేవారు.'' మీరు సిఫారసు చెయ్యండి. మీకు పుణ్యం లభిస్తుంది. అల్లాహ్ తాను కోరిన దానిని తన ప్రవక్త నోట జారీ చేయిస్తాడు'' లేదా ఫైసలా చేయిస్తాడు. (తయస్సరుల్ ఖుర్ఆన్).

86- అంటే ఎవరయినా మీకు సలామ్ చేస్తే అతడి సలామ్ కన్నా ఉత్తమ జవాబు ఇవ్వండి. లేదా అతడి సలాముకు సమానమయిన జవాబు నివ్వడం ముస్తహబ్ (కోరదగినది) సమానంగా ఇవ్వడం ఫర్జ్ (తప్పనిసరి) - సల్మాన్ ఫార్సీ - ఒక వ్యక్తి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దగ్గరకు వచ్చి '' అస్సలాము అలైక యా రసూలుల్లాహ్'' అన్నాడు. జవాబుగా ఆయన (సల్లం)'' అలైకస్సలాము వ రహ్మతుల్లాహ్ '' అన్నారు. మరొక వ్యక్తి వచ్చి, ''అస్సలాము అలైక యా రసూలు వ రహ్మతుల్లాహ్'' ఆయన (సల్లం) జవాబిచ్చారు.'' వ అలైక స్సలాము వ రహ్మతుల్లాహి వ బరకాతుహు'' తిరిగి మూడవ వ్యక్తి వచ్చి అన్నాడు.'' అస్సలాము అలైక యా రసూలుల్లాహ్ వ రహ్మతుల్లాహి, వ బరకాతుహు'' ఆయన (సల్లం) జవాబిచ్చారు,'' వ అలైక్'' ఆ వ్యక్తి అడిగాడు, ''దైవ ప్రవక్తా ! సల్లల్లాహు అలైహి వ సల్లం, మీ పై నా తల్లిదండ్రులు అర్పింపబడుగాక ! తమరికి ఫలానా వ్యక్తులు వచ్చి సలాం చేస్తే వారికి మీరు నాకు జవాబిచ్చిన దానికంటే అధికంగా జవాబిచ్చారు'' అన్నాడు. '' నీవు మా కోసం ఏమీ వదల్లేదు కదా ! అంటే అధికంగా పలకవలసిన పదాలను నీవు సలామ్‌లోనే చేర్చి చెప్పావు. మేము జవాబివ్వడానికి ఏం మిగిలిందని ఆయన (సల్లం)తిరిగి అతడికి ఈ ఆయత్ చదివి వినిపించారు. ఇలా సెలవిచ్చారు.'' సలామ్‌కు సమానంగా జవాబివ్వబడింది. (ఇబ్నె జరీరాబిన్ అబీ హాకిమ్) ఈ హదీసును బట్టి, సలామ్ చేసేవాడు జవాబులోని ప్రతి పదాన్ని సలామ్‌లోనే అధికం చేశాడు. కనుక ఇటువంటి సలాముకు జవాబులో అధికం చేయడం జరగదు. అధికం చేసి జవాబు చెప్పడం శాస్త్రోక్తం అయి వుంటే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఆ పదాలను తప్పక చదివించేవారు.

కారుణ్యమూర్తి సల్లల్లాహు అలైహి వసల్లం సెలవిచ్చారు. ఆయన సాక్షి ! ఎవరి చేతుల్లో నయితే నా ప్రాణాలు ఉన్నాయో , మీరు విశ్వాసులు కానంతవరకూ స్వర్గంలో ప్రవేశించలేరు. పరస్పరం ప్రేమించుకోనంతవరకూ విశ్వాసులు కాలేరు. పరస్పరం ప్రేమించుకునేందుకు మీరు ఏం చెయ్యాలో చెప్పనా ? పరస్పరం సలామ్‌ను వ్యాపింప చెయ్యండి'' (అబూదావూద్) (ఫజులుల్ కబీర్ ముక్తసరిగా తఫ్సీర్ ఇబ్నె కసీర్)

**88-96 ఆయత్‌ల అనువాదం :**

కపటుల విషయంలో మీరు రెండు వర్గాలుగా మారి పోయారేమిటి ? అల్లాహ్ వారిని వారి కర్మల ఫలితంగా గ్రుడ్డివారిని చేశాడు. అల్లాహ్ దారి తప్పించిన వారిని మీరు సన్మార్గంలో తీసుకురావాలనుకుంటున్నారా? వాస్తవానికి అల్లాహ్ దారి తప్పించిన వారు సన్మార్గంలోకి,రావడం మీరు చూడలేరు. (88) వారు తిరస్కారులయిన విధంగానే మీరూ తిరస్కారులు కావాలని ఆ విధంగా అందరూ సమానులు కావాలని వారనుకుంటున్నారు. కనుక వారు అల్లాహ్ మార్గంలో హిజ్రత్ చేసి రానంత వరకూ వారిలో ఎవరినీ మిత్రులుగా చేసుకోవద్దు. వారు అలా చేయని పక్షంలో వారు ఎక్కడ కనపడితే అక్కడ వారిని పట్టుకొని వధించండి. వారిలో ఎవరినీ మిత్రులుగా, సహాయకులుగా చేసుకోకండి. (89) అయితే మీతో ఒప్పందం కుదుర్చుకున్న వర్గంతో చేరిపోయిన కపటులు, ఇంకా మీ వద్దకు మానసికంగా విసిగిపోయి, మీకు వ్యతిరేకంగా గానీ, తమ జాతి వారితో గానీ పోరాడని కపటులు ఈ ఆజ్ఞ నుండి మినహాయించబడ్డారు. అల్లాహ్ కోరితే వారికి మీ పై ఆధిక్యత నిచ్చేవాడే. దాంతో వారు మీతో పోరాడేవారే. ఇప్పుడు వారు యుద్ధానికి ఆమోదించక, రంగం నుండి తప్పుకుని మీతో రాజీకి సిద్ధపడితే వారి మీద చెయ్యి చేసుకోవడానికి అల్లాహ్ మీకు అవకాశం మిగల్చలేదు. (90) ఇంకా మీకు మరో రకం కపటులు కూడా తారసపడతారు. వారు మీతోనూ తమ జాతి వారితోనూ శాంతియుతంగా ఉండగోరుతారు, కాని, వారికి అవకాశం దొరికిందా వెంటనే వారు ముందుకు దూకుతారు. ఇటువంటి కపటులు మీతో పోరుకు దూరంగా ఉండపోతే, రాజీకి సిద్ధపడకపోతే, తమ చేతిని (యుద్ధం నుండి) ఆపుకోకపోయినట్లయితే వారు ఎక్కడ ఉన్నా ఖైదు చేయండి. వారిని వధించండి. ఇటువంటి వారి కోసం మేము పూర్తి స్వేచ్ఛ నిచ్చాము.

فَمَا لَكُمْ فِي
الْمُنٰفِقِيْنَ فِئَتَيْنِ وَاللّٰهُ اَرْكَسَهُمْ بِمَا كَسَبُوْا ؕ
اَتُرِيْدُوْنَ اَنْ تَهْدُوْا مَنْ اَضَلَّ اللّٰهُ ؕ وَمَنْ يُّضْلِلِ
اللّٰهُ فَلَنْ تَجِدَ لَهٗ سَبِيْلًا ۝ وَدُّوْا لَوْ تَكْفُرُوْنَ
كَمَا كَفَرُوْا فَتَكُوْنُوْنَ سَوَآءً فَلَا تَتَّخِذُوْا مِنْهُمْ
اَوْلِيَآءَ حَتّٰى يُهَاجِرُوْا فِيْ سَبِيْلِ اللّٰهِ ؕ فَاِنْ تَوَلَّوْا
فَخُذُوْهُمْ وَاقْتُلُوْهُمْ حَيْثُ وَجَدْتُّمُوْهُمْ ۪ وَلَا
تَتَّخِذُوْا مِنْهُمْ وَلِيًّا وَّلَا نَصِيْرًا ۝ اِلَّا الَّذِيْنَ
يَصِلُوْنَ اِلٰى قَوْمٍۢ بَيْنَكُمْ وَبَيْنَهُمْ مِّيْثَاقٌ اَوْ جَآءُوْكُمْ
حَصِرَتْ صُدُوْرُهُمْ اَنْ يُّقَاتِلُوْكُمْ اَوْ يُقَاتِلُوْا
قَوْمَهُمْ ؕ وَلَوْ شَآءَ اللّٰهُ لَسَلَّطَهُمْ عَلَيْكُمْ فَلَقٰتَلُوْكُمْ ۚ
فَاِنِ اعْتَزَلُوْكُمْ فَلَمْ يُقَاتِلُوْكُمْ وَاَلْقَوْا اِلَيْكُمُ
السَّلَمَ ۙ فَمَا جَعَلَ اللّٰهُ لَكُمْ عَلَيْهِمْ سَبِيْلًا ۝
سَتَجِدُوْنَ اٰخَرِيْنَ يُرِيْدُوْنَ اَنْ يَّاْمَنُوْكُمْ وَ
يَاْمَنُوْا قَوْمَهُمْ ؕ كُلَّمَا رُدُّوْٓا اِلَى الْفِتْنَةِ اُرْكِسُوْا
فِيْهَا ۚ فَاِنْ لَّمْ يَعْتَزِلُوْكُمْ وَيُلْقُوْٓا اِلَيْكُمُ السَّلَمَ
وَيَكُفُّوْٓا اَيْدِيَهُمْ فَخُذُوْهُمْ وَاقْتُلُوْهُمْ حَيْثُ
ثَقِفْتُمُوْهُمْ ؕ وَاُولٰٓئِكُمْ جَعَلْنَا لَكُمْ عَلَيْهِمْ سُلْطٰنًا
مُّبِيْنًا ۝ وَمَا كَانَ لِمُؤْمِنٍ اَنْ يَّقْتُلَ مُؤْمِنًا اِلَّا
خَطَـًٔا ۚ وَمَنْ قَتَلَ مُؤْمِنًا خَطَـًٔا فَتَحْرِيْرُ رَقَبَةٍ
مُّؤْمِنَةٍ وَّدِيَةٌ مُّسَلَّمَةٌ اِلٰٓى اَهْلِهٖٓ اِلَّآ اَنْ
يَّصَّدَّقُوْا ؕ فَاِنْ كَانَ مِنْ قَوْمٍ عَدُوٍّ لَّكُمْ وَهُوَ
مُؤْمِنٌ فَتَحْرِيْرُ رَقَبَةٍ مُّؤْمِنَةٍ ؕ وَاِنْ كَانَ
مِنْ قَوْمٍۢ بَيْنَكُمْ وَبَيْنَهُمْ مِّيْثَاقٌ فَدِيَةٌ
مُّسَلَّمَةٌ اِلٰٓى اَهْلِهٖ وَتَحْرِيْرُ رَقَبَةٍ مُّؤْمِنَةٍ ۚ

فَمَن لَّمْ يَجِدْ فَصِيَامُ شَهْرَيْنِ مُتَتَابِعَيْنِ تَوْبَةً
مِّنَ اللَّهِ ۗ وَكَانَ اللَّهُ عَلِيمًا حَكِيمًا ﴿٩٢﴾ وَمَن
يَقْتُلْ مُؤْمِنًا مُّتَعَمِّدًا فَجَزَاؤُهُ جَهَنَّمُ خَالِدًا
فِيهَا وَغَضِبَ اللَّهُ عَلَيْهِ وَلَعَنَهُ وَأَعَدَّ لَهُ عَذَابًا
عَظِيمًا ﴿٩٣﴾ يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا إِذَا ضَرَبْتُمْ
فِي سَبِيلِ اللَّهِ فَتَبَيَّنُوا وَلَا تَقُولُوا لِمَنْ أَلْقَىٰ
إِلَيْكُمُ السَّلَامَ لَسْتَ مُؤْمِنًا تَبْتَغُونَ عَرَضَ
الْحَيَاةِ الدُّنْيَا فَعِندَ اللَّهِ مَغَانِمُ كَثِيرَةٌ ۚ كَذَٰلِكَ
كُنتُم مِّن قَبْلُ فَمَنَّ اللَّهُ عَلَيْكُمْ فَتَبَيَّنُوا ۚ إِنَّ
اللَّهَ كَانَ بِمَا تَعْمَلُونَ خَبِيرًا ﴿٩٤﴾ لَّا يَسْتَوِي
الْقَاعِدُونَ مِنَ الْمُؤْمِنِينَ غَيْرُ أُولِي الضَّرَرِ وَ
الْمُجَاهِدُونَ فِي سَبِيلِ اللَّهِ بِأَمْوَالِهِمْ وَأَنفُسِهِمْ
فَضَّلَ اللَّهُ الْمُجَاهِدِينَ بِأَمْوَالِهِمْ وَأَنفُسِهِمْ
عَلَى الْقَاعِدِينَ دَرَجَةً ۚ وَكُلًّا وَعَدَ اللَّهُ
الْحُسْنَىٰ ۚ وَفَضَّلَ اللَّهُ الْمُجَاهِدِينَ عَلَى الْقَاعِدِينَ
أَجْرًا عَظِيمًا ﴿٩٥﴾ دَرَجَاتٍ مِّنْهُ وَمَغْفِرَةً وَرَحْمَةً ۚ
وَكَانَ اللَّهُ غَفُورًا رَّحِيمًا ﴿٩٦﴾

(91) ఒక విశ్వాసిని వధించడం, మరొక విశ్వాసికి శోభించదు. అయితే పొరపాటున ఒక విశ్వాసిని హత్య చేస్తే పరిహారంగా ఒక విశ్వాసి అయిన బానిసను విడుదల చేయాలి. ఇంకా మృతుని వారసులకు రక్త పరిహారం కూడా చెల్లించాలి. ఒక వేళ అతన్ని క్షమించడం జరిగితే అక్కర లేదు. మృతుడు విశ్వాసియే అయి వుండి మీ శత్రువర్గానికి చెందినవాడయితే కేవలం ఒక ముస్లిం బానిసను విడుదల చేయాలి. ఒక వేళ మీతో ఒప్పందం కుదుర్చుకున్న వర్గం వారికి సంబంధించినవాడయితే వారసులకు వసియ్యత్ చెల్లించాలి. దానితోపాటు ముస్లిం బానిసనూ విడుదల చేయవలసి వుంటుంది. హంతకునికి స్తోమత లేని పక్షంలో వరుసగా రెండు మాసాలు ఉపవాసం పాటించాలి. తౌబా చేసి అల్లాహ్‌ను వేడుకునే పద్ధతి ఇదే. అల్లాహ్ సర్వజ్ఞాని, గొప్ప వివేకి. (92) ఒక విశ్వాసిని ఉద్దేశ్య పూర్వకంగా హత్య చేసినందుకు శిక్ష నరకమే. అందులో వాడు శాశ్వతంగా వుంటాడు. అతడిపై అల్లాహ్ ఆగ్రహం, ఆయన అభిశాపం. అల్లాహ్ అతడి కోసం గొప్ప శిక్షను సిద్ధంగా వుంచాడు. (93) విశ్వాసులారా ! మీరు అల్లాహ్ మార్గంలో (జిహాద్ కోసం బయలు దేరినప్పుడు) ప్రయాణిస్తున్నప్పుడు ఎవరైనా మీకు సలామ్ చేస్తే అతడిని నీవు విశ్వాసివి కావు అని అనకండి. అతడి గురించి కనుక్కోండి. మీరు గనక ప్రాపంచిక ఆస్తి కోరుతున్నట్లయితే అల్లాహ్ దగ్గర ఎన్నో యుద్ధ ప్రాప్తి ఆస్తులు వున్నాయి. ఇంతకు పూర్వం మీ పరిస్థితి అలాగే వుండేది. మీకు అల్లాహ్ ఉపకారం చేశాడు. కాబట్టి వివరంగా కనుక్కోండి. నిస్సందేహంగా మీరు చేస్తున్నదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు. (94) ఎటువంటి కారణమూ లేకుండా జిహాద్‌లో పాల్గొనకుండా ఆగిపోయినవారు, మరియు తమ ధన ప్రాణాలతో అల్లాహ్ మార్గంలో జిహాద్ చేసే వారు సమానులు కాజాలరు. ప్రతి ఒక్కరికీ మేలు చేస్తానని వాగ్దానం చేసి వున్నప్పటికీ తమ ధన, ప్రాణాలతో జిహాద్ చేసేవారికి, ఆగిపోయిన వారి కన్నా ఎక్కువ హోదా కలిగించాడు. కనుక ఆగిపోయిన వారి కన్నా జిహాద్‌లో పాల్గొన్నవారికి అల్లాహ్ వద్ద గొప్ప ప్రతిఫలం వుంది. (95) వారి కోసం అల్లాహ్ వద్ద గొప్ప ప్రతిఫలం వుంది. (95) వారి కోసం అల్లాహ వద్ద గొప్ప స్థానాలు ఉన్నాయి. మన్నింపు కారుణ్యం కూడా. అల్లాహ్ గొప్పగా మన్నించేవాడు. మరియు కరుణించేవాడూనూ. (96).

**ఆయతుల సంబంధం**

ఇంతకు పూర్వపు ఆయతులలో నిరాశ్రయులు, బలహీనులు, నిస్సహాయులు అయిన వారికి సహాయంగా వారిని హింసా దౌర్జన్యాల నుండి రక్షించడానికి జిహాద్ చెయ్యమని అల్లాహ్ ముస్లింలను ఆదేశించాడు. ఈ ఆయతులలో ముజాహిదీన్ (దైవ మార్గంలో పోరాడేవారి) కి లభించే పుణ్యం, ప్రతిఫలం గురించి చెప్పబడుతోంది. ప్రపంచంలో వారికి విజయం లభిస్తుందని, పరలోకంలో పాపాల నుండి మన్నింపు గురంచి మరియు స్వర్గం లభిస్తుందన్న వాగ్దానం గురించి చెప్పబడుతోంది.

**88-91 ఆయతుల వివరణ :**

88- హజ్రత్ జైద్ బిన్ సాబిత్ (రజి) అంటున్నారు. ''దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఉహద్ వైపుకు బయలు దేరినపుడు కొందరు (కపటులు) ఆయన్ని వదలి మదీనాకు తిరిగివచ్చారు. అలా తిరిగి వచ్చిన వారి విషయంలో సహబాలలో రెండు వర్గాలు ఏర్పడ్డాయి. మనం వారితో (నూ) పోరాడదాం అని ఒకరంటే, పోరాడము అని మరొకరు అన్నారు. అప్పుడు ఈ ఆయత్ అవతరించింది అంటే వధించదగిన వారు అన్న మాట (బుఖారీ) నిరంతరం మంకుపట్టు, సత్య తిరస్కారాలకు బదులుగా వారి హృదయాలపై ముద్ర వేయబడింది. మదీనా చుట్టుప్రక్కల వ్యాపించి వున్న తెగలకు చెందిన కపటుల వర్గం కూడా ఒకటి వుండేది. వీరు ముస్లింల పట్ల శ్రేయోభిలాష, ప్రేమాభిమానాలు ప్రదర్శించేవారు. వారికి ఒక ప్రమాణం నిర్ణయించబడింది. వారు హిజ్రత్ చేసి దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం దగ్గరకు వచ్చేస్తే వారిని తమ ధార్మిక సోదరులుగా భావించాలి. వారు శక్తి కలిగి వుండీ ఈ త్యాగం చెయ్యకపోతే వారిని ఎంతమాత్రం నమ్మవద్దు. ఇటువంటి వారు తిరస్కారుల వెంట మీకు వ్యతిరేకంగా యుద్ధానికి సిద్ధపడితే వారిని వధించడానికి ఏ మాత్రం వెనుకాడకండి.

హుదైబియా సంధి సందర్భంగా ముస్లింలు తిరస్కారులతో ఒప్పందం చేసుకున్నట్లుగా, ఏదయినా శాంతి ఒప్పందం కుదుర్చుకున్న కపటులకు ఈ ఆదేశం వర్తించదు. ఇంకా వీరు కాక ఎవరి పక్షానా పోరాడకుండా అంటే తమ వర్గం వారికి వ్యతిరేకంగా మీ పక్షాన, లేక మీకు వ్యతిరేకంగా తమ వర్గం పక్షాన పోరాటంలో పాల్గొనడానికి ఇష్టపడరు.

ఇటువంటి కపటులతో యుద్ధం ప్రమాదకరం కూడా కావచ్చు. అంటే వారు యుద్ధం పట్ల విముఖులై ప్రక్కకు తప్పుకున్నప్పుడు మీరు వారితో పోరాడితే వారు కూడా సక్రమంగా తమ జాతి వారితో కలసి మీకు వ్యతిరేకంగా పోరాడతారు. మీ శత్రువుల బలాన్ని పెంచేస్తారు. వీరు అత్యంత నికృష్టులయిన కపటులు. తమ ఇష్టం వచ్చినట్లుగా డబ్బా కొట్టుకుంటారు. అదను చిక్కితే ఇస్లాం పట్ల శత్రుత్వంలో ఏ లోటూ రానీయరు. వారి శాంతి కాంక్ష మూడు విధాలుగా సాధ్యమవుతుంది. ఒకటి ముస్లింలతో సంధి కుదుర్చుకోడం, రెండు, తిరస్కారుల సైన్యం లో చేరకపోవటం. మూడవది. ఒక వేళ వీరు తప్పనిసరిగా యుద్ధం చేయవలసి వస్తే తమ చేతిని ఆపి వుంచడం అంటే క్రియాత్మకంగా యుద్ధంలో చేరకపోవడం. ఈ మూడు విషయాలూ వారిలో కనబడకపోతే వారి సంకల్పంలో ఏదో లోపం వున్నట్లే. వారు శాంతి ప్రియత్వం ముసుగులో మోసంతో ముస్లింలపై పగ తీర్చుకోవాలనుకుంటున్నారు అన్నమాట. కాబట్టి ఇటువంటి కపటులను వీలు దొరికినప్పుడల్లా అందరికన్నా ముందుగా వారిని హత్య చేసి అంతం చేయడమే తగిన చికిత్స. (తయస్సురుల్ ఖుర్ఆన్).

92–తిరస్కారులతో యుద్ధానికి ఆదేశం వెలువడినట్లయితే ఎవరినయినా తిరస్కారిగా భావించి ముస్లింలు వధించవచ్చు. ఆ తర్వాత వధించబడిన వ్యక్తి ముస్లిం అని తెలియవచ్చు. కనుక ఈ ఆయతులలో ముస్లింను వధించే ఆదేశం వివరించబడింది. (కబీర్) ఆయత్‌లో 'అయితే' అన్న విధింపు వుంది. ఎట్టి పరిస్థితులలోనూ ముస్లింను హత్య చెయ్యడం ధర్మ సమ్మతం కాదు. అయితే ఒక వేళ పొరపాటున చంపబడితే అందుక కఫీరా (పరిహారం)చెల్లించాలి. దాని గురించి తరువాత చెప్పబడిన ఆయతు అవతరణకు గల కారణంలో వివిధ ఉల్లేఖనాలు ప్రస్తావించబడ్డాయి. ఇలా ఉల్లేఖించబడింది. అయ్యాష్‌బిన్ అబీ రబియ ముస్లిం అయిన తర్వాత హిజ్రత్ చేసి మదీనాకు వచ్చాడు. ఇది దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం హిజ్రత్ చేయక ముందు జరిగిన సంఘటన. కనుక అబూజహల్ మరియుహారిస్ బిన్ జైద్, అబీ ఉత్బ మదీనాకు వచ్చి అతడ్ని వాపసు తీసుకువెళ్ళారు. మక్కా చేరిన తర్వాత అతడ్ని కొరడాలతో కొట్టారు. అతడి తోలు తిత్తిని లాక్కున్నారు. అయాష్ హారిస్ తో అన్నాడు. ''అబూజహల్ నా తల్లి తరపున సోదరుడు.నువ్వెవరు నన్ను కొట్టడానికి ? నాకు ఒంటరిగా చిక్కితే నిన్ను కడతేరుస్తాను. అని ప్రతిజ్ఞ చేశాడు. తర్వాత హారిస్ కూడా ముస్లిం అయ్యాడు. ఆ విషయం అయాష్‌కు తెలియదు. అతడు కూడా బహుశా హిజ్రత్ చేసి మదీనాకు వస్తుండగా అయాష్ అతడ్ని వధించాడు. తర్వాత హారిస్ ముస్లిం అయిన విషయం తెలిసి జరిగిన దానికి పశ్చాత్తాపం చెందాడు. అప్పుడు ఈ ఆయత్ అవతరించింది అంటే ఈ విధంగా ఎవరైనా ముస్లిం పొరపాటున చంపబడితే అందుకు సంబంధించి రెండు ఆదేశాలువున్నాయి. ఒకటి కఫీరా (కబీర్ షౌకానీ), రెండవది రక్త పరిహారం, కఫీరా (ప్రాయశ్చిత్తం) గా ముస్లిం బానిసను విడుదల చెయ్యాలి. ఒక వేళ అంత స్తోమత లేకపోయినట్లయితే రెండు మాసాలు నిరంతర ఉపవాసం పాటించాలి. అతడి వారసులకు పరిహారం చెల్లించాలి. కప్ఫారా ఎట్టి పరిస్థితిలోనూ రద్దు కాదు. అయితే హతుని వారసులు కూడా ముస్లింలు అయినా, లేక కాఫిర్‌లు అయినప్పటికీ వారితో ఒప్పందం జరిగి వున్నా లేక జిమ్మీలు అయినా అప్పుడు సాధ్యపడుతుంది.రాబోయే ఆయతులలో వివరించబడనుంది.

93– ఎవరయినా తెలిసి వుండీ కావాలనే ముస్లింనుహత్య చేస్తే అందుకు శిక్ష శాశ్వత నరకం. అల్లాహ్ ఆగ్రహం, ఆయన ధూత్కారం, (తర్జుమానుల్ ఖుర్‌ఆన్)

94– ఈ ఆయత్ అవతరణలోని కారణంలోఇమామ్ అహ్మద్, బుఖారీ, గారలు ఇబ్నె అబ్బాస్ (రజి) నుండి ఉల్లేఖించారు. దాని భావం, బనూ సలీం తెగలోని ఒక వ్యక్తి తన మేకలను మేపుతున్నాడు. కొందరు సహబాలు అటుగా వచ్చారు. అతడు వారికి సలామ్ చేశాడు. కాని సహబాలు ఈ వ్యక్తి తన ప్రాణాలను, తన మేకలను దక్కించుకోవడానికి తమకు సలామ్ చేస్తున్నాడని భావించి అతడ్ని వధించారు. అతడి మేకలను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం వద్దకు తెచ్చారు. అప్పుడు అల్లాహ్ ఈ ఆయత్‌ను అవతరింపచేశాడు.

95–మునుపటి ఆయతులలో విశ్వాసులను జిహాద్ కోసం ప్రేరేపించడం జరిగింది. ఇప్పుడు అందుకు లభించే హోదాల గురించి ప్రస్తావించబడుతోంది. ఇక్కడ ముజాహిద్‌లు అంటే బదరు యుద్ధంలో పాల్గొన్న వారు, మరియు ఏదో కారణం చేత జిహాద్‌లో పాల్గొనలేకపోయినవారు.

బుఖారీ బరాబిన్ ఆజిబ్ (రజి) నుండి ఉల్లేఖించారు.'' ఈ ఆయత్ అవతరణ జరిగినప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం జైద్ బిన్ సాబిత్ ను పిలిచి వ్రాయించారు.

అబ్దుల్లాబిన్ ఉమ్మెమక్తూమ్ అంధుడయిన సహాబీ, ఈయన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం వెనుక నిలబడ్డారు. దైవ ప్రవక్తా ! (స) అల్లాహ్ సాక్షి ! నేను గనక జిహాద్ చేయగలిగితే తప్పక చేస్తాను అన్నప్పుడు వెంటనే ''(గైరు ఊలియజ్జరరు) అవతరించింది.''

దీనిని అనస్ బిన్ మాలిక్ (రజి) గారి ఈ హదీసు మరింత ప్రస్ఫుటపరుస్తోంది. దీనిని అహ్మద్, బుఖారీ, మరియు అబూదావూద్ ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తబూక్ యుద్ధం నుండి తిరిగి వస్తూ దారిలో అన్నారు, '' పూర్తి ప్రయాణంలో మీ వెంట వుండిన వారు కొందరు మదీనాలో వుండి పోయారు.'' సహబా అడిగారు, '' దైవ ప్రవక్తా ! వారు మదీనాలో వుండిపోయ్యారా ! ఆయన (సల్లం) జవాబిచ్చారు,'' అవును. వారిని ఏదో కారణం, వారు రాకుండా అడ్డుపడింది.''

ఈ ఆయత్‌లో జిహాద్‌లో పాల్గొన్న వారికి గల గొప్ప ప్రతిఫలం గురించిన వివరం వుంది. బుఖారీ, ముస్లిం గారలు అబూసయీద్ ఖుద్రీ (రజి), నుండి ఉల్లేఖించారు,'' దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం సెలవిచ్చారు,'' స్వర్గంలో నూరు (100) ఉన్నత స్థానాలున్నాయి. వాటిని అల్లాహ్ ముజాహిద్‌ల కోసం తయారు చేశాడు. ప్రతి రెండు స్థానాల మధ్య భూమీ ఆకాశాల దూరం వుంది.''

పండితులు జిహాద్‌కు సంబంధించిన ఈ ఆయత్‌ను ఆధారం చేసుకుని జిహాద్ తప్పనిసరిగా చేయవలసిన ఫర్జ్ (విధి) కాదన్నారు. తప్పని సరి విధియే అయి వుంటే ఆగిపోయిన వారికి శ్రేష్టత గురించి ఎటువంటి ప్రస్తావన ఉండేది కాదు. జిహాద్‌లో పాల్గొనని వారు చేస్తూ వుండే పనులన్నింటికంటే జిహాద్ ఉత్తమం అన్న విషయం కూడ ఈ ఆయత్‌లో స్పష్టమవుతోంది. స్యూతీ ''అలాకైల్'' లో వ్రాశారు. ఈ ఆయత్‌లో ముజాహిదీన్ కు ఇతరులందరికంటే శ్రేష్టత ఇవ్వబడింది. ఇంకా జిహాద్‌లో పాల్గొనే విషయంలో ఏదైనా షరీయత్‌పరమైన అభ్యంతరం వుంటే, జిహాద్‌లో పాల్గొనలేకపోయిన వారికి కూడా ముజాహిదీన్ లకు లభించే స్థానమే లభిస్తుందని కూడా ఈ ఆయత్‌లో చెప్పబడింది.

---

**97-113 ఆయత్‌ల అనువాదం**

తమ పై తాము జులుం చేసుకుంటూ వున్న వారు, దైవ దూతలు వారి ఆత్మలను వశపరచుకోవటానికి వచ్చినపుడు వారిని అడుగుతారు, '' మీరు ఏ పరిస్థితికి లోనయి వున్నారు ? వారంటారు, '' మేము భూమి పై బలహీనులం, నిస్సహాయులం '' జవాబుగా దూతలు అంటారు, '' అల్లాహ్ భూమి మీరు హిజ్రత్ చేయగలిగినంత విశాలంగా లేదా ? ఇటువంటి వారి నివాసం నరకం. అది బహు చెడ్డ నివాసం (97) కాని వాస్తవానికి బలహీనులు, నిస్సహాయులు అయిన పురుషులు, స్త్రీలకు అక్కడి నుండి, వెడలిపోయేందుకు మార్గం, ఉపాయం లేకపోయింది.

إِنَّ الَّذِينَ تَوَفّٰهُمُ
الْمَلٰٓئِكَةُ ظَالِمِيٓ أَنْفُسِهِمْ قَالُوا فِيمَ كُنْتُمْ ۖ
قَالُوا كُنَّا مُسْتَضْعَفِينَ فِي الْأَرْضِ ۚ قَالُوٓا أَلَمْ
تَكُنْ أَرْضُ اللّٰهِ وَاسِعَةً فَتُهَاجِرُوا فِيهَا ۚ
فَأُولٰٓئِكَ مَأْوٰىهُمْ جَهَنَّمُ ۖ وَسَآءَتْ مَصِيرًا ۝
إِلَّا الْمُسْتَضْعَفِينَ مِنَ الرِّجَالِ وَالنِّسَآءِ وَ
الْوِلْدَانِ لَا يَسْتَطِيعُونَ حِيلَةً وَلَا يَهْتَدُونَ
سَبِيلًا ۝ فَأُولٰٓئِكَ عَسَى اللّٰهُ أَنْ يَعْفُوَ عَنْهُمْ ۚ
وَكَانَ اللّٰهُ عَفُوًّا غَفُورًا ۝ وَمَنْ يُهَاجِرْ فِي
سَبِيلِ اللّٰهِ يَجِدْ فِي الْأَرْضِ مُرٰغَمًا كَثِيرًا

وَسَعَةً ۚ وَمَنْ يَّخْرُجْ مِنْ بَيْتِهٖ مُهَاجِرًا اِلَى
اللّٰهِ وَرَسُوْلِهٖ ثُمَّ يُدْرِكْهُ الْمَوْتُ فَقَدْ وَقَعَ
اَجْرُهٗ عَلَى اللّٰهِ ۗ وَكَانَ اللّٰهُ غَفُوْرًا رَّحِيْمًا ﴿١٠٠﴾
وَاِذَا ضَرَبْتُمْ فِى الْاَرْضِ فَلَيْسَ عَلَيْكُمْ جُنَاحٌ
اَنْ تَقْصُرُوْا مِنَ الصَّلٰوةِ ۖ اِنْ خِفْتُمْ اَنْ يَّفْتِنَكُمُ
الَّذِيْنَ كَفَرُوْا ۗ اِنَّ الْكٰفِرِيْنَ كَانُوْا لَكُمْ عَدُوًّا
مُّبِيْنًا ﴿١٠١﴾ وَاِذَا كُنْتَ فِيْهِمْ فَاَقَمْتَ لَهُمُ الصَّلٰوةَ
فَلْتَقُمْ طَآئِفَةٌ مِّنْهُمْ مَّعَكَ وَلْيَاْخُذُوْٓا اَسْلِحَتَهُمْ ۚ
فَاِذَا سَجَدُوْا فَلْيَكُوْنُوْا مِنْ وَّرَآئِكُمْ ۖ وَلْتَاْتِ
طَآئِفَةٌ اُخْرٰى لَمْ يُصَلُّوْا فَلْيُصَلُّوْا مَعَكَ
وَلْيَاْخُذُوْا حِذْرَهُمْ وَاَسْلِحَتَهُمْ ۚ وَدَّ الَّذِيْنَ
كَفَرُوْا لَوْ تَغْفُلُوْنَ عَنْ اَسْلِحَتِكُمْ وَاَمْتِعَتِكُمْ
فَيَمِيْلُوْنَ عَلَيْكُمْ مَّيْلَةً وَّاحِدَةً ۗ وَلَا جُنَاحَ
عَلَيْكُمْ اِنْ كَانَ بِكُمْ اَذًى مِّنْ مَّطَرٍ اَوْ كُنْتُمْ
مَّرْضٰٓى اَنْ تَضَعُوْٓا اَسْلِحَتَكُمْ ۚ وَخُذُوْا حِذْرَكُمْ ۗ
اِنَّ اللّٰهَ اَعَدَّ لِلْكٰفِرِيْنَ عَذَابًا مُّهِيْنًا ﴿١٠٢﴾ فَاِذَا
قَضَيْتُمُ الصَّلٰوةَ فَاذْكُرُوا اللّٰهَ قِيٰمًا وَّقُعُوْدًا وَّ
عَلٰى جُنُوْبِكُمْ ۚ فَاِذَا اطْمَاْنَنْتُمْ فَاَقِيْمُوا الصَّلٰوةَ ۚ
اِنَّ الصَّلٰوةَ كَانَتْ عَلَى الْمُؤْمِنِيْنَ كِتٰبًا مَّوْقُوْتًا ﴿١٠٣﴾
وَلَا تَهِنُوْا فِى ابْتِغَآءِ الْقَوْمِ ۗ اِنْ تَكُوْنُوْا تَاْلَمُوْنَ
فَاِنَّهُمْ يَاْلَمُوْنَ كَمَا تَاْلَمُوْنَ ۚ وَتَرْجُوْنَ مِنَ اللّٰهِ
مَا لَا يَرْجُوْنَ ۗ وَكَانَ اللّٰهُ عَلِيْمًا حَكِيْمًا ﴿١٠٤﴾ اِنَّآ
اَنْزَلْنَآ اِلَيْكَ الْكِتٰبَ بِالْحَقِّ لِتَحْكُمَ بَيْنَ النَّاسِ
بِمَآ اَرٰىكَ اللّٰهُ ۗ وَلَا تَكُنْ لِّلْخَآئِنِيْنَ خَصِيْمًا ﴿١٠٥﴾
وَّاسْتَغْفِرِ اللّٰهَ ۗ اِنَّ اللّٰهَ كَانَ غَفُوْرًا رَّحِيْمًا ﴿١٠٦﴾
وَلَا تُجَادِلْ عَنِ الَّذِيْنَ يَخْتَانُوْنَ اَنْفُسَهُمْ ۗ اِنَّ

(98) అల్లాహ్ గొప్పగా క్షమించేవాడు, మన్నించేవాడు కనుక ఇటువంటి వారిని క్షమించివేస్తాడని ఆశించవచ్చు
(99) అల్లాహ్ మార్గంలో హిజ్రత్ చేసిన వాడు భూమి మీద చాలా స్థలాన్ని, అవకాశాన్నీ పొందగలుగుతాడు, అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త తరపున తన యింటి నుండి హిజ్రత్ చేస్తూ బయలు దేరితే (దారిలో) అతనికి మరణం సంభవిస్తే అల్లాహ్ వద్ద అతడి ప్రతిఫలం రుజువు పర్చబడింది. ఆయన ఎంతో మన్నించేవాడు, కనికరించేవాడూను.
(100) మీరు భూమిపై ప్రయాణం చేస్తున్నప్పుడు మీరు నమాజును ముక్తసరి చేసుకుంటే అభ్యంతరం ఏమీ లేదు. (ప్రత్యేకించి) మిమ్మల్ని కాఫిర్లు వేధింపుకు గురి చేస్తారేమోనన్న అనుమానం వున్నప్పుడు (ఇలా చేయవచ్చు) కాఫిర్లు మీ బహిరంగ శత్రువులు కనుక
(101) మీరు ముస్లింలలో వున్నప్పుడు, మీరు (యుద్ధంలో) వారి చేత నమాజ్ చేయిస్తూ నిలబడినప్పుడు మీ ఆయుధాలు దగ్గర వుంచుకోండి. ఈ వర్గం సజ్దా చేసిన తర్వాతవెనక్కి రావాలి. ఇప్పటి వరకు నమాజ్ చేయని మరోవర్గం ముందుకు రావాలి. మీతో పాటు నమాజ్‌లో పాల్గొనాలి. వారు కూడా తమ రక్షణ సామాగ్రి, ఆయుధాలు వెంట వుంచుకోవాలి. మీరు మీ సామాగ్రి మీ ఆయుధాల పట్ల ఏమారి వుండాలని కాఫిర్లు కోరుతున్నారు. తద్వారా వారు మీ పై ఒక్కసారిగా విరుచుకు పడాలని చూస్తున్నారు. అయితే వర్షం కారణంగా లేక వ్యాధి కారణంగా ఆయుధాలు ధరించడం ఇబ్బంది కరంగా భావిస్తుంటే వాటిని తీసి ప్రక్కన పెట్టుకుంటే అభ్యంతరం లేదు. అయినా మీ రక్షణ విషయంలో అప్రమత్తంగా వుండండి. నిస్సందేహంగా అల్లాహ్, తిరస్కారుల కోసం అవమాన భరిత శిక్షను సిద్ధం చేసి వుంచాడు.
(102) తర్వాత మీరు నమాజ్ పూర్తి చేసుకున్న తర్వాత, లేచి నిలబడి వున్నా కూర్చుండి వున్నా, పరుండి వున్నా అన్ని స్థితులలోనూ అల్లాహ్‌ను స్మరించండి. స్థిమితం చిక్కినప్పుడు పూర్తి నమాజ్

اللّٰهَ لَا يُحِبُّ مَنْ كَانَ خَوَّانًا اَثِيْمًا ۝ يَّسْتَخْفُوْنَ
مِنَ النَّاسِ وَلَا يَسْتَخْفُوْنَ مِنَ اللّٰهِ وَهُوَ مَعَهُمْ
اِذْ يُبَيِّتُوْنَ مَا لَا يَرْضٰى مِنَ الْقَوْلِ ؕ وَكَانَ
اللّٰهُ بِمَا يَعْمَلُوْنَ مُحِيْطًا ۝ هٰۤاَنْتُمْ هٰۤؤُلَاۤءِ جٰدَلْتُمْ
عَنْهُمْ فِى الْحَيٰوةِ الدُّنْيَا ۟ فَمَنْ يُّجَادِلُ اللّٰهَ
عَنْهُمْ يَوْمَ الْقِيٰمَةِ اَمْ مَّنْ يَّكُوْنُ عَلَيْهِمْ وَكِيْلًا ۝
وَمَنْ يَّعْمَلْ سُوْۤءًا اَوْ يَظْلِمْ نَفْسَهٗ ثُمَّ يَسْتَغْفِرِ
اللّٰهَ يَجِدِ اللّٰهَ غَفُوْرًا رَّحِيْمًا ۝ وَمَنْ يَّكْسِبْ
اِثْمًا فَاِنَّمَا يَكْسِبُهٗ عَلٰى نَفْسِهٖ ؕ وَكَانَ اللّٰهُ
عَلِيْمًا حَكِيْمًا ۝ وَمَنْ يَّكْسِبْ خَطِيْٓـَٔةً اَوْ اِثْمًا ثُمَّ
يَرْمِ بِهٖ بَرِيْۤـًٔا فَقَدِ احْتَمَلَ بُهْتَانًا وَّاِثْمًا مُّبِيْنًا ۝
وَلَوْلَا فَضْلُ اللّٰهِ عَلَيْكَ وَرَحْمَتُهٗ لَهَمَّتْ
طَّاۤىِٕفَةٌ مِّنْهُمْ اَنْ يُّضِلُّوْكَ ؕ وَمَا يُضِلُّوْنَ اِلَّاۤ
اَنْفُسَهُمْ وَمَا يَضُرُّوْنَكَ مِنْ شَيْءٍ ؕ وَاَنْزَلَ اللّٰهُ
عَلَيْكَ الْكِتٰبَ وَالْحِكْمَةَ وَعَلَّمَكَ مَا لَمْ تَكُنْ
تَعْلَمُ ؕ وَكَانَ فَضْلُ اللّٰهِ عَلَيْكَ عَظِيْمًا ۝

చెయ్యండి. నిస్సందేహంగా విశ్వాసులకు నమాజ్ దాని నిర్ణీత వేళలలో విధిగా నిర్ణయించబడింది. (103) ఇంకా వ్యతిరేకులను వెన్నాడటంలో బలహీనత ప్రదర్శించకండి. మీకు గనక దుఃఖం కలిగిస్తే మీకు కలిగిన దుఃఖం లాంటి దాన్నే వారికీ కలిగించండి. మీరు అల్లాహ్ నుండి కూడా (పుణ్యం, ప్రతిఫలాల) ఆశాభావం కలిగి వుంటారు. వారు (శత్రువులు) ఆశాభావం కలిగి వుండరు. అల్లాహ్ సమస్తం ఎరిగిన వాడు, వివేకం గలవాడు. (104) (ఓ ప్రవక్తా !) నిస్సందేహంగా మేము మీ పై సత్య గ్రంథాన్ని అవతరింపచేశాము. తద్వారా అల్లాహ్ ప్రసాదించిన దూరదృష్టిని అనుసరించి ప్రజల మధ్య తీర్పు చెయ్యాలని. మీరు అవినీతి పరులను సమర్థిస్తూ తగవు పడకూడదు. (105) అల్లాహ్‌ను మన్నింపుకోరండి. అల్లాహ్ నిస్సందేహంగా మన్నించేవాడూ కనికరించేవాడూను. (106) తమకు తాము అన్యాయం చేసుకునే వారిని సమర్థిస్తూ తగవులాడరాదు. అల్లాహ్ ! అన్యాయం చేసుకునే నేరస్తులను పసందు చెయ్యడు. (107) వారు ఇతరుల నుండి అయితే తమ దుశ్చర్యలను దాచగలరు, కాని అల్లాహ్ నుండి దాచలేరు. వారు రాత్రి సమయంలో పరస్పరం సలహా సంప్రదింపులు చేసుకోవడం అల్లాహ్‌కు అయిష్టకరం. ఆ సమయంలో ఆయన వారి వెంట వుంటాడు. వారు చేస్తున్న పనులన్నింటినీ అల్లాహ్ చుట్టు ముట్టి వున్నాడు. (108) చూడండి ! ప్రాపంచిక జీవితంలోనయితే మీరు వారిని సమర్థిస్తూ తగవులాడుతున్నారు. కాని అంతిమ దినాన వారిని సమర్థిస్తూ అల్లాహ్‌తో ఎవరు వాదించగలరు ? వారికి ఎవరు వకీలు కాగలరు ? (109) ఎవరయినా ఏదైనా దుష్కార్యం చేసినట్లయితే, లేక తనపై తాను జులుం చేసుకుంటే తిరిగి అల్లాహ్‌ను మన్నింపు కోరితే అతడు అల్లాహ్ ను మన్నించేవాడుగా, కనికరించేవాడుగా చూస్తాడు. (110) ఎవరయినా పాపం చేసినట్లయితే దాని పీడ అతడిపైనే పడుతుంది. అల్లాహ్ సమస్తం ఎరిగినవాడు, వివేకం గలవాడు. (111) ఇంకా ఎవరయినా ఏదయినా స్వయంగా తాను పాపం చేసి దాన్ని ఇతరులపై నెట్టివేస్తే అటువంటి వాడు తీవ్రపాపం, అపనింద భారాన్ని తనపై మోపుకుంటున్నాడు. (112) ఇంకా అల్లాహ్ కారుణ్యం, అనుగ్రహం మీ వెంట వుండి వుండకపోతే ఒక వర్గం మిమ్మల్ని, భ్రష్టు పట్టించాలని తలపోసింది. వాస్తవానికి వారు తమను తామే భ్రష్టు పట్టించుకొంటున్నారు. వారు మీకేమీ చెరుపు చేయలేరు. మీ పై గ్రంథాన్ని వివేకాన్నీ అల్లాహ్ అవతరింపచేశాడు. ఇంకా మీకు తెలియనిదాన్నంతా మీకు నేర్పాడు. ఇది మీకు అల్లాహ్ చేసి మహోపకారం (113).

ఆయతుల సంబంధం

ఇంతకు పూర్వపు ఆయతులలో , జిహాద్ వలన లభించే పుణ్యం, ప్రతిఫలం గురించి, ప్రస్తావిస్తూ వారికి ప్రపంచంలో సఫలత, పరలోకంలో మన్నింపు, స్వర్గం లభిస్తాయని వాగ్దానం చేశాడు. ఈ ఆయతులలో హిజ్రత్ వలన లభించే ప్రతిఫలం, పుణ్యం గురించి చెప్పబడుతోంది. దారుల్ కుఫ్ర్ (తిరస్కారుల రాజ్యం) లో వుండే ముస్లింలకు, అక్కడ ధర్మ మార్గంలో జీవించే అవకాశం వృగ్యమయిపోయినపుడు భయాందోళనల స్థితిలో జీవితం గడుస్తూవున్నట్లయితే, వారు తిరస్కారుల నగరం నుండి హిజ్రత్ చేసి ముస్లింల నగరానికి వచ్చేయాలి. వారు గనక హిజ్రత్ చేసినట్లయితే అల్లాహ్ వారి భయాందోళనల స్థితిని మార్చివేసి శాంతి ప్రసాదిస్తాడు. ఇంకా సిరిసంపదల్ని ప్రసాదిస్తాడు.

హిజ్రత్ చేయడం అంటే ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి తరలిపోవడం. అందువలన ప్రయాణ స్థితిలో నమాజ్, మరియు భయాందోళనల స్థితిలో నమాజ్ గురించి కూడా ప్రస్తావించబడింది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం హదీసులలో సవివరంగా ప్రస్తావించారు.

97-113 ఆయతుల వివరణ :

ఈ ఆయతులు మక్కా, దాని చుట్టుప్రక్కల ప్రాంతాలలోని వారు ముస్లింలుగా మాత్రం అయి వారు తమ పూర్వీకుల ప్రాంతాన్నీ, కుటుంబాల్ని వదలి హిజ్రత్ చేయడానికి వెనుకాడుతున్న వారి గురించి అవతరించబడ్డాయి. ముస్లిం శక్తిని ఒక చోట కేంద్రీకరింపచేయడానికి హిజ్రత్ చేయవలసిందిగా తాకీదుతో చేయబడిన ఆదేశం ముస్లింలకు ఇవ్వబడుతోంది. కనుక హిజ్రత్ ఆదేశాన్ని అమలు పర్చని వారు దుష్టులని ఇక్కడ చెప్పబడుతోంది. వారి నివాసం నరకం కాగలదని చెప్పబడింది. ఒకటి, దీనిని బట్టి పరిస్థితులనుబట్టి కొన్ని ఇస్లామీ ఆదేశాలు తిరస్కారం లేదా ఇస్లాంకు పర్యాయపదాలయిపోతాయని తెలియటం, ఈ సందర్భంగా ఇస్లాం హిజ్రత్ వైపుటకు వెనుకాడటం కుఫ్ర్ కు పర్యాయపదాలని చెప్పబడ్డాయి. రెండవది, ఇస్లామీ బోధనలకనుగుణంగా నడుచుకోవడం కష్టమయి ఇంకా తిరస్కారం, మరియు తిరస్కారులకు ప్రోత్సాహ కారణం అవుతోంది. కనుక ఇటువంటి దారుల్ కుఫ్ర్ (తిరస్కారుల రాజ్యం) నుండి హిజ్రత్ చేయడం విధి అని తెలుస్తోంది. ఇక్కడ అర్జ్ (స్థలం) అంటే అవతరణ జరిగిన ప్రాంతాన్ని బట్టి మక్కా మరియు దాని పరిసర ప్రాంతాలు. తరువాత అర్జ్ అంటే మదీనా అని భావం. కాని ఆదేశం రీత్యా అన్నింటికి వర్తిస్తుంది. అంటే మొదటి స్థలం అంటే అర్థం ఇస్లాం పై ఆచరణ కష్టమయిన తిరస్కారుల భూమి అవుతుంది. అరజుల్లాహ్ అంటే మానవులు దైవ ధర్మం ప్రకారం నడుచుకోగలగేందుకు హిజ్రత్ చేసి వెళ్లే ప్రాంతం ఇది. హిజ్రత్ చేసి వెళ్లడానికి సదుపాయాలు లేని వారు, దారి తెలియని పురుషులు, స్త్రీలు, పిల్లలకు మినహాయింపు ఇవ్వబడిన ఆదేశం. పిల్లలు షరీయత్ పరమయిన ఆదేశాల విధింపు పరిధిలోకి రారు. అయినప్పటికీ ఇక్కడ వారిని కూడా ప్రస్తావించడం హిజ్రత్ ప్రాముఖ్యతను స్పష్టం చెయ్యడం కోసం జరిగింది. పిల్లలు కూడా హిజ్రత్ చెయ్యాలి లేక పిల్లలు అంటే యుక్త వయస్సుకు చేరిన వారు అన్న అర్థంలో కావచ్చు. (అహ్సనుల్ బయాన్) 100- హజ్రత్ అనస్ (రజి) సెలవిచ్చారు. ''దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం తబూక్ యుద్ధం నుండి తిరిగి వస్తూ మదీనా దారిదాపులకు చేరినప్పుడు అన్నారు,

''మదీనాలో కొందరు వున్నారు. ఎవరైనా ప్రయాణం చేస్తూ వున్నా లేక లోయనుదాటుతున్నా వారు మీ వెంటే వుంటారు. సహబాక్రాం (రజి) అడిగారు. '' వారు మదీనాలోనే వున్నప్పటికీనా ? '' ఆయన సల్లం జవాబిచ్చారు – ''వీరు ఏదో ఒక షరీయత్ పరమైన అభ్యంతరం వల్ల ఆగిపోయిన వారు'' (బుఖారీ)

అరేబియా అంతటా ఇస్లాం వ్యాపించినపుడు హిజ్రత్ చేయవలసిన అవసరమే లేకపోయింది. అయినప్పటికీ ముస్లింలు ఏదయినా భూభాగంలో వుంటూ వారికి ధార్మిక విధానాలతో జీవితం గడపడం సాధ్యం కాకపోయినా, దైవ తిరస్కార భావనకు, తిరస్కారులకూ బలం చేకూర్చడానికి కారణం అవుతున్నా వారు హిజ్రత్ చేయడం తప్పనిసరి అవుతుంది. (తయస్సరుల్ ఖుర్ఆన్)

ప్రయాణం చెయ్యకుండా హిజ్రత్ చెయ్యడం అసాధ్యం. కనుక హిజ్రత్ ఆదేశాలతో పాటు ప్రయాణంలో నమాజ్ ఆదేశాలను వివరించటమూ సబబే. ముస్లింలు ప్రయాణంలో వున్నప్పుడు నాలుగు రకాతుల నమాజ్‌ను రెండు రకాత్‌లు చేయాలి. ఆయత్‌లో మీ కోసం ఎటువంటి అభ్యంతరం లేదు''. అన్న మాటలను బట్టి అధికుల అభిప్రాయంలో ప్రయాణంలో ఖసర్ చేయడం సున్నత్‌యే కాని వాజిబ్ కాదు. ముస్లిం అహ్మద్, అబూ దావూద్, తిర్మిజీ, గారలు య-లీబిన్ ఉమయ్య నుండి ఉల్లేఖించారు. హజ్రత్ ఉమర్ (రజి) ఈ ఆయత్ గురించి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లంను అడిగారు. ''శాంతి నెలకొన్న తర్వాత కూడా నమాజ్ ఖసర్ చేసుకోవాలా?'' ఆయన (సల్లం) సెలవిచ్చారు, ''ఇది అల్లాహ్ చేసిన సదఖా (దానం) ముస్లింలు దానిని స్వీకరించాలి.'' దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం కూడా ఇలాగే చేసేవారు. ప్రయాణంలో ఆయన (సల్లం) ఎటువంటి భయాందోళనల స్థితి లేకపోయినా ఖసర్ చేసుకునే వారు. అందుచేతనే ఉలేమా (విద్వాంసులు) ''భయం ఉంటే ఖసర్ చేయండి'' అన్నషరతు, ఆ కాలంలో ముస్లింల స్థితిని వివరించడానికే, లేకుంటే ప్రతి ప్రయాణంలో ఖసర్ ధర్మ సమ్మతమే (జాయెజ్) తిర్మిజీ, నసాయి, మరియు ఇబ్నె అబీషైబగారలు ఇబ్నెఅబ్బాస్ (రజి) నుండి ఉల్లేఖించారు, ''ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం మదీనా మునవ్వరా నుండి ప్రయాణానికి బయలుదేరారు. సకల లోకాల ప్రభువు భయం తప్ప మరెవ్వరి భయమూ లేదు. ఆయన (సల్లం) రెండేసి రకాతులు నమాజ్ చేశారు. ఇంకా బుఖారీ, తదితర ఇతర హదీసువేత్తలు అనస్ (రజి) నుండి ఉల్లేఖించారు, ''మేము దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం వెంట మదీనా నుండి మక్కాకు బయలు దేరాం. ఆయన (సల్లం) రెండు రకాత్‌ల నమాజ్ చేస్తుండేవారు మేము మదీనాకు తిరిగి వచ్చే వరకూ అలాగే చేశారు.

102– ఇందులోనూ, దీని తర్వాత ఆయత్‌లోనూ, భయాందోళనల స్థితిలో నమాజ్ పరిస్థితి వివరించబడింది. అహ్మద్, అబూదావూద్, నసాయి వగైరా ఉల్లేఖించారు. ''దైవ ప్రవక్త సల్లం మరియు సహబా (రజి) మక్కాకు వెళుతూ అస్ఫాన్ అనే చోట ఉండగా ముష్రికులు పరస్పరం సంప్రదించుకున్నారు. '' వీళ్ళు ఇప్పుడే కొద్ది సేపట్లో మరొక నమాజ్ చేస్తారు. అది వారికి ఎంతో ప్రియతమమైనది ఆ సమయంలో మనం దాడి చేద్దాం '' అప్పుడు ఈ ఆయత్ అవతరించబడింది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం మరియు సహబాలు భయాందోళనల స్థితిలోని (సలాతెఖౌఫ్) నమాజ్ చేశారు. నమాజె ఖౌఫ్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం కు ప్రత్యేకం అని కొందరన్నారు. కనుక సలాతె ఖౌఫ్‌లో ఆయన (సల్లం) పాల్గొనడం షరతుగా నిర్ణయించబడింది. కాని ఇది సరయినది కాదు. ఎందుకంటే ఆయన (సల్లం) తదనంతరం సహబాలు భయాందోళనల స్థితిలో నమాజ్ చేశారు.

**మొత్తం మీద ఈ ఆయతుల ద్వారా తెలిసేదేమంటే :-**

1. ముస్లిం ఖాజీ (న్యాయాధికారి) : న్యాయం, ధర్మాలతో తీర్పు చెయ్యాలి. అభ్యర్థులలో ఒకరు ముస్లిం, మరొకరు ముస్లిమేతరుడు అయినప్పుడు ముస్లిం పట్ల పక్షపాతం చూపకూడదు.

---

**114-134 ఆయతుల అనువాదం**

వీరి సంప్రదింపులలో తరచూ శ్రేయోభిలాష లోపిస్తుంది. అయితే ఎవరైనా రహస్యంగా ప్రజలకు దానం చెయ్యడానికి, లేదా మంచి పనులు చెయ్యమని లేక వారి మధ్య సంధి చేసుకోమని ఆదేశించినట్లయితే ఇటువంటి పని చేసేవారు దైవ ప్రసన్నత కోసం చేస్తున్నట్లయితే మేము వారికి చాలా గొప్ప ప్రతి ఫలం ప్రసాదిస్తాము. (114) కాని రుజుమార్గం స్పష్టం అయిపోయిన తర్వాత ప్రవక్తను వ్యతిరేకించినవాడు, విశ్వాసుల మార్గాన్ని వదలి మరో మార్గం అవలంబించినట్లయితే, అతనికి మేము అతడు ఏ వైపుకు తిరిగి వున్నాడో ఆ వైపుకే త్రిప్పి పంపుతాము. తర్వాత అతణ్ని నరకంలో పడవేస్తాము. అది బహు చెడ్డ నివాసం (115) నిస్సందేహంగా అల్లాహ్‌తో పాటు మరొకరిని షరీకు చేసినట్లయితే ఆయన ఎన్నటికీ క్షమించడు. అది (షిర్క్) తప్ప మరే పాపాన్నయినా ఆయన కోరితే క్షమించివేస్తాడు. ఇతరులను అల్లాహ్‌కు సాటి కల్పించినవాడు అజ్ఞానంలో చాలా దూరం వెళ్లిపోయాడు. (116) ఈ బహుదైవారాధకులు అల్లాహ్‌ను వదలి దేవతలను అర్థిస్తున్నారు. వాస్తవానికి వారు తలబిరుసు షైతానును అర్థిస్తున్నారు. (117) అటువంటి వారిపై అల్లాహ్ అభిశాపం. వాడు (షైతాను) అల్లాహ్‌తో అన్నాడు. ''నీ దాసులలో కొందరిని నా వెంట నడిపిస్తాను. (118) వారిని నేను మార్గభ్రష్టులుగా చేసి వదలుతాను. వారిలో కోర్కెలు ఆశలు కల్పిస్తాను. జంతువుల చెవులు కోసేలా, అల్లాహ్ కల్పించిన రూపంలో మార్పులు చేసేలా ఆజ్ఞాపిస్తాను. అల్లాహ్‌ను వదలి షైతానును సంరక్షకునిగా చేసుకున్నవాడు కచ్చితమయిన నష్టం పొందాడు. (119) షైతాను వారికి వాగ్దానాలు చేస్తాడు. ఆశలు పుట్టిస్తాడు. వాడు చేసే వాగ్దానాలన్నీ మోసం తప్ప

لَا خَيْرَ
فِي كَثِيرٍ مِّن نَّجْوَاهُمْ إِلَّا مَنْ أَمَرَ بِصَدَقَةٍ أَوْ
مَعْرُوفٍ أَوْ إِصْلَاحٍ بَيْنَ النَّاسِ ۚ وَمَن يَفْعَلْ
ذَٰلِكَ ابْتِغَاءَ مَرْضَاتِ اللَّهِ فَسَوْفَ نُؤْتِيهِ أَجْرًا
عَظِيمًا ﴿١١٤﴾ وَمَن يُشَاقِقِ الرَّسُولَ مِن بَعْدِ مَا
تَبَيَّنَ لَهُ الْهُدَىٰ وَيَتَّبِعْ غَيْرَ سَبِيلِ الْمُؤْمِنِينَ
نُوَلِّهِ مَا تَوَلَّىٰ وَنُصْلِهِ جَهَنَّمَ ۖ وَسَاءَتْ مَصِيرًا ﴿١١٥﴾
إِنَّ اللَّهَ لَا يَغْفِرُ أَن يُشْرَكَ بِهِ وَيَغْفِرُ مَا دُونَ
ذَٰلِكَ لِمَن يَشَاءُ ۚ وَمَن يُشْرِكْ بِاللَّهِ فَقَدْ ضَلَّ
ضَلَالًا بَعِيدًا ﴿١١٦﴾ إِن يَدْعُونَ مِن دُونِهِ إِلَّا إِنَاثًا
وَإِن يَدْعُونَ إِلَّا شَيْطَانًا مَّرِيدًا ﴿١١٧﴾ لَّعَنَهُ اللَّهُ ۘ
وَقَالَ لَأَتَّخِذَنَّ مِنْ عِبَادِكَ نَصِيبًا مَّفْرُوضًا ﴿١١٨﴾
وَلَأُضِلَّنَّهُمْ وَلَأُمَنِّيَنَّهُمْ وَلَآمُرَنَّهُمْ فَلَيُبَتِّكُنَّ
آذَانَ الْأَنْعَامِ وَلَآمُرَنَّهُمْ فَلَيُغَيِّرُنَّ خَلْقَ اللَّهِ ۚ
وَمَن يَتَّخِذِ الشَّيْطَانَ وَلِيًّا مِّن دُونِ اللَّهِ فَقَدْ
خَسِرَ خُسْرَانًا مُّبِينًا ﴿١١٩﴾ يَعِدُهُمْ وَيُمَنِّيهِمْ ۖ وَمَا
يَعِدُهُمُ الشَّيْطَانُ إِلَّا غُرُورًا ﴿١٢٠﴾ أُولَٰئِكَ مَأْوَاهُمْ
جَهَنَّمُ وَلَا يَجِدُونَ عَنْهَا مَحِيصًا ﴿١٢١﴾ وَالَّذِينَ
آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ سَنُدْخِلُهُمْ جَنَّاتٍ تَجْرِي
مِن تَحْتِهَا الْأَنْهَارُ خَالِدِينَ فِيهَا أَبَدًا ۖ وَعْدَ اللَّهِ
حَقًّا ۚ وَمَنْ أَصْدَقُ مِنَ اللَّهِ قِيلًا ﴿١٢٢﴾ لَّيْسَ
بِأَمَانِيِّكُمْ وَلَا أَمَانِيِّ أَهْلِ الْكِتَابِ ۗ مَن يَعْمَلْ
سُوءًا يُجْزَ بِهِ وَلَا يَجِدْ لَهُ مِن دُونِ اللَّهِ وَلِيًّا
وَلَا نَصِيرًا ﴿١٢٣﴾ وَمَن يَعْمَلْ مِنَ الصَّالِحَاتِ مِن ذَكَرٍ

మరేమి కాదు. (120) ఇటువంటి వారి నివాసం నరకం. దాని నుండి విముక్తి పొందే మార్గం ఏదీ వారికి లభించదు. (121) ఇంకా విశ్వసించిన వారు, సత్కర్మలు చేసిన వారిని మేము కాలువలు ప్రవహిస్తూ వుండే తోటలలో ప్రవేశింపచేస్తాము. వారు వాటిల్లో శాశ్వతంగా వుంటారు. అల్లాహ్ వాగ్దానం సత్యం. చెప్పే మాటల్లో అల్లాహ్‌ను మించిన సత్యవంతుడు ఎవరయినా వున్నారా ? (122) (మోక్షానికి ఆధారం) మీ కోరికలలో గానీ, గ్రంథ ప్రజల కోరికల్లో గానీ లేదు. పాపం చేసినవాడు దానికి ఫలితం (శిక్ష) పొందుతాడు. అల్లాహ్ తప్ప బలపర్చేవాడు, సహాయకుడు ఎవరూ అతనికి లభించరు. (123) ఇంకా మంచిపనులు చేసినవారు పురుషులయినా, స్త్రీలయినా, వారు విశ్వసించిన వారమతే. ఇటువంటివారు స్వర్గంలో ప్రవేశిస్తారు. రవ్వంతయినా వారి హక్కు నిరాకరించబడటం జరగదు. (124) అల్లాహ్ ఎదుట తన తలను వంచిన వాడు, అతడు పుణ్యశీలి కూడ అయి ఏకాగ్రచిత్తుడయి అల్లాహ్‌ను తన మిత్రునిగా చేసుకున్న ఇబ్రాహీం విధానాన్ని అవలంబిస్తున్నవాడయితే వాని ధర్మం (దీన్) కన్నా ఎవరి ధర్మం ఉత్తమ ధర్మం కాగలదు ? (125) భూమీ ఆకాశాలలో వున్నదంతా అల్లాహ్‌దే. అల్లాహ్ ప్రతి వస్తువునూ ఆవరించి వున్నాడు. (126) ప్రజలు మిమ్మల్ని స్త్రీల విషయంలో ఫత్వా అడుగుతున్నారు. వారితో చెప్పండి. వారి విషయంలో అల్లాహ్ మీకు ఫత్వా (తీర్పు) నిస్తున్నాడు. ఇంకా ఈ విషయంలో ఈ గ్రంథం నుండి ఇంతకు పూర్వం మీకు తెలియచేయబడిన అనాథ స్త్రీల గురించి కూడా. వారి నిర్ణీత హక్కులు మీరు చెల్లించడం లేదు. (వారసత్వం, వగైరా) మరి వారిని నికాహ్ చేసుకోవాలని ఆపేక్షపడుతున్నారు. ఇంకా బలహీనులయిన పిల్లల విషయం కూడా . ఇంకా అనాథల పట్ల న్యాయం చేయడంలో నిలకడ చూపమని కూడా అల్లాహ్ హితబోధ చేస్తున్నాడు. మీరు మేలుకు సంబంధించి ఏ పని చేసినా అల్లాహ్ దానిని బాగా ఎరుగు. (127)

اَوْ اُنْثٰى وَهُوَ مُؤْمِنٌ فَاُولٰٓئِكَ يَدْخُلُوْنَ الْجَنَّةَ
وَلَا يُظْلَمُوْنَ نَقِيْرًا ﴿١٢٤﴾ وَمَنْ اَحْسَنُ دِيْنًا مِّمَّنْ
اَسْلَمَ وَجْهَهٗ لِلّٰهِ وَهُوَ مُحْسِنٌ وَّاتَّبَعَ مِلَّةَ
اِبْرٰهِيْمَ حَنِيْفًا ۗ وَاتَّخَذَ اللّٰهُ اِبْرٰهِيْمَ خَلِيْلًا ﴿١٢٥﴾
وَلِلّٰهِ مَا فِى السَّمٰوٰتِ وَمَا فِى الْاَرْضِ ۗ وَكَانَ
اللّٰهُ بِكُلِّ شَىْءٍ مُّحِيْطًا ﴿١٢٦﴾ وَيَسْتَفْتُوْنَكَ فِى
النِّسَآءِ ۗ قُلِ اللّٰهُ يُفْتِيْكُمْ فِيْهِنَّ ۙ وَمَا يُتْلٰى عَلَيْكُمْ
فِى الْكِتٰبِ فِىْ يَتٰمَى النِّسَآءِ الّٰتِىْ لَا تُؤْتُوْنَهُنَّ
مَا كُتِبَ لَهُنَّ وَتَرْغَبُوْنَ اَنْ تَنْكِحُوْهُنَّ وَ
الْمُسْتَضْعَفِيْنَ مِنَ الْوِلْدَانِ ۙ وَاَنْ تَقُوْمُوْا لِلْيَتٰمٰى
بِالْقِسْطِ ۗ وَمَا تَفْعَلُوْا مِنْ خَيْرٍ فَاِنَّ اللّٰهَ كَانَ
بِهٖ عَلِيْمًا ﴿١٢٧﴾ وَاِنِ امْرَاَةٌ خَافَتْ مِنْۢ بَعْلِهَا
نُشُوْزًا اَوْ اِعْرَاضًا فَلَا جُنَاحَ عَلَيْهِمَآ اَنْ يُّصْلِحَا
بَيْنَهُمَا صُلْحًا ۗ وَالصُّلْحُ خَيْرٌ ۗ وَاُحْضِرَتِ الْاَنْفُسُ
الشُّحَّ ۗ وَاِنْ تُحْسِنُوْا وَتَتَّقُوْا فَاِنَّ اللّٰهَ كَانَ بِمَا
تَعْمَلُوْنَ خَبِيْرًا ﴿١٢٨﴾ وَلَنْ تَسْتَطِيْعُوْٓا اَنْ تَعْدِلُوْا بَيْنَ
النِّسَآءِ وَلَوْ حَرَصْتُمْ فَلَا تَمِيْلُوْا كُلَّ الْمَيْلِ فَتَذَرُوْهَا
كَالْمُعَلَّقَةِ ۗ وَاِنْ تُصْلِحُوْا وَتَتَّقُوْا فَاِنَّ اللّٰهَ
كَانَ غَفُوْرًا رَّحِيْمًا ﴿١٢٩﴾ وَاِنْ يَّتَفَرَّقَا يُغْنِ اللّٰهُ كُلًّا
مِّنْ سَعَتِهٖ ۗ وَكَانَ اللّٰهُ وَاسِعًا حَكِيْمًا ﴿١٣٠﴾ وَلِلّٰهِ مَا
فِى السَّمٰوٰتِ وَمَا فِى الْاَرْضِ ۗ وَلَقَدْ وَصَّيْنَا الَّذِيْنَ
اُوْتُوا الْكِتٰبَ مِنْ قَبْلِكُمْ وَاِيَّاكُمْ اَنِ اتَّقُوا اللّٰهَ ۗ
وَاِنْ تَكْفُرُوْا فَاِنَّ لِلّٰهِ مَا فِى السَّمٰوٰتِ وَمَا فِى الْاَرْضِ ۗ
وَكَانَ اللّٰهُ غَنِيًّا حَمِيْدًا ﴿١٣١﴾ وَلِلّٰهِ مَا فِى السَّمٰوٰتِ
وَمَا فِى الْاَرْضِ ۗ وَكَفٰى بِاللّٰهِ وَكِيْلًا ﴿١٣٢﴾ اِنْ يَّشَاْ
يُذْهِبْكُمْ اَيُّهَا النَّاسُ وَيَأْتِ بِاٰخَرِيْنَ ۗ وَكَانَ

اللهُ عَلٰى ذٰلِكَ قَدِيْرًا ۝ مَنْ كَانَ يُرِيْدُ ثَوَابَ
الدُّنْيَا فَعِنْدَ اللهِ ثَوَابُ الدُّنْيَا وَالْاٰخِرَةِ ۭ وَكَانَ
اللهُ سَمِيْعًا بَصِيْرًا ۝

ఏ స్త్రీ అయినా తన భర్త నుండి దుష్ప్రవర్తన, నిర్లిప్తత ఎదురయ్యే భయం వుంటే, భార్యా భర్తలిద్దరూ (కొంచెం కుడి ఎడమగా) ఒప్పందం చేసుకుంటే, ఆ ఇరువురికీ ఎటువంటి పాపమూ అంటుకోదు. రాజీ పడటం అన్ని పరిస్థితులలోను ఉత్తమం. దురాశ అయితే ప్రతి ప్రాణీని అంటి పెట్టుకుని వుంది. అయితే మీరు ఉపకారం చేస్తే, అల్లాహ్‌కు భయపడుతూ వుంటే, మీరు ఏమి చేస్తూ ఉన్నా అల్లాహ్ కచ్చితంగా దానిని ఎరిగి వున్నాడు. (128) ఒక వేళ మీరు మీ భార్యల మధ్య సక్రమమయిన (హక్కు నెరవేరేలా) న్యాయం చేయాలని అనుకున్నప్పటికీ ఎంత మాత్రం చెయ్యలేరు. కాబట్టి ఒక భార్య వైపు పూర్తిగా మొగ్గు చూపి, మిగిలిన వారి పట్ల నిర్లక్ష్యం చూపకండి. మీరు మీ వైఖరిని సక్రమ పరచుకుని, అల్లాహ్‌కు భయపడుతూ వున్నట్లయితే నిస్సందేహంగా అల్లాహ్ మన్నించేవాడూ, కనికరించేవాడూను (129) ఒక వేళ భార్యాభర్తలిద్దరూ విడిపోతే, అల్లాహ్ తన మెహర్బానీతో ప్రతి ఒక్కరినీ స్వేచ్ఛా పరునిగా చేస్తాడు. అల్లాహ్ గొప్ప విశాలత గలవాడు. వివేకి. (130) భూమీ ఆకాశాలలో వున్నదంతా అల్లాహ్‌దే. మీకు పూర్వం మేము గ్రంథంగల వారికి హెచ్చరికతో కూడిన ఆ దేశాన్ని ఇచ్చి వున్నాము. ఈ ఆదేశం మీకూ వర్తిస్తుంది. అల్లాహ్‌కు భయపడుతూ వుండండి. మీరు గనక తిరస్కరిస్తూ వున్నట్లయితే, భూమీ ఆకాశాలలో వున్నదంతా అల్లాహ్‌దేనని గ్రహించండి. ఆయన గొప్ప నిరపేక్షాపరుడు. స్తోత్రానికి అర్హుడు. (131) అవును. భూమీ ఆకాశాలలో వున్నదంతా అల్లాహ్‌దే. అన్ని పనులలో అల్లాహ్ కార్య సాధకుడు కావడం అయితే చాలు. (132) ప్రజలారా! అల్లాహ్ కోరితే మీ స్థానంలో ఇతరుల్ని పుట్టించగలడు. ఈ విషయంలో అల్లాహ్ పూర్తిగా శక్తి గలవాడు. (133) ప్రపంచంలో పుణ్యం (ప్రతిఫలం) కోరుతున్నట్లయితే అల్లాహ్ వద్ద ప్రాపంచిక ప్రతిఫలం కూడా వుంది. పరలోక ప్రతిఫలం కూడా వుంది. అల్లాహ్ సమస్తమూ వినేవాడు మరియు చూసేవాడు. (134)

**ఆయతుల సంబంధం**

మునుపటి ఆయతులలో హిజ్రత్ చేసినందువల్ల లభించే ప్రతిఫలం, పుణ్యాల గురించి వివరించబడింది. ఈ ఆయతులలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం పట్ల అవిధేయత నుండి ఆపబడింది.

దైవప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం ఆదేశాన్ని శిరసావహించడంలోనే విశ్వాసం వుంది. హితబోధ స్పష్టమయిన తర్వాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లంను వ్యతిరేకించిన వాడు విశ్వాసుల మార్గాన్ని వదలి మరో మార్గం అనుసరించినవాడు ఇస్లాం పరిధి నుండి వెలివేయబడతాడు. వాడు తిరస్కారి, బహుదైవారాధకుడు అవుతాడు. తర్వాత, ఆయత్ నెం. 122 నుండి 125 లలో అల్లాహ్‌ముస్లింలకు స్పష్టంగా చెప్పాడు. గ్రంథ ప్రజలలాగా మీరు భ్రమలో పడవద్దు. యూదులు అయినవారు స్వర్గానికి పోతారని, విశ్వాసం, సత్కార్యాలతో పనిలేదని, క్రైస్తవులు అయినవారు స్వర్గానికి పోతారని, విశ్వాసం, సత్కార్యాలతో మోక్షానికి ఎటువంటి సంబంధం లేదని గ్రంథ ప్రజలు భావించేవారు. అదే విధంగా నేటి ముస్లింలు కూడా కేవలం ముసల్మాన్ అయితే చాలు, లేక ముస్లిం జాతిలో పుట్టడం మోక్షానికి కారణం అవుతుందని భావిస్తున్నారు. ఈ వాదన తప్పుడు వాదన,

పరలోక సాఫల్యానికి, స్వర్గ ప్రవేశానికి విశ్వాసం తో పాటు సదాచరణ కూడా అవసరం. దురాచరణ చేసిన వారు నరకానికి అర్హులు కాగలరు.

ఇమామ్ అహ్మద్ గారు అబూబకర్ బిన్ అబూ జహీర్ నుండి ఉల్లేఖించారు.'' అబూబకర్ (రజి) అడిగారు, '' దైవ ప్రవక్తా ! ప్రతి దుష్కార్యానికీ ఫలితం లభించి తీరుతుంది''. అన్న ఆయత్ తర్వాత విముక్తి, సాఫల్యాలను ఎవరు ఆశించగలరు ? అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం సెలవిచ్చారు. '' ఓయీ ! (అబూబకర్ ! అల్లాహ్ మీకు మోక్షమివ్వుగాక ! మీరెప్పుడూ వ్యాధికి గురి కాలేదా ? మీకు దుఃఖం కలుగలేదా? '' మీకు ఎటువంటి ఆందోళన, వ్యాకులత కలగలేదా ? అబూబకర్ (రజి) అవును కలిగాయి అన్నారు.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం సెలవిచ్చారు,'' ఇది కూడా ఫలితమే కదా ! ''

బుఖారీ, ముస్లిం, గారలు అబూసయీద్ ఖుద్రీ, అబూ హురైరా (రజి) గారల నుండి ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం సెలవిచ్చారు.'' ముస్లింకు ఏదయినా బాధ, ఆపద, రోగం, విచారం, ఆందోళన కలిగినప్పుడు అల్లాహ్ అతని పాపాలను దూరం చేస్తాడు.'' (తయస్సరుర్రహ్మాన్, బయానుల్ ఖుర్ఆన్).

**ఎటువంటి లోపమూ లేని స్నేహం :**

హజ్రత్ జున్దుబ్ (రజి) తెలియచేస్తున్నారు, ''దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం పరమ పదించడానికి ముందు ఇలా చెపుతుండగా విన్నాను. అల్లాహ్ హజ్రత్ ఇబ్రాహీం (అలై) ను మిత్రునిగా చేసుకున్నట్లుగా నన్నూ మిత్రునిగా చేసుకున్నాడు. ఇది హజ్రత్ ఇబ్రాహీం (అలై) కు లభించిన గొప్ప గౌరవం. హజ్రత్ ఇబ్రాహీం (అలై) ను మానవజాతికే ఇమామ్ (నాయకుని) గా చేశాడు. యూదులు, క్రైస్తవులు, ముస్లింలు అందరూ ఆయన్ని నాయకునిగా అంగీకరిస్తారు. మానవజాతికే నాయకత్వం ఆయనకు ఇట్టే లభించలేదు. ఆయనకు ఊహ తెలిసినప్పటి నుండి ఊపిరి వదిలే వరకూ జీవితం యావత్తూ త్యాగాలతో కూడుకున్నది. ప్రపంచంలో మానవుడు ఏ విషయాలనయితే ప్రాణపదంగా భావిస్తాడో, అటువంటి విషయాలలో హజ్రత్ ఇబ్రాహీం (అలై) సత్యం కోసం త్యాగం చేయనని విషయం అంటూ ఏదీ లేదు.

తల్లిదండ్రులు, స్వదేశం ఇల్లూ వాకిలీ వదలి పెట్టడం, చక్రవర్తికి నేరుగా సత్యధర్మ సందేశం, ఫలితంగా అగ్నిలో దూకడానికి సిద్ధపడటం, భార్య హాజరాను, పాలుత్రాగే పసివాడిని అల్లాహ్ ఆజ్ఞ ప్రకారం నీరూ పచ్చికా లభించని ప్రాంతంలో విడిచి పెట్టడం, వృద్ధాప్యంలో యువకుడయిన కుమారుడు ఇస్మాయిల్‌ను దైవ మార్గంలో బలి ఇవ్వడానికి క్రియాత్మకంగా సిద్ధపడటం, చక్రవర్తి అయినా, తాత ముత్తాతల ఆచారాలనయినా ఆకాలపు, పతి అధర్మశక్తితో తలపడటం.

26- అల్లాహ్ అధికారమూ సమగ్రమయినదే, ఆయన జ్ఞానమూ సమగ్రమయినదే అన్న విషయాని సూచిస్తోంది.

27-సూరా ఆరంభంలో న్యాయం సమతూకపు షరతులతో బహు భార్యాత్వానికి అనుమతి ఇవ్వబడినది. ఈ విషయంలో కొన్ని ప్రశ్నలు తలెత్తుతాయి. వాటి జవాబు ఇక్కడ ఇవ్వబడింది. ఈ జవాబు ఆయత్ నెం. 128 లో ఇవ్వబడింది. ఈ జవాబును బట్టి ప్రశ్న యొక్క ధోరణి స్పష్టమవుతోంది. ప్రజల అసలు ప్రశ్నకు జవాబు ఇచ్చేముందు, అనాథల హక్కులు, ప్రత్యేకించి, అనాథ బాలికల పట్ల న్యాయం చేకూర్చమని సూచించబడిన ఆదేశాలను గుర్తుచేయడం జరిగింది. దీనిని బట్టి ఖుర్ఆన్ దృష్టిలో అనాథల హక్కులకు గల ప్రాధాన్యత ఏమిటో వాటి చెల్లింపు విషయంలో ఎటువంటి గట్టి తాకీదు ఇవ్వబడుతోందో అర్థమవుతోంది. ఆయత్ నెం. 3 వైపు సూచించబడుతోంది. ''ఒక వేళ మీరు అనాథల పట్ల న్యాయం చేయలేమన్న సందేహం మీకు కలిగితే మీకు ధర్మ సమ్మతమయిన స్త్రీల నుండి ఇద్దరేసి, ముగ్గురేసి, నలుగురేసి స్త్రీలను నికాహ్ చేసుకోండి'' అని అందులో చెప్పబడింది.

''మీరు వారి నిర్ణీత హక్కులు చెల్లించడం లేదు. కాని వారిని వివాహం మాత్రం చేసుకోగోరుతున్న అనాథ బాలికలు'' అని ఇక్కడ స్పష్టంగా చెప్పడం జరిగింది.

దీనిని బట్టి ''ఆయత్ నెం3 లో అనాథలు అంటే అనాథ బాలికలు అనీ, వారి పట్ల న్యాయం చేయకపోవడం అంటే వారి హక్కుల్ని చెల్లించకపోవటం అని తెలుస్తోంది. ఈ నిర్ణీత హక్కులో వారి వారసత్వపు హక్కు (వారి తండ్రులు వదలి వెళ్లిన ఆస్తి) కూడా చేరి వుంది. ఒక వేళ ఎవరయినా ఒక భార్యను కలిగి ఉండీ అనాథ బాలికను వివాహం చేసుకుంటే అతడు ఆమె పట్ల కూడా సమానంగా వ్యవహరించవలసి వుంటుంది అన్న విషయం కూడా చేరి వుంది.

ఆయత్ అర్థం అందరికీ వర్తించేలా సంబోధించబడుతున్నప్పటికీ, ఇక్కడ ప్రత్యేకించి అనాథ బాలికల సంరక్షకులు అన్న భావం వ్యక్తీకరించబడింది. ధనవంతులు కావడంతో పాటు సౌందర్యవంతులు కూడా అయిన అనాథబాలికలను వారి సంరక్షకులే వారిని వివాహం చేసుకుని వారి ఆస్తిని ఆక్రమించుకుంటారు. వారి వారసత్వపు ఆస్తిని వారికి అప్పగించాల్సివస్తుందని ఆ బాలికలను ఇతరులకిచ్చి వివాహం చేయడానికి ఇష్టపడరు అని హజ్రత్ ఆయిషా (రజి) ఉల్లేఖనం ద్వారా తెలుస్తోంది. (తఫ్సీర్ ఇబ్నె కసీర్ 561 వ పేజి)

దీనిని బట్టి అనాథ బాలికల్ని వివాహం చేసుకోడాన్ని దివ్య ఖుర్ఆన్ నిరుత్సాహపరుస్తోందన్న దురభిప్రాయానికి లోను కాకూడదు. అనాథ బాలికను జీవిత భాగస్వామిగా చేసుకోవడం నిజంగా పుణ్యకార్యమే. కాని ఈ పని ఒకరి సొమ్ము కబళించాలనో లేక ఒక భార్య వుండగా ఒక అనాథ బాలికను దిక్కులేనిదని పెళ్లి చేసుకుని న్యాయం ధర్మాలను ప్రక్కన బెట్టి బహుభార్యాత్వ చట్టంతో ప్రయోజనం పొందగోరటం పుణ్యకార్యం కాజాలదు.

దీనిని బట్టి ఇస్లాంలో వ్యక్తి యొక్క నైతిక పోకడకు అసలు ప్రాముఖ్యత వుందనీ అందుచేత ఈ ధోరణిలోనే ఆలోచించాలనీ, కేవలం సమస్యల పరిష్కారం చేసే ధోరణిలో కాదన్న విషయం పై కూడా వెలుగు ప్రసరించబడుతోంది.

సూరా ఆరంభంలో అమాయకులకు ఆస్తి అప్పగింత గురించి పిల్లల వారసత్వ హక్కు విషయంలో ఇవ్వబడిన ఆదేశాల వైపు సూచించబడుతోంది.

సూరా ఆరంభ ఆయతులలో అనాథల గురించి ఇవ్వబడిన ఆదేశాల వైపు సూచించబడుతోంది.

ఇక్కడ పురుషునికి తన జీవిత భాగస్వామి పట్ల దైవ భీతి, ఉపకారాల ధోరణి అవలంబించమని పురుషుడిని ప్రోత్సహించడం జరిగింది.

ఒకరిని మించి భార్యలున్నప్పుడు న్యాయం పాటించడం తప్పనిసరి చేయడం గురించి ఒక ప్రశ్న ఎదురయింది. ప్రేమ, ఆకర్షణ అందరు భార్యల పట్ల సమానంగా వుండటం గానీ, శారీరక సంబంధం అందరిపట్ల ఒకేలా కలిగి వుండటం గానీ కుదరదు. అటువంటప్పుడు న్యాయం పాటించాలన్న షరతు ఎలా పూర్తవుతుంది? ఈ ప్రశ్నకు ఇక్కడ జవాబు ఇవ్వబడుతోంది. ఈ విధమయిన సమానత్వం పాటించడం నిస్సందేహంగా మనిషికి

సాధ్యం కాదు. స్త్రీలలో వివిధ కారణాలుగా భేదం కూడా వుంటుంది. ఉదాహరణకు, సౌందర్యం, స్వభావం, వయస్సు, ఆరోగ్యం యోగ్యత వగైరాలలో ఒకరిపై మరొకరు పైచేయిగా వుంటారు. ఈ కారణంచేత పురుషుడు ఒకరిపై ఎక్కువ మొగ్గు చూపుతాడు. అందుచేత షరీయత్, భార్యల మధ్య ఇటువంటి మానవునికి సాధ్యం కాని సమానత్వం చూపమని కోరదు. పైగా భార్యల మధ్య సాధ్యమయినంత న్యాయం పాటించమని కోరుతుంది.

ఒక భార్య వైపు పూర్తిగా మొగ్గి మరొకరిని పూర్తిగా విస్మరించడం అంటే మరొకామెను మరచిపోవడం కూడదు. ఇద్దరి హక్కులూ నెరవేర్చే ప్రయత్నం చేయాలి. ఒక వేళ లోపం జరిగితే దాన్ని సంస్కరించాలి. సంస్కరణలో తఖ్వా ధోరణి అవలంబించినప్పటికీ ఈ విషయంలో ఒక వేళ తప్పులు జరిగిపోతే అల్లాహ్ పట్ల ఆశాభావం కలిగి వుంటే ఆయన క్షమిస్తాడు. అంటే ప్రయత్నించినప్పటికీ నిభాయించడం. కుదరకపోతే, భార్యాభర్తలు ఒకరినొకరు వేరుగా వుండవలసి వస్తే వారు అల్లాహ్ పై భరోసా వుంచితే వారిద్దరికీ తన దయతో మినహాయింపునిస్తాడు.

134- ఒకడు కేవలం యుద్ధ ప్రాప్తి (మాలెగనీమత్) కోసమే జిహాద్‌లో పాల్గొనడం ఎంత మూర్ఖత్వం! అల్లాహ్ ఇహ పరాలు రెండింటి పుణ్యం ఇవ్వగల అధికారం కలిగి వుండగా, ఆయన్ని ఒకే విషయం కోరడమేమిటి ? రెండింటినీ ఎందుకు కోరకూడదు ?

---

**135-147 ఆయతుల అనువాదం :**

విశ్వాసులారా ! అల్లాహ్ కోసం న్యాయం పై ఉంటూ సాక్ష్యం ఇవ్వండి. ఆ సాక్ష్యం స్వయంగా మీ కోసం లేక మీ తల్లిదండ్రులు, ఆప్తులకు వ్యతిరేకం అయినా, ఒక ప్రత్యర్థి ధనికుడయినా లేక పేదవాడయినా, ఎట్టి పరిస్థితులలోనయినా అల్లాహ్‌యే మీ కన్నా వారిద్దరి శ్రేయోభిలాషి - కనుక మీ మనోకాంక్ష కోసం న్యాయాన్ని వదలకండి. ఏదయినా డొంక తిరుగుడుగా మాట్లాడినా, సత్యం పలకడానికి వెనుకాడినా (తెలుసుకోండి) మీరు చేస్తున్న దానిని అల్లాహ్ బాగా ఎరిగి వున్నాడు. (135) విశ్వాసులారా ! (చిత్తశుద్ధితో) అల్లాహ్‌ను ఆయన ప్రవక్తను, తన ప్రవక్త పై అవతరింపచేసిన ఆయన (గ్రంథాన్ని) విశ్వసించండి. ఇంకా అంతకు పూర్వం అవతరింప చేయబడిన గ్రంథాన్ని కూడా, అల్లాహ్‌ను, ఆయన దూతలను, ఆయన గ్రంథాలను ఆయన ప్రవక్తలను, అంతిమ దినాన్ని తిరస్కరించిన వాడు అజ్ఞానంలో బహు దూరం వెళ్లిపోయాడు (136) ఇంకా విశ్వసించిన వారు తిరస్కరించి మరల విశ్వసించి,

يَاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا كُوْنُوْا
قَوّٰمِيْنَ بِالْقِسْطِ شُهَدَآءَ لِلّٰهِ وَلَوْ عَلٰٓى اَنْفُسِكُمْ
اَوِ الْوَالِدَيْنِ وَالْاَقْرَبِيْنَ ۚ اِنْ يَّكُنْ غَنِيًّا اَوْ فَقِيْرًا
فَاللّٰهُ اَوْلٰى بِهِمَا ۖ فَلَا تَتَّبِعُوا الْهَوٰٓى اَنْ تَعْدِلُوْا ۚ
وَاِنْ تَلْوٗٓا اَوْ تُعْرِضُوْا فَاِنَّ اللّٰهَ كَانَ بِمَا تَعْمَلُوْنَ
خَبِيْرًا ۝ يَاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْٓا اٰمِنُوْا بِاللّٰهِ وَ
رَسُوْلِهٖ وَالْكِتٰبِ الَّذِيْ نَزَّلَ عَلٰى رَسُوْلِهٖ وَالْكِتٰبِ
الَّذِيْٓ اَنْزَلَ مِنْ قَبْلُ ۚ وَمَنْ يَّكْفُرْ بِاللّٰهِ وَمَلٰٓئِكَتِهٖ
وَكُتُبِهٖ وَرُسُلِهٖ وَالْيَوْمِ الْاٰخِرِ فَقَدْ ضَلَّ ضَلٰلًا
بَعِيْدًا ۝ اِنَّ الَّذِيْنَ اٰمَنُوْا ثُمَّ كَفَرُوْا ثُمَّ اٰمَنُوْا ثُمَّ
كَفَرُوْا ثُمَّ ازْدَادُوْا كُفْرًا لَّمْ يَكُنِ اللّٰهُ لِيَغْفِرَ لَهُمْ

وَلَا لِيَهْدِيَهُمْ سَبِيلًا ۝ بَشِّرِ الْمُنٰفِقِينَ بِاَنَّ لَهُمْ
عَذَابًا اَلِيمًا ۝ الَّذِينَ يَتَّخِذُونَ الْكٰفِرِينَ اَوْلِيَآءَ
مِنْ دُونِ الْمُؤْمِنِينَ ۚ اَيَبْتَغُونَ عِنْدَهُمُ الْعِزَّةَ
فَاِنَّ الْعِزَّةَ لِلّٰهِ جَمِيعًا ۝ وَقَدْ نَزَّلَ عَلَيْكُمْ فِي
الْكِتٰبِ اَنْ اِذَا سَمِعْتُمْ اٰيٰتِ اللّٰهِ يُكْفَرُ بِهَا وَ
يُسْتَهْزَاُ بِهَا فَلَا تَقْعُدُوا مَعَهُمْ حَتّٰى يَخُوضُوا فِي
حَدِيثٍ غَيْرِهٖٓ ۖ اِنَّكُمْ اِذًا مِّثْلُهُمْ ۗ اِنَّ اللّٰهَ جَامِعُ
الْمُنٰفِقِينَ وَالْكٰفِرِينَ فِي جَهَنَّمَ جَمِيعًا ۝ الَّذِينَ
يَتَرَبَّصُونَ بِكُمْ ۚ فَاِنْ كَانَ لَكُمْ فَتْحٌ مِّنَ اللّٰهِ قَالُوٓا
اَلَمْ نَكُنْ مَّعَكُمْ ۖ وَاِنْ كَانَ لِلْكٰفِرِينَ نَصِيبٌ ۙ قَالُوٓا
اَلَمْ نَسْتَحْوِذْ عَلَيْكُمْ وَنَمْنَعْكُمْ مِّنَ الْمُؤْمِنِينَ ۚ فَاللّٰهُ
يَحْكُمُ بَيْنَكُمْ يَوْمَ الْقِيٰمَةِ ۗ وَلَنْ يَّجْعَلَ اللّٰهُ لِلْكٰفِرِينَ
عَلَى الْمُؤْمِنِينَ سَبِيلًا ۝ اِنَّ الْمُنٰفِقِينَ يُخٰدِعُونَ
اللّٰهَ وَهُوَ خَادِعُهُمْ ۚ وَاِذَا قَامُوٓا اِلَى الصَّلٰوةِ قَامُوا
كُسَالٰى ۙ يُرَآءُونَ النَّاسَ وَلَا يَذْكُرُونَ اللّٰهَ اِلَّا
قَلِيلًا ۝ مُّذَبْذَبِينَ بَيْنَ ذٰلِكَ ۖ لَآ اِلٰى هٰٓؤُلَآءِ
وَلَآ اِلٰى هٰٓؤُلَآءِ ۚ وَمَنْ يُّضْلِلِ اللّٰهُ فَلَنْ تَجِدَ لَهٗ
سَبِيلًا ۝ يٰٓاَيُّهَا الَّذِينَ اٰمَنُوا لَا تَتَّخِذُوا
الْكٰفِرِينَ اَوْلِيَآءَ مِنْ دُونِ الْمُؤْمِنِينَ ۚ اَتُرِيدُونَ
اَنْ تَجْعَلُوا لِلّٰهِ عَلَيْكُمْ سُلْطٰنًا مُّبِينًا ۝ اِنَّ
الْمُنٰفِقِينَ فِي الدَّرْكِ الْاَسْفَلِ مِنَ النَّارِ ۚ وَلَنْ
تَجِدَ لَهُمْ نَصِيرًا ۝ اِلَّا الَّذِينَ تَابُوا وَاَصْلَحُوا
وَاعْتَصَمُوا بِاللّٰهِ وَاَخْلَصُوا دِينَهُمْ لِلّٰهِ فَاُولٰٓئِكَ
مَعَ الْمُؤْمِنِينَ ۗ وَسَوْفَ يُؤْتِ اللّٰهُ الْمُؤْمِنِينَ
اَجْرًا عَظِيمًا ۝ مَا يَفْعَلُ اللّٰهُ بِعَذَابِكُمْ اِنْ
شَكَرْتُمْ وَاٰمَنْتُمْ ۚ وَكَانَ اللّٰهُ شَاكِرًا عَلِيمًا ۝

మరల తిరస్కరించి తిరస్కారంలోనే సాగిపోతూ వుంటే నిస్సందేహంగా అల్లాహ్ ఎంతమాత్రం క్షమించడు ? వారికి సన్మార్గము చూపడు. (137) వారికి బాధాకరమయిన శిక్ష వుందని కపటులను మీరు హెచ్చరించండి. (138) విశ్వాసులను వదలి తిరస్కారులను మిత్రులుగా చేసుకుంటున్నవారు, తిరస్కారుల వద్ద గౌరవం కోరుతున్నారా ? వాస్తవానికి గౌరవం అయితే అల్లాహ్ కోసమే వుంది. (139) అల్లాహ్ తన గ్రంథంలో మీ కోసం ఈ ఆదేశాన్ని వుుందే అవతరింప చేశాడు. దైవవాక్కులు తిరస్కరింపబడుతూ వుండగా వాటిని హేళన చేస్తుండగా మీరు మరో చర్చలో పడిపోయేవరకు అక్కడ కూర్చోకండి. లేకపోతే మీరు కూడా అపుడు వారిలాగే అయిపోతారు. నిస్సందేహంగా అల్లాహ్ అందరు తిరస్కారుల్ని కపటుల్ని నరకంలో సమావేశ పరుస్తాడు. (140) వీరు మీ కోసం ఎల్లపుడు ఎదురుచూస్తూ వుంటారు. అల్లాహ్ కనికరంతో మీకు విజయం లభిస్తే మేము మీతో లేమా ? అంటారు. అదే గనుక తిరస్కారులు పై చేయిగా వున్నప్పుడయితే, ''మేము మిమ్మల్ని అధిగమించే శక్తి కలవారం కామా ? మేము మిమ్మల్ని ముస్లింల నుండి కాపాడ లేదా ? '' అని (కాఫిర్లతో) అంటారు. కనుక అల్లాహ్‌యే అంతిమ దినం నాడు మీ మధ్య తీర్పు చెబుతాడు. అల్లాహ్ కాఫిర్లకు ముస్లింలపై అధికృత పొందే అవకాశం ఏదీ వుంచలేదు. (141) ఈ కపటులు అల్లాహ్‌ను మోసగింపచూస్తున్నారు. కాని అల్లాహ్‌యే వారిని మోసంలో పడవేస్తున్నాడు. వీరు నమాజు కోసం నిలబడినప్పుడు కాళ్ళూ చేతులూ వేళ్ళాడేసి నిలబడతారు. ఇతరులకు చూపడానికి నమాజ్ చేస్తారు. అల్లాహ్‌ను కొద్దిగానే స్మరిస్తారు. (142) వీరు విశ్వాసం, తిరస్కారాల మధ్య వ్రేలాడుతున్నారు. అటూ ఇటూ కాకుండా వున్నారు. ఇంకా అల్లాహ్ దారి తప్పించగోరిన వారి కోసం మీకు ఏ దారీ కనబడదు.

(143) ఓ విశ్వాసులారా ! విశ్వాసులను వదలి కాఫిర్లను మీ మిత్రులుగా చేసుకోకండి. మీరు మీ పైనే అల్లాహ్‌కు సాక్ష్యం ఇవ్వతలచుకున్నారా ? (144) ఈ కపటులు నరకంలోని అట్టడుగు స్థాయిలో వుంటారు. వారికి సహాయకులు ఎవరూ లేకపోవడాన్ని మీరు గమనిస్తారు. (145) అయితే వారిలో తౌబా చేసి తమను సంస్కరించుకున్నవారు, దైవ ధర్మాన్ని గట్టిగా అంటిపెట్టుకుని వున్నవారు అల్లాహ్ కోసమే తమ ధర్మాన్ని ప్రత్యేకించుకున్నవారు విశ్వాసుల వెంట వుండాలి. అతి త్వరలో అల్లాహ్ విశ్వాసులకు గొప్ప ప్రతిఫలాన్ని ప్రసాదిస్తాడు. (146) మీరు గనక అల్లాహ్‌కు కృతజ్ఞత చూపి, చిత్తశుద్ధితో విశ్వసించినట్లయితే మిమ్మల్ని శిక్షించడానికి అల్లాహ్‌కు ఏం పట్టింది ? (అసలయితే) అల్లాహ్ గుర్తెరిగినవాడు. సర్వం ఎరిగినవాడు (147)

**ఆయతుల సంబంధం**

మునుపటి ఆయతులలో పరలోక సాఫల్యం కోసం సత్క్రియలు చేయడం అవసరం అని చెప్పబడింది. ఇప్పుడీ ఆయతులలో సత్యసాక్ష్యం ఇవ్వండి అని చెప్పబడుతోంది.

అల్లాహ్ సెలవిస్తున్నాడు. ''విశ్వాసులారా న్యాయానికి కట్టుబడి వుండండి. అల్లాహ్ అభిమానం సంపాదించడానికి సత్య సాక్ష్యం ఇవ్వండి. ఒక వేళ వ్యవహారం మీకు వ్యతిరేకమయినదైనా సరే. లేక తల్లిదండ్రులకు వ్యతిరేకమయినా, బంధువులకు వ్యతిరేకమయినదైనా సరే. వారు ధనికులయినా నిరుపేదలయినా. అల్లాహ్ మీ కన్నా అధికంగా వారిద్దరి శ్రేయోభిలాషి.

కనుక మీరు (ఒకరిపై ప్రేమతో) పక్షపాతం చూపుతారా ? కోరికల కోసం న్యాయం, ధర్మాలను మరువకండి.

ఇక ఒక వేళ (స్పష్టంగా సాక్ష్యం ఇచ్చే బదులు) డొంక తిరుగుడుగా మాట్లాడితే, విషయాన్ని వాస్తవ రూపంలో తెలియ చెయ్యకపోతే, అల్లాహ్ మీ కర్మల గురించి పూర్తిగా ఎరిగి ఉన్నాడని నమ్మండి. (సూరయె నిసా 135)

**ఆయతుల వివరణ :**

తన న్యాయానికి విరుద్ధంగా అంటే నేరాన్ని ఒప్పుకోవడం ఔధార్యంతో కూడుకున్నపని. తమకు వ్యతిరేకంగా, తమ తల్లిదండ్రులకు వ్యతిరేకంగా తమ ఆప్తులకు వ్యతిరేకంగా సాక్ష్యం ఇచ్చినందువల్ల ఒక్కోసారి ప్రత్యర్థి పై సుహృద్భావ ప్రభావం కలిగిస్తుంది. అతని హృదయం మెతకదనం వైపుకు మొగ్గుచూపుతుంది.

నేరం చేసినవాడు లేదా నేరారోపణ చేసిన వాడు ధనికుడయినందువల్ల ఎటువంటి రాయితీ ఇవ్వకండి. ఒక పేదవాని పేదరికం కారణంగా భయపడకండి. అల్లాహ్ ఆదేశాన్ని నెలకొల్పండి, వారికి అల్లాహ్ వారసుడు. మీ యిద్దరికన్నా ఎక్కువగా వారి శ్రేయోభిలాషి.

అవతరణకు సంబంధించిన ఉల్లేఖనాలలో వచ్చింది. ఇద్దరు మనుషులు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం కు తమ వివాదం వినిపించారు. వారిలో ఒకడు ధనికుడు. రెండవ వాడు పేద, ఆయన (సల్లం) మొగ్గు పేదవాడిపై వుంది. కారణం ఈ పేదవాడు ధనికుడి పై దౌర్జన్యం ఎలా చేస్తాడు ?

అని ఆయన (సల్లం) భావించడమే. ఆ సందర్భంగా ఈ ఆయత్ అవతరింపబడింది. ( (తిర్మిజి) (తయస్సరుల్ ఖుర్ఆన్)

137-138 : దీని తర్వాత కపటుల పరిస్థితి వివరించబడింది. వారు ప్రత్యక్షంగా విశ్వాస మార్గం అవలంబించినప్పటికీ వాస్తవానికి విశ్వాసానికి దూరం అయినవారు. అందుచేత వచ్చి అనేకసార్లు మడమ తిప్పారు. కనుక ఇటువంటి విశ్వాసం, విశ్వాసమే కాదు. ఇటువంటి వారికి అల్లాహ్ మన్నింపూ లభించదు. ఇటువంటి వారికి గౌరవం, సాఫల్యాల మార్గమూ తెరచుకోదు. (తర్జుమానుల్ ఖుర్ఆన్, అబుల్ కలాం ఆజాద్)

**139-140 :** ఈనాడు కూడ ఇటువంటి వారికి కొదవ లేదు. తమ పాశ్చాత్య ప్రభువుల మెప్పుకోసం, వారి దృష్టిలో గౌరవస్థానం పొందటం కోసం ఖుర్ఆన్ హదీసుల స్పష్టమయిన ఆదేశాలను పరిహసిస్తున్నారు. ఇంతకు ముందు అన్ఆమ్ సూరాలో ఈ ఆదేశం అవతరించబడింది. (68 వ ఆయత్ చూడండి) అయినప్పటికీ కపటులు ముస్లింల సమావేశాలను వదలి యూదులు, బహుదైవారాధకుల సభలకు హాజరయ్యేవారు. అక్కడ దేవుని ఆయత్లను పరిహసించడం జరిగేది. ఆయత్లోఈ ధోరణి సూచించబడింది. ఆయత్ అందరకూ వర్తిస్తుంది. ఖుర్ఆన్, సున్నత్లను హేళన చేసే ఏ సభలోనయినా పాల్గొనడం హరాం అది కాఫిర్లు, ముష్రికుల సభ అయినా లేక (క్రొత్త పోకడలు పోయేవారి) (బిద్అతీ) సభ అయినా.

ఒక సభలో తన ధర్మం గురించి చెడుగా విని అక్కడే కూర్చుండిపోయినవాడు, మీరు చెప్పక పోయినా వాడు కపటియే. (మౌజిహ్)

**142 :** ఈ ఆయత్లో కూడా కపటుల పైశాచిక చేష్టలు కొన్ని వివరించబడ్డాయి. అల్లాహ్ సెలవిస్తున్నాడు. కపటులు అల్లాహ్ను మోసగించాలనుకుంటున్నారు. నోటితో అయితే విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నారు. కాని గుండెల్లో తిరస్కారం దాచుకున్నారు. తమ బుద్ధి లేమితో మూర్ఖత్వంతో ప్రపంచంలో ముస్లింలను మోసంలో పడవేసి తమ ధన ప్రాణాలను సురక్షితం చేసుకున్నట్లే పరలోకంలో కూడా శిక్ష నుండి తప్పించుకోగలమని భావిస్తున్నారు. అల్లాహ్ కూడా వారితో అదే ఫక్కీలో వ్యవహరిస్తున్నాడు. ప్రపంచంలో వారి త్రాడును వదులు చేస్తున్నాడు. వారి మానానికి వారిని వదలివేస్తున్నాడు. వారి ధన ప్రాణాలు కూడా అలాగే సురక్షితంగా వుంటాయి. తద్వారా వారు మోసంలో పడి వుండాలని, వారి ఠికానా నరకంలో అట్టడుగు పొర అవుతుంది.

వీరి గుణం మరొకటి కూడా వుంది. వారు నమాజ్ కోసం వచ్చినప్పుడు వ్రేలాడే శరీరంతో వారిని ఎవరో ఈ పనికి బలవంతపెట్టినట్లుగా వస్తారు. వారి సంకల్పం నమాజ్ చెయాలన్నదికాదు. నమాజ్ పట్ల వారికి విశ్వాసమూ లేదు. నమాజ్లో వారు పఠించేదేమిటో వారు చేస్తున్నదేమిటో వాటి పట్ల శ్రద్ధ వహించరు. వారి ఉద్దేశ్యం తాము ముస్లింలమని ప్రజలను నమ్మించడమే. వారు తమ నమాజ్లలో దైవాన్ని స్మరించడం తక్కువ ఖుషూ, ఖుజూ (ఏకాగ్రత, మనస్సు లగ్నం చేయడం) పాటించరు.

వారు నమాజ్లో ఏమి పఠిస్తున్నారో. వారికే తెలియదు. హాఫిజ్ బిన్ మర్దివియ, ఇబ్నె అబ్బాస్ (రజి) చెప్పినదానిని నకలు చేశారు. మనిషి నమాజ్లో బద్ధకంగా నిలబడటం చాలా చెడ్డపని. అతడు నమాజ్లో సంతోషంతో కళకళలాడే మోముతో నమాజ్ చేయాలి. నమాజ్లో దాసుడు తన ప్రభువుతో గుసగుసలాడుతాడు. అల్లాహ్

అతనికెదురుగా వుంటాడు. దాసుడు తనను పిలిచినపుడు ఆ పిలుపును వింటాడు. నమాజ్‌లో బద్ధకం వహించడం కపటి లక్షణం అనడానికి ఈ ఆయత్ ఆధారం అని హాకిం అన్నారు. ప్రామాణిక హదీసులలో వుంది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం సెలవిచ్చారు. ''కపటికి అన్నింటి కన్నా భారం అనిపించేవి ఇషా మరియు ఫజ్ర్ నమాజ్‌లు'' ఇంకా ఇమామ్ మాలిక్ (రజి) ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం సెలవిచ్చారు,'' అది కపటుల నమాజ్, అది కపటుల నమాజ్. ''మనిషి కూర్చుని వున్నప్పుడు. సూర్యబింబం ఎర్రబడినపుడు షైతాను రెండు కొమ్ముల మధ్యకు చేరినపుడు లేచి నాలుగు కుమ్ములు కుమ్మటం, అందులో అల్లాహ్‌ను బహుకొద్దిగా స్మరిస్తారు.

(సహీహ్ ముస్లిం, కితాబుల్ మసాజిద్, బాబ్ ఇస్తెజాబుత్తక్బీర్ బిల్ అస్ర్) మూతా, కితాబుల్ ఖుర్ఆన్, బాబున్నహీ అనిల్‌సలాత  బ అద స్సుబహ్ వల్ అస్ర్)

ఆయన (సల్లం) సెలవిచ్చారు. ''నాలుగు లక్షణాలు వున్నవాడు స్వచ్ఛమయిన కపటి. అందులో ఒకటి అయినా వున్నవాడిలో కాపట్యపు లక్షణం వున్నట్లే.

క్రియాత్మక కాపట్యం.

1. అతనికి అమానతు (అప్పగింత) ఇవ్వబడినప్పుడు దానిలో లోటు చేయడం.
2. మాట్లాడితే అబద్ధం పలకడం.
3. ఏదయినా వాగ్దానం చేస్తే నెరవేర్చక పోవడం.
4. తగవు పడితే హక్కు, పుణ్యం లను వదలి, అబద్ధం, అధర్మాల బాటను అవలంబించడం.
5. ఒప్పందం చేసుకుంటే దాన్ని ఉల్లంఘించడం.

★ ★ ★ ★ ★